నిఖార్సయిన వార్త నిజరూపం
నేటిధాత్రి®
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయండి

బుధవారం 7-08-2024 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 108 రూ॥ 6.00

దుర్వినీత సమాజంలో దుశ్శాసన పర్వాలు

చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

- అడుగడుగునా అఘాయిత్యాలు!
- మితిమీరుతున్న దుర్మార్గులు.
- భయం లేని మృగాళ్లు.
- పట్టింపు కరువైన పాలకులు.



- సమాజంలో పెరిగిపోతున్న దుశ్చర్యలు.
- స్కూళ్ల దాకా పాకిన దారుణాలు.
- కఠినమైన చట్టాలు తెచ్చినా భయపడడం లేదు!
- ఆడపిల్లల మీద అఘాయిత్యాలు ఆగడం లేదు.
- బస్సులో కూడా మహిళలు ఒంటరిగా ప్రయాణం చేయలేని దుస్థితి ఏర్పడుతోంది.

హైదరాబాద్,నేటిధాత్రి:

దుర్వినీత సమాజంలో దుశ్శాసన పర్వాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. అడుగడుగునా అఘాయిత్యాలు నిత్యకృత్యమౌతున్నాయి. మితిమీరుతున్న దుర్మార్గుల మూలంగా సమాజంలో మహిళల భద్రత లేకుండా పోతోంది. మహిళ బైటకు రావాలంటే భయపడిపోవాల్సి వస్తోంది. ఇంతటి ఉన్నత విద్యావంతమైన సమాజంలో మహిళకు రక్షణ లేకుండా పోవడం సిగ్గు చేటు. ఎన్ని కఠిన చట్టాలు అమలు చేస్తున్నా లోపాలు ఎక్కువ జరుగుతున్నాయన్నదానిపై పాలకులకు పట్టింపు లేకుండా పోతోంది. గత దశాబ్ద కాలంగా విచ్చలవిడి తనం మరింత పెరిగిపోతోంది. దేశ రాజధాని డిల్లీ నగరంలో 2014లో జరిగిన నిర్భయ ఘటన మన చట్టాల దొల్ల తనాన్ని ప్రశ్నించినట్టైంది. ఒక రకంగా సవాలు చేసినట్టైంది. మగాళ్లు మృగాళ్లుగా మారి భయం లేకుండా ప్రవర్తిస్తున్నారు. శాంతి భద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించాల్సిన పాలకులకు పట్టింపు కరువౌతోంది. దాంతో సమాజంలో దుశ్చర్యలు పెరిగిపోతున్నాయి. తెలిసీ తెలియని పసి గుడ్డులను చిదిమేంత రాక్షసత్వం పెచ్చు మారిపోవడంతో సమాజం భయం గుప్పిట్లో బతకాల్సిన పరిస్థితులు దాపురిస్తు న్నాయి. ఇదిలా వుంటే రక్షణ కల్పించాల్సిన పోలీసు వ్యవస్థలో కూడా కొంత మంది నిర్వాకం మూలంగా నిర్ఘాంతపోవాల్సిన పరిస్థితులు ఎదురౌతున్నాయి. విచారణ పేరుతో షాద్ నగర్ పోలీసు స్టేషనులో ఇటీవల జరిగిన సంఘటనతో రక్షకులెవరో, భక్షకులెవరో అర్థం కాని పరిస్థితి ఎదురౌతోంది. చట్టాల మీద అవగాహన వున్న పోలీసులకు కూడా వాటి మీద గౌరవం లేకపోవడం విడ్డూరం. తాజాగా జనగామ జిల్లా పోలీసు స్టేషనులో మహిళా న్యాయవాదిపై పోలీసు అధికారులు చేయి చేసుకున్నారన్న సంఘటన వెలుగులోకి వచ్చింది. ఒక మహిళా న్యాయవాదినే పోలీసు స్టేషనులో దాడి జరిగిందంటే సమాధానం చెప్పేవారేరీ! మరో వైపున ఆడపిల్లల మీద అఘాయిత్యాలు ఆగడం లేదు. బస్సులో కూడా మహిళలు ఒంటరిగా ప్రయాణం చేయలేని దుస్థితి ఏర్పడుతోంది. అయితే యువత పెడదారిలో పడడాన్ని పాలకులను తప్పు పడితే సరిపోదు. పట్టింపు లేని తల్లిదండ్రులు కూడా ఇందుకు బాధ్యులే. జరిగే సంఘటనలపై కేవలం ప్రభుత్వం మీదనే నెట్టివేత సరైంది కాదు. తల్లిదండ్రులు కూడా వారి పిల్లల ప్రవర్తనను నిత్యం గమనిస్తుండాలి. అలాగే వారికి నైతిక విలువలు నేర్పిస్తుండాలి. సమాజంలో ఎలా బతకాలన్నది చెప్పాలి. అంతే కాకుండా చట్టాల మీద అవగాహన పెంచాలి. తల్లిదండ్రులు కూడా చట్టాల మీద మరింత అవగాహన పెంచుకోవాలి. సమాజ తీరు తెన్నులను పిల్లలకు తెలియజేస్తుండాలి. తప్పు చేస్తే శిక్ష పడుతుందన్న భయం వారికి కలిగించాలి. తమ పిల్లలు ఉత్తమ పౌరులుగా మారాలనే తపన తల్లిదండ్రులకు కూడా వుండాలి. అందుకు అనుగుణంగా వారిని తీర్చిదాల్లి. ఇక పాఠశాలలో కూడా పాఠాలే కాదు, నైతిక విలువలు నేర్పాలి. తోటి పిల్లలతో ఎలా వ్యవహరించాలన్నదానిపై ఎప్పటికప్పుడు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలి.క్లాస్ రూములలో పాఠాలతో పాటు నైతికపాఠాలు కూడా చెప్పాలి. పిల్లలకు ర్యాంకులే కాదు, రాంగ్ రూట్‌లో వెల్లకుండా చూడాలి.

- పెడదారి పడుతున్న యువత.
- పట్టింపు లేని తల్లిదండ్రులు బాధ్యత.
- కేవలం ప్రభుత్వం మీదనే నెట్టివేత సరైంది కాదు.
- తల్లిదండ్రులు కూడా వారి పిల్లల ప్రవర్తన గమనిస్తుండాలి.
- నైతిక విలువలు నేర్పిస్తుండాలి.
- సమాజంలో ఎలా బతకాలన్నది చెప్పాలి.
- చట్టాల మీద అవగాహన పెంచాలి.
- తప్పు చేస్తే శిక్ష పడుతుందన్న భయం వారికి కలిగించాలి.
- ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి.



- స్కూళ్లలో కూడా పాఠాలే కాదు, నైతిక విలువలు నేర్పాలి.
- తోటి పిల్లలతో ఎలా వ్యవహరించాలన్నది నేర్పాలి.
- ర్యాంకులే కాదు, రాంగ్ రూట్‌లో వెల్లకుండా చూడాలి.

మహిళలు అర్ధరాత్రి నడి రోడ్డు మీద ఒంటరిగా వెళ్లగలిగినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం అని మహాత్మా గాంధీ చెప్పి కొన్ని దశాబ్దాలు గడిచిపోతున్నాయి. అంటే అప్పటి రోజులు ఇప్పటికన్నా ఎంతో మేలని అనుకోకతప్పదు. ఇంతటి విద్యా వంతమైన సమాజంలో కూడా ఒక మహిళ పట్ట పగలు కూడా రోడ్డు ఒంటరిగా వెళ్లలేని దుర్భర పరిస్థితులు ఇంకా పెరిగిపోతున్నాయి. అదేదో సినిమాలో అన్నట్లు ఒక మహిళ నిత్యం కొన్ని వందల కామపు కళ్లను తప్పించుతిరగాల్సిన దౌర్భాగ్యపు రోజుల్లో దిక్కు మాలిన బతుకు అనుభవిస్తున్నాం. జంతువులన్నా హీనంగా బతుకుతున్నాం. ప్రకృతిలో ఏ జంతువు ఇంత కట్టు బానిసత్వానికి అనుభవించడం లేదు. వాటికున్న స్వేచ్ఛ మనకు లేకుండా పోతోంది. జంతువులు అడవులలో కూడా నిర్భయంగా సంచరిస్తుంటాయి. కానీ మన మహిళలు

సభ్య సమాజంలో ఒంటరిగా వెళ్ళలేకపోతున్నారు. అడుగడుగునా మృగాల మధ్య తల దించుకొని వెళ్లాల్సివస్తోంది.

ఒంటరిగా ఒక మహిళ బైటకు వెళ్లాలంటే ఇంతగా భయపడాల్సిన పరిస్థితుల మీద పాలకులకు పట్టింపు లేదు. సమాజానికి బాధ్యత లేదు. సమాజంలో రోజు రోజుకూ పెరిగి పోతున్న దారుణాలను చూసి దిగ్భ్రాంతికి గురౌతున్నారు. ఒక మహిళ తన ప్రాణం కన్నా అభిమానాన్ని నిండా కప్పుకొని బిక్కుబిక్కు మంటూ కాలం గడపాల్సి రావడం నిజంగా దురదృష్టకరం. 2014 లో దేశ రాజధాని డిల్లీలో జరిగిన నిర్భయ ఉదంతం నుంచి మొదలు, తెలంగాణలో దిశ ఘటన తర్వాత కూడా కొన్ని వందల అగాయిత్యాలు జరుగుతూనే వున్నాయి. మహిళల వంక చూస్తే కనుగుడ్లు పీకేస్తామని ప్రగల్భాలు పలికిన కేసిఆర్ కూడా వ్యవస్థను మార్చలేకపోయారు. ఆడ వారి పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే ఫోక్సో లాంటి కేసులు నమోదు చేస్తామంటున్నా ప్రజల్లో భయం కనిపించడం లేదు. దారుణాలు ఆగడం లేదు. ఇలాంటి దుష్ట దుర్మార్గపు పనులు దేవాలయం లాంటి విద్యాలయాలకు కూడా పాకడం సమాజంలో సిగ్గుతో తలదించుకోవాలి. గత ఏడాది హైదరాబాదు లోని ఓ ప్రైవేటు స్కూల్ లో డ్రైవర్ చేసిన పనికి తల్లిదండ్రులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. మీడియా కొంత కాలం హడావుడి చేసింది. మహిళా సంఘాలు రోడ్డు మీదకు వచ్చాయి. సభలు, సమావేశాలు, ధర్నాలు చేశాయి. మర్చిపోయాయి. తర్వాత ప్రభుత్వం కూడా మర్చిపోయింది. మళ్ళీ ఉప్పల్ లోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ లో ఓ దురదృష్టకర సంఘటన జరిగింది. ఇందులో పాఠశాల యాజమాన్యానిది ఎంత తప్పు వుందో తల్లిదండ్రుల నిర్లక్ష్యం కూడా అంతే వుంది.

ఏ స్కూల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారో ఆరా తీసి మరీ తల్లిదండ్రులు ఆ స్కూళ్లలో తమ పిల్లలను జాయిన్ చేస్తున్నారు. ఇంటర్నేషనల్ స్కూల్స్ అన్న మోజులో ఎంత ఖర్చుకైనా వెనుకాడకుండా చదివిస్తున్నారు. కానీ ఆ స్కూల్ ఎలా వుంది. దాని యాజమాన్యం ఎవరు? టీచర్లు ఎలాంటి వాళ్లు. ఆ స్కూళ్లు సామాజిక బాధ్యత ఎంత నిర్వహిస్తున్నాయి. విద్యా బుద్ధులు నేర్పుతున్నారా! కనీసం అద్భుతమైన విద్యా బోధన జరుగుతుందా? పిల్లలకు చిన్నప్పటి నుంచే నైతిక విలువలు నేర్పుతున్నారా! సమాజం మీద అవగాహన కల్పిస్తున్నారా! అమ్మాయిల విషయంలో యాజమాన్యం ఎంత బాధ్యతగా వుంటున్నారు. పిల్లలకు అమ్మాయిల పట్ల ఎంత గౌరవంగా వుండాలో నేర్పుతున్నారా! ఇవన్నీ తల్లిదండ్రులుకు అవసరం లేకుండా పోతోంది. ఫీజులు చెల్లిస్తున్నామా? ర్యాంకులు వస్తున్నాయా! అంతంత ఫీజులు చెల్లించినా చదువు సరిగ్గా రావడం లేదని ట్యూషన్లు పెట్టిద్దామా? ఇంత వరకే తల్లిదండ్రులు ఆలోచనలు సాగుతున్నాయి. అసలు పిల్లలు స్కూళ్లలో ఎలా ప్రవర్తిస్తున్నారు. ఎవరితో స్నేహం చేస్తున్నారు. స్కూల్ అయిపోగానే నేరుగా ఇంటికి వస్తున్నారా? వచ్చిన తర్వాత పుస్తకాలు పక్కన పడేసి సెల్ ఫోన్లలో ఏం చూస్తున్నారు? వారి వారి గదులలో తలుపులు వేసుకొని చదువుకుంటున్నారా? ఇంకేమైనా చేస్తున్నారా?

ఇవేమీ తల్లిదండ్రులకు పట్టింపు వుండడం లేదు. ఇక స్కూళ్లలో యాజమాన్యాలకు ప్రభుత్వాలు జారీ చేస్తున్న ఆదేశాలేమిటి? అన్నది కూడా అవగాహన లేకుండా పోతోంది. కేంద్ర ప్రభుత్వం పిల్లల విషయంలో ముఖ్యంగా ఆడ పిల్లలకు సంబంధించిన అనేక జాగ్రత్తలపై అనేక ఆదేశాలున్నాయి. వాటిని పట్టించుకుంటున్నాయా? వాటిని రాష్ట్ర ప్రభుత్వం పర్యవేక్షిస్తుందా? అదీ లేదు. మొత్తంగా విద్యా వ్యవస్థను నాశనం చేస్తున్నారు. పిల్లల మధ్య ఎలాంటి సుహృద్భావమైన వాతావరణం వుండాలో విస్మరిస్తున్నారు. స్కూళ్లలోకి కూడా డ్రగ్స్ వస్తున్నాయన్న విషయాలు తల్లిదండ్రులను భయాందోళనలకు గురిచేస్తున్నాయి. విద్యార్థుల విషయంలో నిర్లక్ష్యం వహించే స్కూళ్లు, కాలేజీల పర్మిషన్లు రద్దు చేయాలి. యాజమాన్యాలను కఠినంగా శిక్షించాలి. ప్రతి తల్లిదండ్రులకు కూడా స్కూళ్లలో ప్రతి నెల కౌన్సిలింగ్ ఏర్పాటు చేయాలి. అందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలి. పొరపాట్లు జరక్కుండా యాజమాన్యాలు జాగ్రత్తలు తీసుకోవాలి. లేని పక్షంలో మహిళా కమిషన్ కూడా విద్యా వ్యవస్థ మీద దృష్టి పెట్టాలి. భవిష్యత్తు తరానికి మంచి మార్గం వేయాలి.

నేటిధాత్రి
TELUGU DAILY
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
Scan QR to hear and read this news in our Netidhatri
Wednesday 7-8-2024 Pages : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES Vol: 20 Issue: 108 Rs 6.00

Leaders Transgressing Their Limits In The Assembly

Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888

- Assembly is not a public meeting place
- Legislative Assembly is a inviolable place
- Positive criticisms are inevitable
- Allegations are made for political dominance
- Demanding the ruling party is the right of opposition
- Ruling party always contrive to dominate the opposition
- Strategy is essential
- Personnel allegations are not inevitable
- This create problems for future generations
- In united rule no member in the Assembly crossed his limits
- When called the speaker 'Amma' it considered as big mistake
- Challenges and counter challenges are common
- In previous Jagadish Reddy slipped his tongue
- Janareddy raised his objection
- KCR expressed his excuses to the Assembly
- He said new member no idea on how to speak
- He indicated every member against tongue slip in future
- Now Danam Nagendar lost his control and crack down on BRS
- CM did not find fault in it
- Instead he warned to cancel the membership of opposition members
- Akbaruddin raised his objection
- Speaker removed the comments of Danam from records
- Telangana politics are running in healthy manner
- Don't pollute the politics and become profligate
- It is not good for opposition excess doing
- No need for ruling party to behave in haste
- Two parties shall maintain dignity

HYDERABAD, NETIDHATHRI:

At present Telangana Assembly witnessing some limit crossing incidents by the members. While speaking MLAs are belittling the culture and tradition of the state and bringing disgrace to Telangana. They are imposing their absence of understanding on to the people of the state. While expressing their discontent MLAs are crossing their limits by using abusive words on their opponents. Recently Danam Nagendar lost his patients attacked the opposition with his abusive words. This type of scene never witnessed in the state Assembely in previous occasions. It seems that using such un-parliamentary language leaders intended to bring in to the Assembly the culture of Andhra Pradesh. Till now in Telangana healthy political climate continue to prevail. In Telugu language the dialect of Telangana has its own beauty. There is no place for abusive words in this dialect. The beauty of this dialect is more than that of Sanskrit language. Now these leaders using their abusive language in this dialect are nothing but belittling the beauty of it. Once in films using this Telangana dialect for villains was not accepted by this society. Our society waged war against using this dialect in negative shade in the films. In such a situation, the language used by Danam Nagendar in the Assembly is being condemned by this polite society of Telangana. Using such abusive language is nothing but humiliation for the state. Unfortunately Danam substantiating his attitude alleging that BRS MLAs incited him to speak like that. Respecting the parents is our tradition. There is lot of difference between language used in outside the society and Assembly. While speaking MLAs must behave in responsible manner and continue to maintain restrain. Using abusive language scolding the elders is not an acceptable behaviour. Even in outside such talking never accepted by anybody. So Danam Nagendar used language in Assembly is subject to condemn. At the same time it can't be endorsed the method of maintaining that, useing such language is very common in Telangana. Language is like mirror for our culture and tradition. Talking the language mixing the abusive words can't receive any support from the society.

Ten years back when BRS government came to power, first time MLA from Suryapet and became Minister Jagadish Reddy while answering a question, then Congress MLAs waged walkout the house. When they were going out of Assembly under the leadership of Janareddy, 'they have no patience even hear the answar' commenting like that Jagadish Reddy used an abusive word. Then mike was not in on. So this word was not entered into the records. After returning back in to the house Jana Reddy rose this using of un-parliamentary word and said this nothing but humiliating the polite society. Immediately KCR stood and expressed his apology to the Assembly and said that this member is new to the Assembly don't know how to speak in this house so un-intentionally used this word. Saying like that he once again said unconditional apology to the house. After that he decided to conduct training classes for new members to train them on how to speak in the Assembly. Later no such un-parliamentary words were used in the house and every time Assembly went on peacefully with dignified manner. Now the comments made by Danam Nagendar were strongly criticised by Akbaruddin owaisi. He also said that senior member like Danam Nagendar might have not used such abusive language in the house.

Chandrababu Naidu being Chief Minister for nine years always used to say that he never hesitate to take action against those members indulge in unruly behaviour in this house. Not only had that he never crossed the limit while speaking in the Assembly. Unfortunately after bifurcation of the united Andhra Pradesh, now in the AP Assembly has been witnessing the scenes of using such abusive language without any control. Telugudesam was first to start this tradition. Then TDP MLA Bonda Uma used abusive language against YSRCP Gudivada MLA Nani and scolded like anything. This created flutter not only in the house but also in the state. After that incident AP Assembly didn't witnessed the incidents of using such too much abusive language. When YSRCP came into power in 2019 party leaders used to scold the TDP MLAs in outside the house but not inside. At present everybody is showing his finger towards Nagender for his tongue slip. After 2004 elections senior Congress leader late Rosaiah also once lost his patience and shouted that he will remove the hand of Chandrababu. Later he substantiated it by saying that was as unexpected and used the word with fondness. Every time Chandrababu showing finger towards me, that is why I responded like that, Rosaiah then said. Later he said his apology also. Before 2009 elections the comments made by YSR on Chandrababu also created flutter in the house. Using such words remains a black spot in his political career. 'You will weep why I had born to this mother'... this was the comment made by YSR. These words were severely condemned by people's rights activists and other political leaders. It was said that the effect of these words fell on 2009 elections. In these elections TDP won in 99 seats and became strong when compare to 2004 election when this party only confined to 45 seats. The comments made by political leaders in the house will definitely have their effect on people. So it is necessary for the leaders of political parties to control their tongue while speaking in the house.

నిఖార్సయిన వార్త నిజరూపం
నేటిధాత్రి®
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY

నేటిధాత్రి TELUGU DAILY
రిపోర్టర్లు కావలెను
గత"20 సంవత్సరముల"నుండి అత్యంత ప్రజాధరణ పొందుతున్న "నేటిధాత్రి" దినపత్రికలో పనిచేయుటకు
"ఆంధ్రప్రదేశ్ "లోని అన్ని జిల్లాలకు
"స్టాఫ్ రిపోర్టర్లు"మరియు"మండల రిపోర్టర్లు" కావలెను
ఆసక్తి కలిగిన వారు సంప్రదించవలసిన నెంబర్లు 9908658888 8297779999

బుధవారం 7-08-2024 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 108 రూ॥ 6.00

తెలంగాణ జనం కోసం తపించిన గద్దర్

వర్ధంతి సందర్భంగా సీఎం రేవంత్ నివాళి

హైదరాబాద్,నేటిధాత్రి:
ప్రజా గాయకుడు గద్దర్ వర్ధంతి సందర్భంగా గద్దర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులుల్పించారు. ఆయన చేసిన సేవలను సీఎం స్మరించుకున్నారు. పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా... పోరు తెలంగాణమా అంటూ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి ఆయువుపట్టుగా నిలిచిన వ్యక్తి గద్దర్ అని కొనియాడారు. పేద కుటుంబంలో పుట్టి ఇంజినీరింగ్ విద్యను అభ్యసించిన గద్దర్ ఉన్నత కొలువుల వైపు దృష్టి సారించకుండా ప్రతి ఒక్కరికి కూడు, గూడు, నీడ లభించాలనే లక్ష్యంతో జీవితాంత తన పాటలతో ప్రజలను చైతన్యపర్చారని పేర్కొన్నారు. తెలంగాణ జన సమితి, తెలంగాణ జన సభతో పాటు పలు ఉద్యమ సంస్థల ఏర్పాటుతో తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఊపిరులూదిన వారిలో అగ్రగణ్యుడు గద్దర్ అని గుర్తు చేశారు. పాటను తూటాగా మార్చిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ అని, ఆయన చేసిన సాంస్కృతిక, సాహితీ సేవకు గుర్తింపుగా నంది అవార్డులను గద్దర్ అవార్డులుగా తమ ప్రభుత్వం మార్చిందని తెలిపారు. గద్దర్‌తో తనకు ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు.

జిఎస్టీతో చేనేతకు ఉరి !

నేటిధాత్రి డెస్క్:
భారతదేశంలో ప్రతి సంవత్సరం ఆగస్టు 7ని జాతీయ చేనేత దినోత్సవంగా జరుపుకుంటారు. చేనేత కార్మికుల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడానికి, చేనేత పరిశ్రమను ప్రోత్సహించడానికి జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ రంగంలో ఎక్కువ మంది నేత కార్మికులు మహిళలే కాబట్టి, వారికి మద్దతు,కృతజ్ఞతలు తెలియజేయడానికి ఈ రోజు ఒక ముఖ్యమైన అవకాశం. జాతీయ చేనేత దినోత్సవాన్ని తొలిసారిగా 2015 ఆగస్టు 7న ప్రధాని నరేంద్ర మోదీ చెన్నైలో ప్రారంభించారు. 1905లో ఇదే రోజున కోల్‌కతాలో స్వదేశీ ఉద్యమం ప్రారంభమైన నాటి జ్ఞాపకార్థం ఈ దినోత్సవాన్ని పాటించడం దీనివెనుక ఉద్దేశం. అలాగే, చేనేత ఉత్పత్తుల నాణ్యతను నిర్ధారించడానికి, 'ఇండియా హ్యాండ్లూమ్ ముద్ర' 2015లో ఈ రోజున ప్రవేశపెట్టబడింది. భారతీయ చేనేత కార్మికుల ఆదాయాన్ని పెంచడం ఈ రోజు ప్రాథమిక లక్ష్యం. జాతీయ చేనేత దినోత్సవం సవాళ్లను ఎదుర్కొనే చేనేత నేత కార్మికులకు మద్దతు ఇవ్వడానికి పౌరులందరినీ కలిసి పనిచేయాలని ప్రోత్సహిస్తుంది. 1905లో కలకత్తాలో బాలగంగాధర తిలక్, బిపిన్ చంద్ర పాల్, లాలా లజపతిరాయ్ నాయకత్వంలో ప్రారంభమైన స్వదేశీ ఉద్యమంలో స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలనే చారిత్రాత్మక పిలుపుని కూడా జాతీయ చేనేత దినోత్సవం గుర్తు చేస్తుంది. జాతీయ చేనేత దినోత్సవాన్ని తొలిసారిగా 2015లో ప్రధాని నరేంద్ర మోదీ నిర్వహించారు. పశ్చిమ బెంగాల్‌లో ప్రారంభమైన స్వదేశీ ఉద్యమం బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన అతి ముఖ్యమైన తిరుగుబాటు. చేనేత కార్మికులు చేతితో బట్టలు నేస్తారు.ఒక చీర నేయాలంటే ఒక నేత కుటుంబం మొత్తం నెలల తరబడి శ్రమించాల్సి వస్తుంది. చేనేత కార్మికులు కష్టపడి పనిచేసినా వారికి తగిన ప్రతిఫలం లేక ప్రాధాన్యత ఇవ్వలేదు.అందుకే చేనేత పరిశ్రమ కుళ్లిపోయే స్థితికి చేరుకుంది. భారతదేశంలో ఉపయోగించే వస్త్రాల్లో 15శాతం మాత్రమే చేనేత వస్త్రాలు. అటువంటి పరిస్థితిలో, నేత కార్మికులకు ప్రాముఖ్యత, ప్రతిఫలాన్ని అందించడానికి భారత ప్రభుత్వం 2015 నుండి ప్రతి సంవత్సరం ఆగస్టు 7వ తేదీని జాతీయ చేనేత దినోత్సవంగా నిర్వహించాలని నిర్ణయించింది. వ్యవసాయం తర్వాత, చేనేత పరిశ్రమ ఆర్థిక వ్యవస్థకు ప్రధాన స్తంభాలలో ఒకటిగా పరిగణించబడుతుంది. 70శాతం భారతీయ మహిళలు నేత కార్మికులుగా తమ సేవలను అందిస్తున్నారు; కాబట్టి ఈ రంగం ఉపాధికి అతిపెద్ద చిహ్నంగా మారుతోంది. జాతీయచేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని చేనేతపై జిఎస్టీ ఎత్తేయాలన్న డిమాండ్ వస్తోంది. జిఎస్టీ వాయింపులను కేంద్రం సవరించేదాకా చర్చించాల్సిన సమయమిది. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కళ్లు తెరిచే వరకు అన్ని సందర్భాల్లోనూ చర్చించాలి. అలాగే లోక్‌సభలో సభ్యులు అన్నింటిని మించి ఇదే పెద్ద సమస్యగా చర్చకు తెరలేపాలి. జిఎస్టీ అనే పీడనుంచి ప్రజలను బయట పడేసేందుకు ఎన్‌డిఎ పక్షాలతో పాటు, ఇండియా కూటమి నేతలు కూడా పోరాడాల్సిన సమయమిది. జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంలపై వస్తు, సేవల పన్ను జిఎస్‌టి తొలగించాలన్న డిమాండ్ల వేళ ఆసక్తికర గణాంకాలను కేంద్రం పార్లమెంట్ ముందుంచింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఒక్క ఆరోగ్య బీమా ప్రీమియంలపైనే రూ.8,263 కోట్ల జిఎస్టీ రూపంలో వసూలైనట్లు కేంద్రం పార్లమెంట్‌కు తెలిపింది. ఆరోగ్య బీమా, జీవిత బీమా పాలసీలపై జిఎస్టీని తొలగించాలని ఇటీవల కేంద్రమంత్రి గడ్కరీ.. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు లేఖ రాశారు. తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీ సైతం ఇదే తరహా విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో వీటిని తొలగించా లంటూ పలు విజ్ఞప్తులు వచ్చినట్లు పంకజ్ చౌధరి వెల్లడించారు. ఈ రెండు రకాల బీమా ప్రీమియంలపై ప్రస్తుతం 18 శాతం చొప్పున జిఎస్టీ వసూలు చేస్తున్నారు. జిఎస్టీ తొలగింపుపై కేంద్రం, రాష్ట్రాలతో కూడిన జిఎస్టీ కౌన్సిల్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ విషయం లో ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు తఓణం కౌన్సిల్ సమావేశానికి డిమాండ్ చేయాలి. ఇకపోతే మరో వాత చేనేతపై పడుతోంది. చేనేతపై జిఎస్టీ అనాలోచిత నిర్ణయంగానే చెప్పాలి. చేనేతను ప్రోత్సహించా ల్సిన సమయంలో జిఎస్టీ వేయడం వల్ల కార్మికులకు ఉపాధి కష్టంగా మారింది. మోదీ సర్కార్ నేతన్నల కడుపుకొడుతోందని వారు మండిపడ్డారు. టెక్స్‌టైల్, చేనేత రంగాలపై కేంద్రం నిరాసక్తత చూపుతోందని తప్పుబట్టారు. జౌళి రంగానికి, చేనేత కార్మికులకు బీజేపీ సర్కార్ పైసా సాయం చేయడం లేదనే విమర్శలు ఉన్నాయి. చేనేత, జౌళి రంగాల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గతంలో తెలంగాణ మంత్రిగా కేటీఆర్ డిమాండ్ చేశారు. చేనేతపై జిఎస్టీ రద్దు చేయాలని, టెక్స్‌టైల్‌పై జిఎస్టీ తగ్గించాలని నేతన్నలు కూడా



కోరుతున్నారు. చేనేత, జౌళి రంగాల సమస్యలపై పార్లమెంట్‌లో నిలదీయాల్సి ఉంది. దీనిపై పడుతున్న భారాన్ని చర్చించాలి. వ్యవసాయం తర్వాత అత్యధిక మందికి ఉపాధి కల్పిస్తోన్న రంగం ఏదైనా ఉందంటే అది కేవలం టెక్స్ టైల్ రంగమని చెప్పుకోవాలి. దేశంలో టెక్స్ టైల్, చేనేత రంగాలకు ప్రోత్సాహం కల్పించాల్సిన అసవరం గుర్తించాలి. శుష్క వాగ్దానాలు,రిక్త హస్తాలు అన్నట్టుగా వ్యవహరిస్తున్న మోడీ సర్కార్... తెలంగాణ నేతన్నల కడుపు కొడుతోందని కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. తెలంగాణ టెక్స్ టైల్ రంగానికి సాయం చేశామంటూ ప్రధాని మోడీతో పాటు కేంద్ర మంత్రులు చెప్పేవన్నీ అబద్దాలన్నారు. రాష్ట్ర టెక్స్ టైల్, చేనేత కార్మికులకు కేంద్ర ప్రభుత్వం నయాపైసా అదనపు సాయం చేయలేదని గతంలో కేటీఆర్ ఆరోపించారు. దేశంలోని ఎన్నో రంగాలను చేసినట్టుగానే టెక్స్ టైల్, చేనేత రంగాలను మోడీ నిర్వీర్యం చేశారన్నారు. అందుకే చేనేతపైన జిఎస్టీ వంటి అనాలోచిత నిర్ణయాలు తీసుకున్నారన్నారు. జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమంలో భాగంగాహ్యాండ్లూమ్ క్లస్టర్ లను ఏర్పాటు చేయాల్సిన అసవరం ఉంది. చేనేత పైన జిఎస్టీ రద్దు చేయాలి లేదా టెక్స్ టైల్స్ పైన జీఎస్టీ తగ్గించాలని డిమాండ్ చేస్తున్నారు. దేశంలోని చేనేత కార్మికులపై కేంద్రానికి ప్రేమ ఉంటే ఈ అగస్టు 7తేదిన జరిగే జాతీయ చేనేత దినోత్సవం నాటికి టెక్స్ టైల్స్, చేనేత రంగంలో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు.

విమర్శలను పట్టించుకోని బీఆర్ఎస్

కాంగ్రెస్ లక్ష్యంగా ఎదురుదాడితో ముందుకు



హైదరాబాద్,నేటిధాత్రి:
మొన్నటి బడ్జెట్ కేటాయింపుల తరవాత బిజెపి నేతలు అభాసు పాలయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎదురుదాడికి దిగినా అది పెద్దగా పేలలేదు. కేంద్రం నుంచి ఎలాంటి వనులు చేయించలేకపోతున్నారన్న విమర్శలను బిజెపి నేతలు ఎదుర్కొంటున్నారు.

12 లో

ముగ్గురు తేజో మూర్తులు !

▸▸ తెలంగాణ విముక్తికి చేయూత ▸▸ జయశంకర్, సుష్మా స్వరాజ్, గద్దర్‌ల విడదీయలేని పాత్ర

హైదరాబాద్,నేటిధాత్రి:
ఆగస్ట్ 6కు ఓ ప్రత్యేకత ఉంది. అనేక ప్రత్యేకతలే ఉన్నాయని చెప్పుకోవాలి. ఓ ముగ్గురు మహానుభావులను స్మరించుకునే రోజు. ముగ్గురికి తెలంగాణకు ప్రత్యేక అనుబంధం ఉంది. ఈరోజే తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశకర్

12 లో

జయశంకర్ సార్‌కు బీఆర్ఎస్ నివాళి

12 లో

గత స్మృతులను నెమరేసుకున్న నేతలు

గోదాముల సంఖ్య పెరిగినా సమస్యలే

పెరిగిన పంటల దిగుబడితో స్థల సమస్య

హైదరాబాద్,నేటిధాత్రి:
తెలంగాణ ఏర్పడ్డ తరవాత ప్రభుత్వం ఆయా జిల్లాల్లో పెద్ద ఎత్తున గోదాముల నిర్మాణాన్ని చేపట్టింది. గోదాముల సంఖ్యను భారీగా పెంచింది.అయినా పంట ఉ

12 లో

ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం

మాది చేతల ప్రభుత్వం అన్న ఉత్తమ్

సూర్యాపేట,నేటిధాత్రి:
మాది మాటల ప్రభుత్వం కాదు... చేతల ప్రభుత్వం అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఘనత తమదేనని అన్నారు. రైతురుణమాఫీ ఓ పెద్ద నిర్ణయమని అన్నారు. గతంలో బిఆర్ఎస్ దీనిని అమలు చేయలేక చతికిల పడిందన్నారు. సూర్యాపేట జిల్లాలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటించారు. హుజూర్ నగర్ లో 2వేల 160 డబుల్ బెడ్ రూం ఇళ్లను పరిశీలించారు. మాది మాటల ప్రభుత్వం కాదు... చేతల ప్రభుత్వం అన్న మంత్రి .... నియోజకర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఐటీఐ కాలేజీ నిర్మాణానికి భూమి పూజ చేసిన తరువాత ఆయన క్యాంప్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మీ.. షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. హుజూర్ నగర్ లో 100 పడకల ఆస్పత్రి నిర్మాణం పరిశీలనలో ఉందని తెలిపారు. 2009లో ఆయన గృహనిర్మాణ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు నియోజవర్గంలో హౌసింగ్ కాలనీ ఏర్పాటు చేసి 2 వేల 160 ఇళ్ల నిర్మాణ

పనులను 70 శాతం పూర్తి చేశామన్నారు. తరువాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వ మిగిలిన వర్క్ పూర్తి చేస్తామని చెప్పి పేదలను అన్యాయం చేసిందన్నారు. ఇప్పుడు కాంగ్రెస్? ప్రభుత్వం అధికారంలోకి వచ్చినతరువాత రూ. 75 కోట్ల రూపాయిలతో హౌసింగ్? కాలనీ నిర్మాణ పనులు చేపట్టామన్నారు. 2025 జనవరి నాటిని ఇండ్ల నిర్మాణం పూర్తిచేసి పేదలకు ఇస్తామన్నారు.

ఢిల్లీ లిక్కర్ పాలసీ సీబీఐ కేసులో కీలక పరిణామం

ఢిల్లీ,నేటిధాత్రి:
దేశ వ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ పాలసీ సీబీఐ

12 లో

రుణమాఫీ అందని వారు ఫిర్యాదు చేయొచ్చు

▸▸ ఆగస్ట్ 15 కల్లా రెండు లక్షల రుణం మాఫీ
▸▸ బీఆర్ఎస్ రాజకీయ విమర్శలను పట్టించుకోం
▸▸ మంత్రి తుమ్మల వెల్లడి

హైదరాబాద్,నేటిధాత్రి:
గతంలో రుణమాఫీ సరిగా జరగలేదన్న భావన రైతుల్లో ఉందని తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఓఆర్ఆర్‌ను రూ.7 వేల కోట్లకు అమ్మి రుణమాఫీ చేయాలని గత ప్రభుత్వం ఆలోచించిందని విమర్శించారు.

12 లో

రేషన్ బియ్యం అక్రమాలకు చెక్

ఆదార్ అనుసంధానంతో ప్రయోజనం

12 లో

హైదరాబాద్,నేటిధాత్రి:
రేషన్ సరుకులు పక్కదారి పట్టకుండా పకడ్బందీగా ఏర్పాట్లను ప్రభుత్వం రూపొందించింది. సబ్సిడీ బియ్యం వక్కదారి పట్టకుండా ఆధార్

రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి

మంత్రిపొన్నం ప్రభాకర్ స్పష్టీకరణ

సిద్దిపేట,నేటిధాత్రి:
ప్రభుత్వ భూముల కబ్జాలు చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కి మంత్రి పొన్నంప్రభాకర్. సూచించారు. ప్రజలు కూడా భూముల రోణలో భగస్వాములు కావాలన్నారు. ఎన్నికల వరకు రాజకీయాలు ఉండాలని..తర్వాత అభివృద్ధే లక్ష్యంగా ఉండాలని సూచించారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో కొత్త చెరువును మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. రాజకీయ లకు అతీతంగా ప్రజాపాలన సాగుతుందన్నారు. ప్రభుత్వానికి సూచనలు ఇస్తే తాము స్వీకరిస్తామని చెప్పారు. స్వచ్ఛదనం పచ్చదనం నిత్య జీవితంలో బాగం కావాలని సూచించారు పొన్నం. నిరంతరం పర్యావరణ పరిరక్షణపై అందరు భాగస్వామ్యం కావాలని చెప్పారు. అందరు మొక్కలు నాటాలి,దానిని కాపాడాలని చెప్పారు. హుస్నాబాద్ కొత్త చెరువు అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు. గ్రామీణ ప్రాంత రోడ్లకు త్వరలోనే నిధులు విడుదల చేస్తామని తెలిపారు.

బంగ్లాదేశ్ పరిస్థితులపై కన్నేసి ఉంచాం

▸▸ ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నాం
▸▸ మానవతా దృక్పథంతో హసీనాకు ఆశ్రయం
▸▸ అఖిలపక్షంలో జయశంకర్ వెల్లడి

న్యూఢిల్లీ,నేటిధాత్రి:
బంగ్లాదేశ్‌లో నెలకొన్న రాజకీయ అస్థిర పరిస్థితులను కేంద్రం నిశితంగా

12 లో

ఇదెక్కడి ఇందిరమ్మ రాజ్యం..?

కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డ కొప్పుల ఈశ్వర్

హైదరాబాద్,నేటిధాత్రి:
షాద్‌నగర్‌లో దళిత మహిళతో పోలీసులు వ్యవహరించిన తీరుపై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మండిపడ్డారు. దళిత మహిళలో పోలీసులు వ్యవహరించిన తీరు అత్యంత నీచమైందని ధ్వజమెత్తారు. నేరం ఒప్పుకోవాలంటూ మహిళ అని చూడకుండా థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తారా? ఇదెక్కడి ఇందిరమ్మ రాజ్యం..? అంటూ ప్రశ్నించారు. క్రమశిక్షణ నేర్పించే పోలీసులు క్రమశిక్షణ తప్పుతుంటే రేవంత్‌రెడ్డి సర్కారు చోద్యం

చూస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో దళిత మహిళపై ఇంత చూపా

కేటీఆర్‌తో పోటీ పడాలంటే ఒరిజినల్‌కంపెనీలు తీసుకురా

ఫ్రాడ్ కంపెనీలు కాదు.. రేవంత్‌రెడ్డిపై క్రిశాంక్ ఫైర్

హైదరాబాద్,నేటిధాత్రి:
ప్రచార ఆర్భాటం కోసం రూ.839 కోట్ల పెట్టుబడులు అని చెప్పి.. రాష్ట్రంలోకి మరో బోగస్ కంపెనీని తీసుకొస్తే ఎట్లా అని సీఎం రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్

12 లో

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
07-08-2024 బుధవారం

ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

రామడుగు, నేటిధాత్రి:
కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గుండి గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు దయాకర్ ప్రొఫెసర్ జయశంకర్ యొక్క గొప్పతనాన్ని తెలంగాణ తీసుకురావడంలో వారి యొక్క పాత్రను వివరించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు రమాదేవి, ఉమర్ అలీ, వినయ్ కుమార్, మంజుల,

కవిత, జయ, రమేష్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి

- మొక్కలను నాటి ఆరోగ్యాన్ని కాపాడుకోండి
- ఆరోగ్యమే మహాభాగ్యం : ప్రధానోపాధ్యాయులు రచ్చ కిష్టయ్య

చేర్యాల, నేటిధాత్రి :
చేర్యాల మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి పెద్దరాజుపేట గ్రామాల్లో స్వచ్ఛదనం... పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పోతిరెడ్డిపల్లి గ్రామంలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి అనంతరం గ్రామస్తుల కు ప్రధానోపాధ్యాయులు రచ్చ కిష్టయ్య అవగాహన కల్పించారు. ఈ సందర్భం గా రచ్చ కిష్టయ్య ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.... మన చుట్టూ ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని మొక్కలను నాటి ఆరోగ్యాన్ని కాపాడు కోవాలని సూచించారు. ఆరోగ్యమే

మహాభాగ్యం కాబట్టి ప్రతి ఒక్కరు మొక్కలను నాటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పల్లె రజిత, ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, గ్రామ ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వాట్సప్ స్టేటస్‌లకు యూత్ కాంగ్రెస్
పగ్గాల పంచాయితీ.!

- హస్తం విజయానికి పునాది, 10 సంవత్సరాలు కష్టంలో జై కాంగ్రెస్ అన్నది యువజన కాంగ్రెస్.
- సొంత పార్టీలో చివాట్లు, సీనియర్ల కుట్రలకు తట్టుకొని హస్తం జెండా ఎగురవేసింది యువజన కాంగ్రెస్.
- ఫ్రెండ్షిప్ డే సాక్షిగా తమకు అన్యాయం అంటూ భావోద్వేగాల స్టేటస్లు.
- మండలంలో ఆరు నామినేషన్, సభ్యత్వం ప్రక్రియ మొదలు.
- ఎన్నికలతో యువజన విభాగంలో మనస్పర్ధలు తెచ్చే పరిస్థితులు.
- ఎన్నికల ప్రక్రియ సరే, మండలంలో యూత్ కాంగ్రెస్ ఒక్కటై ఒకే నామినేషన్‌తో అధ్యక్షుని ఎన్నిక బలాన్ని చేకూరుస్తుంది.
- ఆవేదనలో యువజన హస్తం సైనికులు, అధిష్టానం అన్యాయం చేయదు అన్న భరోసా.

మహదేవపూర్-నేటిధాత్రి :
రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా హస్తము సైనికుల ఎన్నికల ప్రక్రియ ప్రారంభంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ కాంగ్రెస్ యువజన విభాగం ఎన్నికల సందడి నెలకొంది, ఇదే క్రమంలో మహాదేవపూర్ మండలంలో యువజన విభాగం ఎన్నికలవేళ నామినేషన్ల దాఖలు అనంతరం పార్టీ క్రీశీల సభ్యులు నిరాశకు గురి కావడం జరుగుతుంది. మండలానికి సంబంధించిన యువజన కాంగ్రెస్ అధిపతి విషయంలో తమ కు అన్యాయం జరుగుతుందని ఆవేదన ఒకవైపు ఉన్నప్పటికీ అధిష్టానం తమకు న్యాయం కూడా చేస్తుందని మరో నమ్మకాన్ని వెళ్ళబోస్తున్నారు యూత్ కాంగ్రెస్ సభ్యులు. ఇక మండలానికి సంబంధించిన యువజన కాంగ్రెస్ హస్తం సైనికులు వారి భావాలను వాట్సప్ స్టేటస్ పంచాయతీ లో కి తీసుకు వెళ్లడం కాస్త ఆశ్చర్యాన్ని కలిగించింది.
హస్తం పార్టీ కష్ట కాలంలోనూ అనేక నాయకులు పార్టీలు ఫిరాయింపు చేస్తున్న సమయంలో, యువజన కాంగ్రెస్ సైనికుల్లా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే తమ పార్టీ జెండా ఎజెండాను ప్రజల్లోకి తీసుకు వెళ్ళింది, ప్రభుత్వం ఇబ్బందులు పెట్టిన యువజన కాంగ్రెస్ వెనుకడుగు వేయకుండా పార్టీ బలోపేతాని కి కృషి తమ లక్ష్యంగా ముందుకు సాగారు, అధికారం అంటే లెక్కలేదు అనే విధంగా తమ లక్ష్యం కాంగ్రెస్ పార్టీ, తమ నాయకుడు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దుద్దిళ్ల శీను బాబు, అనేదే ఏకైక లక్ష్యంతో కష్టకాలంలో జెండాను ఊపిన సైనికులు యువజన కాంగ్రెస్ సభ్యులు, 2014 అసెంబ్లీ ఎన్నికల్లో శ్రీధర్ బాబు ఓటమి పాలైనప్పటికీ అధికారం కోసం పార్టీలు మారకుం డా జై శ్రీధర్ బాబు అని నాదాలతో కష్టకాలంలో పార్టీని వీడని సైనికులు మండల యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, అదే సమయంలో అనేక హస్తం నాయకులు పదవుల కోసం పార్టీలు మారిన, హస్తం దుద్దిల్ల కొరకే తమ జీవితం అంకితం అనే దిశగా ప్రయత్నిస్తున్న యువజన విభాగంలో సొంత పార్టీ నాయకులు చిచ్చుపెట్టిన, చివాట్లు పెట్టిన జండా మార్చకుండా తమ జెండా ఎజెండా "ఓన్లీ దుద్దిళ్ల" అనే విధంగా ముందుకు సాగిన ఏకైక విభాగం యువజన విభాగం. ఈరోజు మంథని నియోజకవర్గంలో హస్తం జెండా ఎగరవేయడం నిరంతర ప్రక్రియలో కీలకపాత్ర యువజన కాంగ్రెస్ దే అనడానికి ఏలాంటి సందేహం అవసరం లేదు.
ప్రస్తుతం మహదేవ్పూర్ మండలంలో యువజన కాంగ్రెస్ ఎన్నికల వేల పలు బాధాకరమైన సన్నివేశాలు సామాజిక మధ్యం వాట్సప్ స్టేటస్ ద్వారా, తెరపైకి రాకపోవడం పలు ఆలోచనలకు దారి తీస్తుంది, అధిష్టానం నిర్ణయం రాహుల్ గాంధీ యువత హస్తం పార్టీ పునాదులుగా గుర్తించి యువజన కాంగ్రెస్ విభాగాన్ని దేశవ్యాప్తంగా ప్రాధాన్యత ఇచ్చే విధంగా యూత్ కాంగ్రెస్ విభాగం పార్టీ బలోపేతానికి ఎంతో అవసరమని నిర్ణయించిన క్రమంలో, దేశంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో మరింత ఉ త్సాహాన్ని నింపింది. ఆదివారం రోజు జాతీయ స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఒకవైపు స్నేహితుల శుభాకాంక్షలు మరోవైపు గత నెలలో నామినేషన్ ప్రక్రియ పూర్తయిన తరుణంలో, మండల యువజన విభాగం తమకు అన్యాయం జరుగుతుందని ఫ్రెండ్షిప్ డే సాక్షిగా భావద్వేగంతో వాట్సప్ స్టేటస్ ల ద్వారా హస్తం నాయకులు పార్టీ కార్యకర్తలు అలాగే అధిష్టానం వరకు వెళ్లేలా ఒక చిరు ప్రయత్నం చేయడం కార్యకర్తలు నాయకులకు బాధ కలిగించేలా చేసింది. మండలంలో ఇప్పటికీ ఆరు నామినేషన్లు దాఖలు అయినప్ప టికీ, మరికొందరు పోటీలో ఉండి కూడా తమ మనసులోని నిర్ణయాన్ని వ్యక్తపరచలేక ఆవేదనకు గురికావడం జరుగుతుందని తెలుస్తుంది.
మండల యువజన కాంగ్రెస్ విభాగం ఓటింగ్ పద్ధతి ద్వారా ఎన్నుకోవడం సమంజసమైనప్పటికీ, ఓటింగ్ ప్రక్రియ మాత్రం యువజన విభాగం సభ్యత్వం పొందిన వారు కావడం, అంతర్గత మనస్పర్ధలతో మెంబర్షిప్ ప్రక్రియ తమ అనుకూల సభ్యులు నామినేషన్ వేసిన వారికి సభ్యత్వం తీసుకోకపోవడం, వీటిలో పలు నాయకుల వైపు ఫిరాయింపు లాంటి పరిస్థితులు కూడా ఏర్పడవచ్చు, ఇలాంటి పరిస్థితుల ను దృష్టిలో పెట్టుకొని హస్తం పార్టీకి పునాదులైన యువజన కాంగ్రెస్ విభాగం మండల అధ్యక్షులు ఎన్నికల విషయంలో అధిష్టానం ఆలోచించి నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మరికొందరు మాత్రం పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించి సంవత్సరాలుగా పార్టీ కొరకై జండా మోసిన వారిని గుర్తించి, మండలంలో యువజన కాంగ్రెస్ విభాగంలో పనిచేస్తున్న వారిని అభిప్రాయాలు, వారి నిర్ణయాలను పరిగణంలోకి తీసుకొని యువజన విభాగం మండల అధ్యక్షుడు పార్టీ మరియు ప్రజలు అలాగే యూత్ కాంగ్రెస్ సభ్యులకు అందుబాటులో ఉండే వారిని మండలానికి సంబంధించిన యువజన విభాగం అందరూ ఒక్కటై వారి నామినేషన్ ప్రక్రియను కొనసాగించి ఎన్నికలు నిర్వహించడం వలన యువజన విభాగంలో ఇలాంటి మనస్పర్ధలు ఉండకుండా, రాబోయే పంచాయితీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకు దోహదపడుతుందని యువజన కాంగ్రెస్ విభాగం లో ప్రస్తుతం చర్చించుకుంటున్న విషయం ఇది.
మరో ఆశ్చర్యకర విషయం ఏమిటంటే యువజన విభాగానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిష్టానం సెల్యూట్ కొట్టాల్సిందే, ఎందుకంటే ఒకవైపు పార్టీ జెండా మోసి తమకు న్యాయం జరగలేదని ఒకవైపు ఆవేదన చెందుతూ తమ భావాలను సామాజిక మాధ్యమం స్టేటస్ ద్వారా వ్యక్తపరుస్తూ మరోవైపు హస్తం పార్టీ అధిష్టానం దుద్దిళ్లపై తమకు నమ్మకం ఉందని, తమ అభిప్రాయాలను తప్పకుండా గౌరవిస్తారని, యువజన కాంగ్రెస్ విభాగాన్ని ఏకతాటిపై తీసుకొచ్చి కార్యకర్తల నిర్ణయానికి అధిష్టానం ఎప్పుడు దాటి వేయలేదని, యువజన కాంగ్రెస్ విభాగానికి దుద్దిళ్ల గర్వంగా భావించడం జరుగుతుందని చెప్పుకుంటూ సభకు తమ నాయకులపై ఎంతో భరోసా ఉందని, ఇప్పటికీ యువజన కాంగ్రెస్లో దుద్దిళ్లపై నమ్మకం వ్యక్తపరచడం జరుగుతుందంటే నిజానికి యువజన విభాగానికి ప్రతి ఒక్కరు" సెల్యూట్ కొట్టాల్సిందే" యువజన విభాగం మండల అధ్యక్షు పగ్గాలు అధిష్టానం ఎవరి చేతుల పెడుతుందో వేచి చూద్దాం.

పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లను విడుదల చేయాలి

ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బండారి ప్రశాంత్

రామాయంపేట (మెదక్), నేటిధాత్రి :
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు రామయంపేట్ శాఖ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న స్కాల ర్షిప్లోని విడుదల చేయాలని నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ బండ రు ప్రశాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 7000 వేల కోట్లు స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్మెం ట్ వెంటనే విడుదల చేయాలని అదే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉచితలకు కాకుండా విద్యార్థులకు పక్షాన ఉండి ఈ ప్రభుత్వం వెంటనే ఫీజు రివర్స్మెంట్ విడుదల చేయాలని కోరడం జరిగింది అదేవిధంగా రాష్ట్రంలో విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది రానున్న రోజుల్లో నీకు నీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించడం జరిగింది.
డిమాండ్స్ : 1.రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న 7000 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలి. ఇకనుండి స్కాలర్షిప్లను 3వేలకు పెంచి నెలవారీగా ఇవ్వాలి. 2. ఎంఈఓ, డిఈ ఓలతో పాటు మెగా డీఎస్సీ రిక్రూట్మెం

ట్ నిర్వహించి ఉపాధ్యాయుల కొరత తీర్చాలి మరియు అటెండర్, స్వీపర్లను నియమించాలి. 3.వెంటనే ఫీజు నియంత్రణ చట్టం అమలు చేసి ఫీజుల దోపిడీని అరికట్టాలి. 4.విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించాలి. 5.గురుకుల ,రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలకు పక్క భవనాలు నిర్మించి,నాణ్యమైన, భోజనం మౌలిక వసతులు కల్పించాలి. 6.%పీఎం% హాస్టల్స్ సంఖ్య పెంచి అప్లై చేసుకున్న ప్రతి విద్యార్థికి హాస్టల్ సౌకర్యాన్ని కల్పించాలి. 7.ప్రైవేట్,కార్పొరేట్ జూనియర్ కళాశాలల అడ్మిషన్ల ను ఆన్లైన్లో నిర్వహించాలి 8.ఇంజనీరింగ్ మేనేజ్మెంట్ సీట్ల భర్తీని ఆన్లైన్లో నిర్వహిం చాలి,అక్రమంగా డొనేషన్లు వసూలు చేస్తున్న వారిని శిక్షించాలి. 9.రాష్ట్రంలో అన్ని విశ్వవిద్యాలయాలలో రెగ్యులర్ వీసీలను నియమించాలి, 82 శాతం ఖాళీగా ఉన్న టీచింగ్ పోస్టులను, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలి. 10.సెల్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ చేయాలి మరియు యూనివర్సిటీలలో మౌలిక వసతులు కల్పించారు. 11.యూనివర్సిటీలలో అశాస్త్రీయంగా పెంచిన పీజీ, ఇంజనీరింగ్ కోర్సుల ట్యూషన్ ఫీజు మరియు ఎగ్జామ్ ఫీజులను తగ్గించాలి. ఈ కార్యక్రమంలో నాయకులు సంపత్ ప్రణయ్ మన దీక్షిత్ సతీష్ అశ్విత్ అభిషేక్ భరత్ దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలి

కౌన్సిలర్ పచ్చిమడ్ల సతీష్ గౌడ్..

చేర్యాల, నేటిధాత్రి :
పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని 12వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ పచ్చిమడ్ల సతీష్ గౌడ్ పేర్కొన్నారు. వన మహోత్సవంలో భాగంగా శుక్రవారం తమ వార్డులోని మున్సిపల్ సిబ్బందితో కలిసి ఇంటింటికి మొక్కలు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా సతీష్ మాట్లా డుతూ.. మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమవుతుం దని, మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. ప్రజల మనుగడకు చెట్లు పెంచాలని తెలిపారు. రోడ్ల వెంబడి నాటే మొక్కల విషయంలో విద్యుత్ వైర్లకు ఇబ్బందులు కాకుండా చిన్నగా పెరిగే మొక్కలను విద్యుత్ వైర్లు ఉన్నచోట నాటుతూ లేనిచోట ఏపుగా మొక్కలను నాటాలన్నారు. మొక్కలు నాటి సమాజంలోని ప్రతి పౌరుడు బాధ్యతగా మొక్క సంరక్షణ చూసుకో వాలన్నారు. అకారణంగా చెట్లు నరికితే జరిమానను ఆ వ్యక్తులకు తప్పక విధించాలన్నారు భవిష్యత్ తరాలకు ఇబ్బందులు రాకుం డా ఉండాలి అంటే మనిషికి ఒక మొక్క నాటడంతో పాటు మొక్కలను సంరక్షిస్తూ పెంపకాల బాధ్యతలను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సిద్ధకార్త ప్రొ॥ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు

మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :
మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ శ్రీమతి డి జానకి ఐపీఎస్ ఆదేశాల మేరకు, మంగళవారం రోజు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నందు తెలంగాణ సిద్ధీకర్త శ్రీ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు ఎ ఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ప్రొఫెసర్ కొత్తపల్లి జయ ంకర్ తెలంగాణ ఏర్పాటు విషయంలో అహర్నిశలు కృషి చేశారని, 1969 తెలంగాణా ఉద్యమంలో చురుగ్గా పాల్గొని

తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై ఆయన పుస్తకాలు రాశాడన్నారు. తెలం గాణలోనే కాకుండా, దేశంలోని ఇతర ప్రాంతాల్లో, విదేశాల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకత గురించి ప్రసంగాలు చేశాడని, జయశంకర్ తన ఆస్తిని, జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేశాడని అన్నారు..ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

ప్రగతిశీల యువజన సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎన్నిక

తాటి రమేష్, కల్తి ప్రమోద్

గుండాల (భద్రాద్రికొత్తగూడెం జిల్లా), నేటిధాత్రి :
ప్రగతిశీల యువజన సంఘం గుండాల మండల, అధ్యక్ష కార్యదర్శులుగా తాటి రమేష్,కల్తి ప్రమోద్ లను ఎన్నుకున్నట్లు ప్రగతిశీల యువజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి పర్శక రవి తెలిపారు. ఈ సందర్భంగా పర్శక రవి మాట్లాడుతూ నూతనంగా అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నికైన తాటి రమేష్, కల్తి ప్రమోదులు విద్యార్థి,యువజన రంగ సమస్యలపై దృష్టి పెట్టి వారి సమస్యలు పరిష్కారం కోసం పోరాడాలని కోరారు. భారీగా వర్షాలు కురుస్తున్న మూలంగా మండల ఎంపీఓ అధికారి గ్రామాలలో పారిశుద్ధ్యం సమస్యలపై దృష్టి పెట్టాలని,

దోమల నివారణకు పాసింగ్ పనులు చేపట్టాలని కోరారు. అలాగే గుండాల మండల ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి (ఎంజేర్)

మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :
జడ్చర్ల నియోజకవర్గం ఊరుకొండ మండల కేంద్రంలోని జకినాలపల్లి గ్రామ పంచా యతీ అమ్మపల్లి తాండకి చెందిన ఇస్లావత్ టిక్య నాయక్ అనారోగ్యంతో మరణిం చడం జరిగింది. అట్టి విషయం తెలుసు కున్న బిజెపి ఊరుకోండ మండల నాయకు లు దేవేందర్ నాయక్, బిజెపి రాష్ట్ర నాయకులు నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసి యేషన్ అధ్యక్షులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి (ఎంజేర్) వారి ఆత్మకు శాంతి కలగాలని తెలిపి తక్షణ ఆర్థిక సహాయం 5000/- రూపాయలు యువ నాయకులు దేవేందర్ నాయక్ 5000/- మొత్తం 10000/-రూపాయలు అమ్మపల్లి తండ బిజెపి నాయకుల ద్వారా మృతుడి కుటుంబసభ్యులకు అందజయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలు ముద్దు డబ్బా పాలు వద్దు

జైపూర్, నేటిధాత్రి :
తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా జైపూర్ మండలంలో అంగన్వాడీ కేంద్రం 2 లో తల్లిపాల వారోత్సవాలు కార్యక్ర మం నిర్వహించడం జరిగింది. ఇందు లో భాగంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆర్.కవిత తల్లిపాల ఆవశ్యకత గురిం చి వివరించడం జరిగింది.బిడ్డ పుట్టిన మొదటి గంటలోపు కచ్చితంగా ముర్రు పాలు తాగిస్తే దివ్య ఔషదంగా పనిచే స్తాయని, ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలనీ, డబ్బా పాలు ఇవ్వడం చేయకూడదని,ఏడవ నెల నుండి తల్లిపాలతో పాటుగా అదన పు ఆహారం అందించాలను తెలిపారు. రెండు సంవత్సరాల వరకు కూడా తల్లిపాలు ఇవ్వాలి. తల్లి పాలు ఇవ్వడం వలన తల్లికి బిడ్డకి మధ్య సత్సంబంధం నెలకొంటుందనీ, బిడ్డ మరియు తల్లి ఆరోగ్యానికి శ్రేయస్కరమని,తల్లికి రొమ్ము క్యాన్సర్ నుండి ప్రమాదం తప్పుతుందనీ,బిడ్డ ఎదుగుదల బాగుం టుంది.కాబట్టి గర్భిణీ స్త్రీలు ,బాలింతల కు వారి కుటుంబ సభ్యులకు తప్పకుం డా తల్లిపాల ఆవశ్యకత గురించి

తెలియజే యాలి అని అంగన్వాడీ టీచర్స్, ఏఎన్ఎం లకు, ఆశ వర్కర్లకు సూచిం చడం జరిగింది.
గర్భిణీ స్త్రీలలో రక్తహీనత లేకుండా పౌష్టిక ఆహారం తీసుకోవాలను, కౌమారదశ వయసు నుండే మంచి పోషకాహారం తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో తల్లిగా మారినప్పుడు ఇలాంటి రక్తహీనత లేకుండా ఆరోగ్యంగా ఉండగలుగుతారని సూచించడం జరిగింది.అనంతరం ర్యాలీ నిర్వహించడం జరిగింది.తర్వాత పిహెచ్సిలో ఏ ఎన్ సి లకు తల్లిపాల ఆవశ్యకత గురించి వివరించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత, అంగన్వాడీ టీచర్లు ఆర్.ఉ మాదేవి, ఆర్. సరిత, ఎ.అశ్విని,ఏఎన్ఎం ఏం. మల్లీశ్వరి,ఆశ కార్యకర్త అన్నపూర్ణ, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, మహిళలు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ 97 వ జయంతి వేడుకలు

ఓదెల (పెద్దపల్లి జిల్లా), నేటిధాత్రి :
ఓదెల మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో తెలం గాణ ఉద్యమ సిద్ధాంతకర్త విశ్వకర్మ ముద్దుబిడ్డ తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 97 జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించినారు. అనంతరం జిల్లా నాయకులు నాగవె ల్లి శ్రీమన్నారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు గడుస్తున్న విశ్వబ్రాహ్మణులకు ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయ సహకారాలు అందడం లేదని అన్నారు. రాష్ట్రం కోసం మలి దశ ఉద్యమంలో విశ్వకర్మ శ్రీకాంత్ చారి బలిదానం చేసుకున్నాడు. విశ్వబ్రాహ్మణుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రత్యేకంగా జయంతి కోసం పులిహోర ప్యాకెట్లు వివేకానంద విద్యాలయం విద్యార్థులకు పంచడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఓదెల మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నాగవెల్లి ఈశ్వర్,గ్రామ అధ్యక్షులు నూరి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు నాగల మల్యాల రమేష్ చారి, కోశాధికారి లక్ష్మణాచారి,ప్రధాన కార్యదర్శి తాటి కొండ వెంకటేశ్వర్లు,నాగవె ల్లి సంతోష్, నూతి శంకర్,పోలోజు రమేష్,నూతి శ్రీనివాస్ ప్రతాప్,సత్యం,శం కరయ్య, రమేష్, బ్రాహ్మండ్లపల్లి భీమయ్య, ఎర్రోజు నారాయణ, వెలిసోజు రవీంద్ర చారి. శ్రీధర్. కొండపాక నరసింహ చారి, వరుణ్, వెలిసోజు బ్రహ్మచారి, శంకరాచారి, శ్రీనివాస చారి, తదితరులు పాల్గొన్నారు.

కాటేదాన్‌లో బోల్తాపడ్డ బస్సు..

చిన్నారులకు గాయాలు..!

డెస్క్, నేటిధాత్రి :
హైదరాబాద్ నగర పరిధి కాటేదాన్‌లో ఓ ప్రైవేటు పాఠశాలలో బస్సు అదుపు తప్పి బోల్తాపడింది. ఈ ఘటనలో పలువురు చిన్నారులకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న స్కూల్ యాజమాన్యం పిల్లలను సమీపంలోని ఆసుపత్రికి తరలించి.. చికిత్స అందిస్తున్నది. బస్సు బోల్తాపడిన సమయంలో బస్‌లో దాదాపు 40 మంది వరకు విద్యార్థులు ఉన్నట్లు తెలుస్తున్నది. ఘటనలో 30 మంది విద్యార్థులకు గాయాలయ్యాయని సమాచారం. ఇందులో కొందరి పరిస్థితి విషమం గా ఉన్నట్లు తెలుస్తున్నది. బస్ బోల్తాపడడానికి కారణం బ్రేక్ ఫెయిల్ కారణమని, దాంతోనే అదుపుతప్పి బోల్తాపడినట్లు స్థానికులు పేర్కొన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ఘటనకు సంబంధించి ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
07-08-2024 బుధవారం

దళిత మహిళపై దాడి చేసిన సీఐని తొలి గించాలి

ధర్మ సమాజ్ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జీ మేకల సుమన్

పరకాల, నేటిధాత్రి :
షాద్ నగర్ లో దళితమహిళ పైన దాడి చేసిన సి.ఐ రాంరెడ్డి ని విధులనుండి తొలగించి సత్వరమే న్యాయం చేయాలని ధర్మ సమాజ్ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జీ మేకల సుమన్ డిమాండ్ చేశారు. ప్రజలకు న్యాయం చేయాల్సిన పోలీసువారే తెగ పడుతుంటే మా మాలాంటి జీవితాలను ఇలా కొనసాగించా లని బతికే మనం బ్రతుకులను ఎలా కాపాడుకోవాలని దళితుల పట్ల జరిగే అఘాయిత్యాలను ఆపాలని సుమన్ కోరారు.

ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

పరకాల, నేటిధాత్రి :
తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయ శంకర్ జయంతి సందర్భంగా మండల ప్రజా పరిషత్ పరకాల కార్యాలయము లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొఫెసర్ జయ శంకర్ సారు తెలంగాణ సాధన కోసం వివాహం కూడా చేసుకోకుండా సర్వ స్వం త్యాగం చేశారని తెలంగాణ అభి వృద్ధి కొరకు అందరూ కష్టపడి పని

చేయాలని అన్నారు తెలంగాణ అభివృద్ధే ఆయనకు అసలైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు సి.హెచ్ శైలశ్రీ, ఏపిఓ ఇందిర,సీనియర్ అసిస్టెంట్ వేణుగోపాల్, టెక్నికల్ అసిస్టెంట్లు నాగరాజు, సుమలత,టైపిస్ట్ మసూద్ అలి, కార్యాలయ సిబ్బంది శ్రీకాంత్, అనిత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

శాయంపేట, నేటిధాత్రి :
హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ ఆధ్వర్యంలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ 90వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈసందర్భంగా బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ సార్ కాలజ్ఞాని అని తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త అని కొనియాడారు మన నీళ్లు మన నిధులు మన నియామకాలు పై ఆంధ్రుల దోపిడి పెత్తనంపై గొంతెత్తి చెప్పిన మహా మేధావి మన తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి మన తెలంగాణ మనం సాధించు కుంటేనే అభివృద్ధి చెందు తామని గుర్తించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తెలంగాణ రాష్ట్ర సమితి టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి కెసిఆర్ గారి వెంట ఉంటూ సూచనలు చేస్తూ తెలంగాణ రాష్ట్రం సిద్ధించే దిశగా కృషిచేసి 2011 సంవత్సరంలో తుది శ్వాస విడిచారు ఆయన సేవలు చిరస్మరణీయం అనీ గుర్తు చేసుకుంటూ ఆయన 90 జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ సర్పంచులు అరికెళ్ల ప్రసాద్ పోతు రమణారెడ్డి తెలంగాణ ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షులు పొడిసెట్టి గణేష్ బిఆర్ఎస్వి జిల్లా నాయకులు అరికెళ్ల వెంకట్ బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు కుతాటి రమేష్ నవోదయ పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో బీసీ లకు అత్యధిక స్థానాలు కేటాయించాలి

అచ్చునూరి కిషన్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు

హైదరాబార్, నేటిధాత్రి :
ఒకాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల్లో ఇచ్చిన బీసీ డిక్లరేషన్'ను అమలు చేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని, అలా గే రాష్ట్ర జనాభాలో అత్యధికంగా 66 శాతం ఉన్న బీసీలకు స్థానిక ఎన్నికల్లో ఎక్కువ స్థానాలు కేటాయించి బీసీ'ల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టెలా కాంగ్రెస్ పార్టీ ప్రభు త్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. 1993 ఆగస్టు 14న ఏర్పాటైన బీసీ కమిషన్. కానీ ఆనాటి కాలం నుంచి నేటి వరకు బీసీలు ఓటర్లుగానే మిగిలిపోతున్నారే తప్ప.! రాజ్యాధికారంలో, అభివృద్ధి'లో, అన్ని రంగాల్లో అమడ దూరంలో ఉ ండడం అగ్రకుల పాలకుల పెత్తనమే అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు..!! అలాగే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటులో బీసీ యువత, ప్రజలు, ఓటర్ల పాత్ర వెలకట్టలేనిది. కావున కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం బీసీ డిక్లరేషన్'ను వెంటనే అమలు చేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ'లకు అత్యధిక స్థానాలు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను అని కిషన్ ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు.

స్వచ్ఛదనం - పచ్చదనంలో భాగస్వాములు కావాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

శాయంపేట, నేటిధాత్రి :
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో ఐదు రోజులపాటు ప్రజ లు అధి కారులు పాల్గొని విజయవంతం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యణ రావు అన్నారు. ఈరో జు ఉదయం భూపాలపల్లి నియోజక వర్గం శాయంపేట మండల కేంద్రంలో నిర్వహిం చిన స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముందుగామండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి మొక్కలను నాటారు. అనం తరం శాయంపేటలోని అంబేద్కర్ సెంటర్లో తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయం

తి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. అనంతరం అక్కడ కొద్దిసేపు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చీపురు చేతపట్టి రోడ్డుపై ఉన్న చెత్తను శుభ్రం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. స్వచ్ఛమైన పర్యావరణాన్ని యథావిధిగా ముందు తరాలకు అందించాలని అన్నారు. పచ్చదనం పరిశుభ్రత తో గ్రామాలు విరాజిల్లినప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, ఆరోగ్యవంతమైన గ్రామాలను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్

హన్మకొండ, నేటిధాత్రి:
గ్రేటర్ వరంగల్ మహానగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 5వ డివిజన్లోని ప్రజలకు అవగాహన కలిగించే విధంగా ర్యాలీ నిర్వహించిన అధికారులు స్వచ్ఛదనం పచ్చదనం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న 5వ డివిజన్ కార్పొరేటర్ పోతు ల శ్రీమన్ మాట్లాడుతూ స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం మన డివిజన్ పరిసర ప్రాంతాలు మరియు పాఠశాల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంటే మలేరియా డెంగు చికెన్ గున్యా బోధ వ్యాధి మెదడువాపు మొదలగు వ్యాధుల ను అరికట్టే విధంగా చెట్లు నాటి కాలు ష్య నివారించేందుకు కృషి చేయాలని వీటన్నిటి గురించి ఇంకా ఎక్కువ అవగా

హన పెంచి అందరి ఇళ్లలో దోమల బెడద లేకుండా పూల కుండీలు తదితర పాత్ర లలో నీరు నిలవకుండా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు ఏఈ హరికుమార్. వర్క్ ఇన్స్పెక్టర్ అశోక్. జూనియర్ అసిస్టెంట్. డివిజన్ అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి. కాంగ్రెస్ యువజన ప్రధాన కార్యదర్శి ముప్పిడి శ్రావణ్ కుమార్. సోషల్ మీడియా అధ్యక్షుడు గుత్తికొండ సురేందర్. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవల్లి రాకేష్. ఆర్పీలు. అంగన్వాడీ టీచర్లు. ఆశా వర్కర్లు. మున్సిపల్ సిబ్బంది. బూత్ కమిటీ సభ్యులు. కాలనీవాసులు. తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పెద్ది జన్మదిన వేడుకలు

- నియోజకవర్గ అభివృద్ధికి నిలువెత్తు నిదర్శనం పెద్ది సుదర్శన్ రెడ్డి.
- మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ సారంగపాణి.

నల్లబెల్లి, నేటిధాత్రి:
తెలంగాణ ఉద్యమ కెరటం తాజా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ సారంగపాణి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నా రు అనంతరం ప్రయాణికులకు స్వీట్లు పండ్ల పంపిణీ కార్యక్రమం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ మలిదశ తెలంగాణ ఉద్యమ సమయంలో రాష్ట్ర సాధన కోసం ఉద్యమిస్తూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు కుడి భుజంగా ఉండి ఉద్యమంలో కీలక పాత్ర పోషించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో పెద్ది సుదర్శన్ రెడ్డి పాత్ర వరంగల్ జిల్లా ప్రజలు మరచిపోరని అన్నారు అలాగే తను పుట్టిన నేలపై అమితమైన ప్రేమతో మమకారం పెంచుకొని నియోజకవర్గ ప్రజలే తన కుటు ంబ సభ్యులుగా భావించి రాష్ట్రంలోనే ఏ నియోజకవ ర్గానికి రాని నిధులను తీసుకువచ్చి రాష్ట్రంలోనే నర్సంపేట నియోజకవర్గాన్ని మొదటి స్థానంలో నిలిపిన ఘనత పెద్దికే దక్కుతుంది కొన్ని సమీకరణలో ఓడిపోయినప్పటికీ బెదరకుండా, కుంగిపోకుండా నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చిన ప్రజలకు అండగా ఉంటానని అనునిత్యం ప్రజల మధ్యనే తన జీవితాన్ని గడుపుతున్న గొప్ప మహనీయత నేత పెద్ది సుదర్శన్ రెడ్డి అలాంటి వ్యక్తి ప్రజలకు మరెన్నో సేవలు చేసి మరింత అత్యున్నత

స్థానంలో ఉండాలని ఆ భగవంతుడు ఆయనకు మరింత ఆయుష్ పెంచి ప్రజలకు సేవ చేసే విధంగా ఆశీర్వదించాలని అన్నారు . అదేవిధంగా తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకొని పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రప టానికి పూలమాలవేసి ఘన నివాళి నివార్పించారు కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగాచారి, క్లస్టర్ ఇన్చార్జిలు గందె శ్రీనివాస్ గుప్తా, ఇంగ్లీశివాజీ, తాజా మాజీ సర్పంచులు నానబోయిన రాజారాం యాద వ్, అమరేందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, సురేష్ , రత్నాకర్ , వెంకన్న , తిరుపతి,గ్రామ పార్టీ అధ్యక్షుడు క్యాతం శ్రీనివాస్ ,ప్రచార కార్యదర్శి గండు శ్రీధర్, నాయకులు బొట్ల పవన్, గుమ్మడి వేణు, తిప్పని రవీందర్ గౌడ్, తడుక అనిల్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రో. జయశంకర్ జయంతి వేడుకలు

హసన్ పర్తి / నేటిధాత్రి :
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ 55 వ డివిజన్‌లోనీ భీమారం బస్టాండ్‌లో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి తెలంగాణ నిర్మాణానికి కృషిచేసిన ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సంగాల విక్టరీ బాబు, మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ కోసం జీవితాన్నే అంకితం చేసిన మహనీయుడు జయశంకర్ సార్

హైదరాబాద్, నేటిధాత్రి :
తెలంగాణ రాష్ట్ర సాధనకోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. తెలంగాణ సిద్దాంతకర్తగా, ఉద్యమ స్ఫూర్తి ప్రధాతగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని చెప్పారు. రాష్ట్ర సాధన ఉద్యంలో ఆయన పాత్ర మరువలేనిదని తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ 90వ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని బన్సీలాల్‌పేట డివిజన్ బోయగూడలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ ఉ ద్యమాన్ని గల్లీ నుంచి ఢిల్లీ దాకా తీసుకెళ్లిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అంతర్జాతీయ వేదికలపై తెలంగాణకు జరుగుతున్న అన్యాయం, ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు అవసరాన్ని వినిపించారని గుర్తుచేశారు. తెలంగాణ సాధనకోసం చివరిదాకా పోరాటంచేసిన ప్రొఫెసర్ జయశంకర్ సార్.. రాష్ట్ర ఏర్పాటును చూడకుండానే కన్నుమూయడం బాధాకరని చెప్పారు.

అక్రిడిటేషన్ల జారీలో హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి : టీ.ఎస్.జె.యు

నేటిధాత్రి, వరంగల్ :
అన్ని పత్రికలతో సమానంగా చిన్న పత్రికలకు సైతం అక్రిడిటే షన్ కార్డులు జారీ చేయాలని హైకోర్టు ధర్మాసనం తీర్పు నివ్వడాన్ని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్ జెయు) స్వాగతించింది. ఈ మేరకు నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) ఎన్ యుజెఐ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్. పురుషోత్తం, టీఎస్ జెయు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మెరుగు చంద్రమోహన్, తోకల అనిల్ కుమార్, కోశాధికారి పాపాని నాగరాజు లు మాట్లాడుతూ టీఎస్ జెయు, టిజెఎ, టిజెజెఎసిల ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా అక్రిడిటేష న్ల జారీ కోసం ప్రభుత్వం జారీ చేసిన 239 ఉత్తర్వులలో లోపాలను ఎత్తిచూపుతూ జీవోను రద్దు చేయాలని కోరుతున్న విషయం విధితమే. గత ప్రభుత్వం జారీ చేసిన ఈ ఉత్తర్వులు జర్నలిస్టుల హక్కులను కాలరాసే విధంగా ఉందని వారు అభిప్రాయపడ్డారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం అర్హులైన జర్నలిస్టు లందరికీ న్యాయం చేస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా చిన్న పత్రికలలో పనిచేసే జిల్లా, నియోజకవ ర్గస్థాయి జర్నలిస్టులకు మీడియా అక్రిడిటేషన్ (ప్రభుత్వ గుర్తింపు కార్డులు) ఇవ్వకుండా దూరం పెట్టడం చెల్లదని హైకోర్టు తీర్పు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ రూల్స్ 2016 లోని షెడ్యూల్ 'ఈ' ను హైకోర్టు కొట్టు వేయటం అభినందనీయమన్నారు.

చిన్న పత్రికలను నాలుగు విభాగాలుగా విభజించ డం చెల్లదని కోర్టు తీర్పు ఇచ్చిందని అన్నారు. చిన్న పత్రికల్లో పనిచేసే జర్నలిస్టులను ఏబిసిడి కేటగిరీలుగా విభజించడం సరైనది కాదని కోర్టు అభిప్రాయపడినట్లు వారు తెలిపారు. ఈ మేరకు హైకోర్టు ధర్మసనానికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా ప్రో.జయశంకర్ సార్ జయంతి వేడుకలు

నల్లబెల్లి , నేటిధాత్రి:
తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశం కర్ జన్మదిన పురస్కరించుకొని మం డల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో మండల పార్టీ అధ్యక్షుడు చిట్యా ల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ముఖ్య భూమిక పోషించిన ఘనత ప్రొఫెసర్ జయశంకర్ సార్‌కి దక్కుతుందని ఆయన అన్నారుఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్తారు శేఖర్,

ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, నాయకులు బేతి భరత్, మలోతు మోహన్ ,చరణ్ సింగ్, బత్తిని మహేష్, ఎరుకల నరేష్, జలగం రాజు, బత్తిని మల్లయ్య, బైకానీ కోటి, రాజేశ్వర్ రావు, రాజు గౌడ్, మురళీ, శంకర్, నాగరాజు, రాజు , లక్ష్మారెడ్డి, చందర్ రావు, ప్రతాప్ రెడ్డి, అనంతరావులు, కృష్ణ రెడ్డి, షణ్ముఖ చారి, కొమురయ్య, ఐలయ్య, సంపత్ రావు, సూరయ్య, రాజు, రమేష్, సముకు తదితరులు పాల్గొన్నారు

బోనాల ఉత్సవాలకు శంభునిపేట పోచమ్మ దేవాలయం ముస్తాబు

- నేటి నుంచి (బుధవారం) బోనాల ఉత్సవాలు ప్రారంభం
- ఆనవాయితీ ప్రకారం తొలిబోణం సమర్పించనున్న శాలివాహన పూజారులు

నేటిధాత్రి, వరంగల్ తూర్పు :
శ్రావణమాసంలో పోచమ్మ తల్లికి సమ ర్పించే బోనాల ఉత్సవాలను పురస్కరిం చుకొని శంభునిపేట లోని కాకతీయుల కాలంనాటి ప్రాచీన పోచమ్మ దేవాల యాన్ని ముస్తాబు చేసారు. ప్రతి సంవ త్సరం శ్రావణమాసంలో గ్రామంలో ఇంటింటికి తిరిగి (జోగురూపం)లో సేకరించిన పసుపు, బియ్యం, కుంకుమ పూజా ద్రవ్యాలతో, శాలివాహనులు తమ పూజ ద్రవ్యాలను జత చేసి ఆనవా యితీ ప్రకారం పోచమ్మ తల్లికి మట్టి పాత్రలోనే తొలిబోనాన్ని శాలివాహను లు (కుమ్మరులు) సమర్పిస్తారని, శాలివాహనుల ఆధ్వర్యంలో అమ్మవారికి పట్టు వస్త్రాలు, బంగారు ముక్కుపుడ కను అలంకరించి, గండ దీపం వెలిగి ంచి తొలి మొక్కులు సమర్పిస్తారని శంభునిపేట పోచమ్మ దేవాలయం అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు, శాలివా హన పూజారి కందికొండ మోహన్ తెలిపారు. మట్టి పాత్రలోనే బోనాన్ని

సమర్పించడంతో పరాశక్తి, పర్యావరణం పరవశిస్తాయని తెలిపారు. ఆ తదుపరి గ్రామస్తులందరూ అమ్మవారికి బోనాలు, మొక్కులు చెల్లిస్తారని తెలిపారు. ఈ సంవత్సరం కూడా బోనాల ఉత్సవాల సందర్భంగా ఆలయంలో అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. శంభునిపేట పోచమ్మ తల్లి ఎంతో ప్రాశస్త్యం కలదని కోరన కోరికలు కల్పవల్లిగా అమ్మవారిని భక్తులు ఆరాధిస్తున్నారని, కోరికలు నెరవేరస్తుందడంతో ప్రతి సంవత్సరం ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని ఆయన తెలిపారు. శ్రావణమాసంలో వేలాది ముంది భక్తులు ఈ ఆలయాన్ని సందర్శించి, భక్తిశ్రద్ధలతో ముక్కులు సమర్పించి అమ్మవారిని దర్శించుకుంటారని తెలిపారు. బుధవారం నుంచి శంభునిపేట లో శాలివాహనులు సమర్పించే తొలి బోనంతో గ్రామాల్లో బోనాల ఉత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు.

బస్వరాజు రాజ్ కుమార్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి

నేటిధాత్రి, వరంగల్ తూర్పు :
మాజీ ఎమ్మెల్సీ కొండా మురళిధర్ రావు, వరంగల్ తూర్పు సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త బస్వరాజు రాజ్ కుమార్ ఈమధ్య అస్వస్థత గురై ఇంట్లోనే విశ్రాంతి తీసుకొంటున్న విషయం తెలుసుకొని, బస్వరాజు సారయ్య గల్లీ, పోచమ్మమైదాన్ లో నివాసం ఉంటున్న రాజ్ కుమార్ ఇంటికి వెళ్లి పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. రాజ్ కుమార్ ఆరోగ్య బాగోగులపై అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చినా కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత నాది అని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి బరోసా కల్పించారు. మరోసారి వరంగల్ తూర్పులో కార్యకర్తలకు అండగా నిలిచారు అనే చెప్పొచ్చు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేసిన 25వ డివిజన్ ముఖ్య కార్యకర్తలను రాజ్ కుమార్ చేతుల మీదుగా శాలువాలు కప్పి సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజు, కొత్తపల్లి శ్రీనివాస్, తోట వేణు, లవణ్, సోహేల్,

సాంబయ్య, మల్లేశం, తోట రాణి, రజనీ, స్వప్న, విజయ తదితరులు పాల్గొన్నారు.

పరకాల పట్టణంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం

పరకాల, నేటిధాత్రి:
పరకాల మున్సిపల్‌లో చేపట్టిన స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమం భాగంగా తాగునీరువర్షపు నీటి సేకరణ కార్యక్రమం పరకాల దామెర చెరువు ను,పరకాల రాజీపేటలోని పంప్ హౌస్ లను సందర్శించిన పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ నరసింహ,మున్సిపల్ కౌన్సిలర్స్ మడికొండ సంపత్ కుమార్,నల్లెల జ్యోతి అనిల్ కుమార్,అడుప రాము,బెజ్జకి పూర్ణ చారి,పసుల లావణ్య రమేష్, శనిగారపు రజిని నవీన్,చం

దుపట్ల సుజాత సాయి తిరుపతి రెడ్డి,ఏకు రాజు,పంచగిరి జయమ్మ హరిప్రసాద్,మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ ముఫినా ఫాతిమా హమీద్ మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయంలో ద్విచక్ర వాహనాల వేలం పాట

జమ్మికుంట, నేటిధాత్రి :
జమ్మికుంట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో బుధవారం రోజున మధ్యాహ్నం12 గంటలకు రెండు ద్విచక్ర వాహనాలు1) స్ప్లెండర్, 2) టీవీఎస్ ఎక్సెల్ 100 గల వాహనములు వేళముకు ఉన్నవని ఆసక్తి గలవారు సకాలంలో కార్యాలయంనకు వచ్చి వేలంలో పాల్గొనగలరని జమ్మికుంట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయం వారు కోరుచున్నారు

దళిత మహిళా సునీతపై డిఐ రామిరెడ్డి చేసిన దాడిని ఖండిస్తున్నాం

హసన్ పర్తి / నేటిధాత్రి :
షాద్ నగర్ దళిత మహిళా సునీతపై డి ఐ రామిరెడ్డి చేసిన దాడిని ధర్మ సమాజ్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. ఇంత నికృష్ట మైన ఘోరమైన పరిపాలన ఎక్కడ లేదని ఈ చర్యకు ప్రభుత్వమే బాధ్యత వహిం చాలని డి ఐ రామిరెడ్డిని వెంటనే తన విధులు నుండి పూర్తిగా తొలగించాలని డిమాండ్ చేసింది. ఈ చర్యకు పాల్పడిన ప్రతి ఒక్కరిని సర్వీస్ నుండి పూర్తిగా తొలగించాలి. వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసి

టీ కేసు నమోదు చేయాలి రామిరెడ్డి పై మర్డర్ కేసు నమోదు చేయాలి ఈ చర్య ప్రభుత్వ తప్పిదమే కాబట్టి బాధితురాలైన సునీతకు 25 లక్షల నష్టపరిహారం వెంటనే విడుదల చేయాలి. మరల ఏ ప్రాంతంలో కూడా ఇలాంటి చర్యలకు పాల్పడకుండా ప్రభుత్వమే చూడాలని హనుమకొండ జిల్లా ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులు మంద రమేష్ మహారాజ్ డిమాండ్ చేయడం జరిగింది. లేని యెడల రాష్ట్రంలో పెద్ద ఉ ద్యమం చేపట్టే రాష్ట్రాన్ని దిగ్బంధిస్తాం అని హెచ్చరించడం జరిగింది.

ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు

మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :
జడ్చర్ల నియోజకవర్గం నవాబుపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణా సిద్ధాంత కర్త ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ, తెలంగాణ జాతిపిత జయశంకర్ 90వ జయంతి తెలంగాణ జాతిపిత జయశంకర్ కి జోహార్లు అని మూడు తరాల నుండి నాలుగు కోట్ల ప్రజలలో తెలంగాణా ఉద్యమానికి ఊపిరి పోసిన దాతా ! తెలంగాణా రాష్ట్ర సాధనే లక్ష్యంగ తన జీవితాన్ని మొత్తం దార పోసిన మహానుభావుడాన్నారు. తెలంగాణ జాతిపిత తెలంగాణ రాష్ట్ర ప్రజల స్వప్నాన్ని తీర్చిన జయశంకర మహానుభావుడికి ఇవే మా జోహార్లు అని తెలియ చేశారు. ఈ కార్యక్రమం ల్లో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు

జమ్మికుంట, నేటిధాత్రి :
జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం రోజున కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ బి రమేష్ ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త స్వర్గీయ ఆచార్య కొత్తపెల్లి జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆచార్య కొత్తపెల్లి జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు తెలంగాణ రాష్ట్ర సాధనకై ఆచార్య జయశంకర్ చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ బి రమేష్, డాక్టర్ కే రాజేందర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఈ రవి ,ఎల్ రవీందర్ ,అధ్యాపకులు డాక్టర్ ఎం శ్యామల ,వి కిరణ్ కుమార్, డాక్టర్ కే మాధవి, డాక్టర్ గణేష్ ,కే ఉమా కిరణ్, డాక్టర్ సుష్మ ,డాక్టర్ రవి ప్రకాష్ ,మమతా ,ప్రశాంత్ ,అరుణ్ రాజ్ ,సాయికుమార్ అధ్యాపక సిబ్బంది అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

త్రాగునీటి నమూనాలు పరిశీలించిన కార్యదర్శి

నిజాంపేట, నేటిధాత్రి :
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు మిషన్ భగీరథ వాటర్ ట్యాంకుల మంచినీటి నమూనాలను సేకరించడం జరిగిందని కార్యదర్శి చంద్రహాసన్ అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో గల మిషన్ భగీరథ వాటర్ నీటి నమూనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాటర్ ట్యాంకులు బ్లీచింగ్ పౌడర్ తో క్లోరోనేషన్ చేశామన్నారు. ప్రజలు స్వచ్ఛమైన నీటిని స్వీకరించాలన్నారు. అలాగే గ్రామంలో పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించామన్నారు.

పశువులకు అడ్డాగా మారిన గ్రామీణ రహదారులు

- నిత్యం ప్రమాదాలు... చోద్యం చూస్తున్న అధికారులు
- ప్రాణ నష్టం జరుగుతున్న..ప్రజా సమస్యలు పట్టించుకునే నాథులే లేరా

జైపూర్, నేటిధాత్రి :
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం లోని గ్రామాలలో రహదారులు పశువులకు అడ్డాగా, దొడ్డిగా మారాయి. నిత్యం ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకునే వారే కరువైపోయారు. అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లిన నిర్లక్ష్యంగా పెడచెవిన పెట్టారు. ఎన్నో కుటుంబాలు ప్రమాదాలతో రోడ్డున పడుతున్న సంఘటనలు రోజు వినిపిస్తూనే ఉన్నాయి,కనిపిస్తూనే ఉన్నాయి. రాత్రి సమయంలో పశువులు రోడ్లపై ఉండడంతో అత్యవసరమైన ప్రయాణానికి ఆటంకం ఏర్పడుతూ అలాగే వాహనదారులకు రాత్రి వేళలో ప్రమాదాలు సంభవిస్తున్నాయి. అసలే వర్షాకాలం చిమ్మ చీకటిలో రహదారి కూడా సరిగా కనిపించనీ పరిస్థితుల్లో రోడ్డు ప్రయాణంలో వాహనదారులు పశువుల వల్ల ప్రాణాలు కోల్పోయి అశువులుబాసిన మరణ వార్తలు నిత్యం వినిపిస్తూనే ఉంటున్నాయి. రోడ్డు పైన పడ్డ కుటుంబాలు చాలానే ఉన్నాయి. ఇకనైనా ఇలాంటి ప్రమాదాలు జరగకుండా అధికారులు పశువులు రోడ్ల పైన ఉండకుండా,సంచరించకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, ప్రయాణికులు కోరుచున్నారు.

తెలంగాణ తొలి ఉద్యమ కెరటం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

జైపూర్, నేటిధాత్రి :
మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలో ఎంపీడీవో గుర్రం సత్యనారాయణ, మండల నాయకులతో కలిసి ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం రోజున ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి అధికారులు, పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ ఒక బహుముఖ ప్రజ్ఞాశాలి అని, తెలంగాణ ఉద్యమానికి తొలి కెరటమై ఎగిసిపడ్డ వ్యక్తి అని, విద్యా వేత్తగా,ఉద్యమ నేతగా, భావితరాలు బాగుపడాలని, తెలంగాణ యువతకి బంగారు భవిష్యత్తును కలిగించాలని, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం అహర్నిశలు కృషిచేసిన మహానేత అని కొనియాడారు. అలాగే కాంగ్రెస్ జిల్లా నాయకులు రిక్కుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ సాధన కోసం తొలి దశ నుండి మలిదశ ఉద్యమానికి సారథ్యం వహించి తన జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేసిన మహనీయుడు అని పేర్కొన్నారు.తెలంగాణ ఏర్పాటు వల్ల స్వయం సమృద్ధి సాధిస్తామని బలంగా నమ్మిన వ్యక్తిని తెలిపారు. మన వనరులను దోచుకు పోతున్న ఆంధ్ర పాలకుల స్వార్థాన్ని ఆ రోజుల్లో ఎండగట్టిన ఏకైక వ్యక్తని కొనియాడారు. తెలంగాణ ఏర్పడితే ప్రజాస్వామ్య సంస్కృతిని సాధించుకొని మన వనరులను మనమే అనుభవించవచ్చునని వివరించిన గొప్ప వ్యక్తిని గుర్తు చేశారు. ప్రత్యేక రాష్ట్రం కోసం మొట్టమొదటిగా ఉద్యమాన్ని మొదలుపెట్టిన వ్యక్తి ప్రపంచాన్ని గుర్తు ఉంటారని, ఆయన జీవిత కథను,పోరాట పటిమను, ఉన్నతమైన వ్యక్తిత్వాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకొని తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపేందుకు సైనికుల్లా, సారథ్యులుగా మారి ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను ఆచరణలో పెట్టి ఉజ్వల నవతెలంగాణను నిర్మించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ గౌడ్, ఎంఈఓ రాధాకృష్ణ మూర్తి, ఎంపీఓ శ్రీపతి బాపురావు, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓసి భూ నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించాలి

శ్రీరాంపూర్ (మంచిర్యాల), నేటిధాత్రి :
మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ప్రాంతంలోని ఉపరితల గనులు (ఓసిపి)లో భూములు కోల్పోయిన స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని బిజెపి నస్పూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి కుర్ర చక్రవర్తి అన్నారు. ఈ మేరకు మంగళవారం పర్యటనలో భాగంగా మంచిర్యాల జిల్లాకు వచ్చిన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ ను పార్టీ నాయకులతో కలిసి సింగపూర్, తాళ్లపల్లి గ్రామాల్లో భూములు, ఇళ్లు కోల్పోయిన వారి సమస్యలను విన్నవించారు. కాంగ్రెస్ నాయకుల ఒత్తిడిలతో స్థానికులను కాకుండా స్థానికేతరులకు ఉద్యోగాలు కల్పిస్తున్నారని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం సింగరేణి అధికారులను అడిగిన పట్టినట్లు వ్యవహరిస్తున్నారని, పలు సమస్యలను చర్చించారు. సమస్యల పరిష్కారానికి కమిషన్ సభ్యులు హామీ ఇచ్చినట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సత్రం రమేష్, నాయకులు పి సదయ్య, ఆర్ శ్రీనివాస్, మెరుగు శ్రీనివాస్ మహేందర్, కె వెంకటేష్ పాల్గొన్నారు.

ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జన్మదిన వేడుకలు

తంగళ్ళపల్లి, నేటిధాత్రి :
తంగళ్ళపల్లి మండలం నేరెళ్ల ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జన్మదిన వేడుకలను ఈ సందర్భంగా ఆర్కమిత్ర ఫౌండేషన్ వారు మూడు నాలుగు మరియు ఐదు తరగతి విద్యార్థులకు తెలుగు ఆంగ్ల చూచి వ్రాత కాపీలు అమ్మ ఆదర్శ పాఠశాల కనిపి చైర్మన్ శ్రీమతి మరవేని లక్ష్మి చేతుల మీదుగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ అరవింద్ సేవలను కొనియాడారు ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుబ్బాక ప్రభాకర్ ఉపాధ్యాయులు నర్మదా కావ్య అంగన్వాడి టీచర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

చెన్నూర్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా గెలిపించండి

ఆసంపెల్లి శ్రీకాంత్

జైపూర్, నేటిధాత్రి : చెన్నూర్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా గెలిపించాలని చెన్నూర్ నియోజకవర్గం యువతను ఆసంపెల్లి శ్రీకాంత్ కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోయినప్పటికీ పార్టీని వీడకుండా ప్రజాసమస్యలపై అధికారపక్షంతో పోరాడుతూ ముఖ్యంగా యువతకు ఉద్యోగావకాశాలు, స్వయం ఉపాధి అవకాశాలు ఇవ్వాలని,వారి ఉజ్వల భవిష్యత్తు ద్వారానే తెలంగాణ రాష్ట్రానికి అభివృద్ధి సాధ్యమవుతుందని నమ్మి కాంగ్రెస్ యువజన నాయకుడిగా అసంపెల్లి శ్రీకాంత్ తన సాయ శక్తుల కృషి చేసాడని ఇటువంటి ఏ స్వార్థం,పక్షపాతం చూపకుండా నిజమైన సమాజ అభివృద్ధి కోసం ఆరాటపడే నాయకుడిని చెన్నూర్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా గెలిపిస్తామని,అందరూ కూడా గెలిపించాలని యువజన నాయకులు కొనియాడుతూ వేడుకున్నారు. శ్రీకాంత్ మాట్లాడుతూ ఇప్పటివరకు జైపూర్ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి పల్లె పల్లెల్లో తిరుగుతూ అనేక కార్యక్రమాలు నిర్వహించి యువతకు ఉద్యోగ అవకాశాలపై ఎప్పటికప్పుడు పోరాడుతూ,అందరినీ సంఘటితం చేస్తూ, కాంగ్రెస్ పార్టీని బలపరచడం జరిగింది.ఇప్పుడు కూడా మీ ఆశీర్వాదంతో, అందదండలతో భవిష్యత్తులో చెన్నూరు యువతరం తరపున సేవకుడిగా,సైనికుడిగా ముందుడి పోరాడుతూనే ఉంటానని,ఆగస్టు 10వ తేదీన జరిగే ఎలక్షన్లో ఇండియన్ యూత్ అప్ ద్వారా ఓటింగ్ వేసి చెన్నూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా గెలిపించాలని యువతను కోరారు.

మండలంలో తెలంగాణ జాతిపిత జన్మదిన వేడుకలు

- ప్రభుత్వ ,ప్రైవేటు ,ఉపాధ్యాయ కుల సంఘాలు,
- స్వచ్ఛంద సంస్థలు ప్రజా ప్రతినిధుల ఘన నివాళులు.

మహాదేవపూర్– నేటిధాత్రి:
తెలంగాణ తొలి దశ ఉద్యమ ఊపిరి రాష్ట్ర జాతిపిత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆచార్య జయంతిని మండలంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. మంగళవారం రోజున జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి రివార్డు అర్పించడం జరిగింది, ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాజేందర్ పాల్గొన్నారు. మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద తొలి దశ ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను నిర్వహించారు, ప్రభుత్వ జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ మరియు విద్యార్థుల ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించడం జరిగింది, ప్రభుత్వ ఆసుపత్రి, మండల పరిషత్ ,తహసిల్దార్ ,అగ్రికల్చర్, పిఎసిఎస్, ఎస్టిఓ, ఐకెపి ,అటవీ శాఖ కార్యాలయాల్లో అధికారులు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది, అలాగే పలు కుల సంఘాల ఆధ్వర్యంలో సంఘాల నాయకుడు ప్రైవేట్ గుడ్ మార్నింగ్ గ్రీన్ వుడ్ పాఠశాలల్లో కరస్పాండెంట్ ఎంఎం శశి, శ్రీనివాస్ రెడ్డిలు తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ కోదం దరాం జయంతి సందర్భంగా విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రొఫెసర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.

ప్రభుత్వ పాఠశాలలో వ్యాసరచన పోటీలు

తంగళ్ళపల్లి, నేటిధాత్రి:
తంగళ్ళపల్లి మండలం మండపల్లి గ్రామంలో ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమంలో స్వచ్ఛతనం. పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో వ్యాసరచన పోటీలను కండక్ట్ చేసిన జిల్లా ఫిషరీస్ ప్రధాన కార్యదర్శి చెన్నమనేని. ప్రశాంత్ అనంతరం వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు జామెంట్రీ బాక్స్‌లను అందజేశారు ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అమరుల త్యాగాలను నేటి యువత కొనసాగించాలి

చిట్యాల, నేటిధాత్రి :
తెలంగాణ రాష్ట్ర సృష్టికర్త కొత్తపెల్లి జయశంకర్ జయంతి మరియు ప్రత్యేక తెలంగాణ సాధనే ధ్యేయంగా ఉద్యమాలు నడిపిన గద్దర్ మొదటి వర్ధంతి వేడుకలు నిర్వహించడం జరిగింది వీరు అమరులైనందున వీరి ఆశయాలను కొనసాగించుటకు నేటి యువత ముందుకు రావాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య యువతను కోరారు మంగళవారం రోజున జయశంకర్ జిల్లా చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు సరి గొమ్ముల రాజేందర్ అధ్యక్షతన ఈ వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర ప్రచార కార్యదర్శిపుల్ల మల్లయ్య సిపిఐ ఎమ్మెల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్‌లు మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగంలోని మూడవ ఆర్టికల్ ద్వారా జయశంకర్ సార్ తెలంగాణ రాష్ట్రం కొరకు పునాది అయినాడు మరియు తెలంగాణ రాష్ట్రమే సాధనంగా తన ఆటపాటలతో గద్దర్ ఉద్యమాలు నడిపి తెలంగాణ రాష్ట్రం సాధించుటకు కారకులైనారు వీరి ఆశయాలను కొనసాగించాలని అన్నారు వీరు తెలంగాణ రాష్ట్రానికి చేసిన సేవలు మరువలేవని తెలిపారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా సాంస్కృతిక కార్యదర్శి జన్నే యుగంధర్ జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్ మండల నాయకులు పాము కుంట్ల చందరు కట్కూరి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి

జమ్మికుంట, నేటిధాత్రి :
రెండు పడక గదుల ఇళ్లను వెంటనే అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం రోజున సిపిఎం జమ్మికుంట మండల కమిటీ ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సందర్శించి ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇచ్చేందుకు నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం2015–16లో 533 ఇండ్లను మంజూరు చేయగా టెండర్లు పిలిచి అగ్రిమెంట్ చేశారని గుర్తు చేశారు. 2017లో ఆలాంటి మంత్రి ఈటల రాజేందర్ శంకుస్థాపన చేశారన్నారు. 7 సంవత్సరాలు పూర్తి అయిన అర్హులైన పేదలకు రెండు పడక గదుల ఇండ్లు అందరి ద్రాక్ష గానే ఉన్నాయన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం 169 బేస్మెంట్ లెవెల్ 100 లెంటల్ మరియు రూప్ లెవెల్, 112 ప్లాస్టింగ్ పూర్తయినట్టు, 152 ఇండ్లు నివాసానికి యోగ్యంగా అన్ని విధాలా పూర్తయినట్లు అధికారులు చెబుతున్నారన్నారు. అసంపూర్తిగా ఉన్న ఇండ్లను త్వరిత గతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు అనేకసార్లు దరఖాస్తులు ఆహ్వానించారని, ఈ మేరకు అరులైన పేదలు దరఖాస్తులు సైతం చేశారని, ఇండ్లు కేటాయించడంలో అధికారులు, ప్రభుత్వాలు పూర్తి నిర్లక్ష్య పూరితంగా వ్యవహరిస్తున్నాయన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయకపోవడం మూలంగా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయని, గొర్రెలు, మేకల,పశువుల పాకలుగా మారిపోయాయ అన్నారు. మందుబాబులకు అడ్డాగా మారాయన్నారు. విలువైన సామాగ్రి ఉన్నప్పటికీ కాపలా లేకపోవడం శోచనీయమన్నారు. పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారుపట్టణంలోని వివిధ వార్డులలో సర్వే నిర్వహించి, అర్హులైన లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇళ్లను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. నిర్లక్ష్యంగా, వ్యవహరిస్తున్న స్థానిక ప్రజాప్రతినిధులు అధికార యంత్రాంగం ఇప్పటికైనా కళ్లు తెరిచి పేదలందరికీ ఇండ్లు ఇప్పించాలని డిమాండ్ చేశారు. లబ్ధిదారులు ఐక్యంగా ఉండి పోరాడితేనే రెండు పడక గదుల ఇళ్లను పంపిణీ చేస్తారని ,ఆదిశగా పట్టణంలోని లబ్ధిదారులు అందరూ ఐక్య ఉద్యమాలు నిర్వహించి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించని కేటాయించని ఎడల అర్హులైన పేదలందరితో ఇండ్లు ఆక్రమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం అశోక్, నాయకులు కొప్పుల శంకర్, బాసిర సంపత్ రావు,దండిగారి సతీష్, కన్నం సదానందం, ఐలోని సంజీవరెడ్డి, రావుల ఓదెలు, హరీష్ , బాలు తదితరులు పాల్గొన్నారు.

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల (గండ్రపల్లి), ధర్మారం గ్రామంలో వైద్య శిబిరం

జమ్మికుంట, నేటిధాత్రి :
జమ్మికుంట మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వావిలాల పరిధిలోని గండ్రపల్లి గ్రామములోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సిల్ జూనియర్ కళాశాల మరియు ధర్మారం గ్రామములో డాక్టర్ విజయకుమార్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్స్ నిర్వహిచడం జరిగినది. జూనియర్ కళాశాలలో 480 మంది స్టూడెంట్స్ కి పరీక్షలు చేసి 53 మంది స్టూడెంట్స్‌కి మందులు పంపిణి చేయడం జరిగినది. ధర్మారం గ్రామములో 37 మందికి పరీక్షలు చేసి మందులు పంపించేయడం జరిగినది. ఇద్దరు జ్వరం వున్నవారికి రక్తపుతాలు సేకరించడం జరిగింది. డాక్టర్ విజయకుమార్ మరియు హెల్త్ ఎడ్యుకేటరు ఎ మోహన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు డెంగీ, మలేరియా, పైలేరియా మొదలగు దోమల ద్వారా వచ్చే వ్యాధుల గురించి, కలుషిత నీటి ద్వారా వచ్చే డై హెరియా, జాండిస్, టైఫాయిడ్ మొదలగు వ్యాధుల లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రతలను క్లుప్తంగా వివరించి, అవగహన ప్రజలకు మరియు స్టూడెంట్స్ కి కల్పించిన్నారు. వ్యక్తి గత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత గురించి మరియు చేతుల పరిశుభ్రత, రక్త హీనత గురించి స్టూడెంట్స్ కి వివరించి చెప్పినారు.
కాచి చల్లార్చిన నీటి ని త్రాగాలని సూచించారు. స్వచ్ఛదనం –పచ్చదనం కార్యక్రమంలో భాగంగా డ్రై డే కార్యక్రమం, మొక్కలు నాటడం కార్యక్రమం ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో డాక్టర్ విజయకుమార్, హెల్త్ ఎడ్యుకేటరు మోహన్ రెడ్డి, సూపెర్వైసోర్స్ సదానందం, కుసుమకుమారి, ప్రిన్సిపాల్ ఇందిరమణి, స్పెషల్ ఆఫీసర్ రమేష్, కార్యదర్శి రాము, మణెమ్మ, కవిత %ఖఅఎ% లు, దీపిక, సంపూర్ణ, పుష్ప లత ఆశాలు మరియు స్టూడెంట్స్ మొదలగు వారు పాల్గొన్నారు

మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల నిరసన

తంగళ్ళపల్లి, నేటిధాత్రి:
తంగళ్ళపల్లి మండలం మండేపల్లి మోడల్ స్కూల్‌లో జిల్లా మోడల్ స్కూల్ లో మొత్తం ఉపాధ్యాయులకు ఈరోజు వరకు కూడా జూన్ మరియు జూలై 24 అంద లేదని గత 11 సంవత్సరాల నుండి ఒకే పాఠశాలలో ట్రాన్స్ఫర్ లేక పనిచేయడం జరుగుతుంది కాబట్టి వెంటనే ట్రాన్స్ఫర్ చేయాలని 010 ద్వారా వేదాలు మందులు చేయాలని పాఠశాలలో భోజన విరామం సమయంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది ప్రభుత్వం తమను గుర్తించి వెంటనే మాకు రావాల్సిన జీతభత్యాలు అలాగే జీరో వన్ జీరో పద్దు ద్వారా విధాన చెల్లించి మాకు సంబంధించి ట్రాన్స్ఫర్లు చేయాలని ఈ సందర్భంగా తెలియజేస్తూ ప్రభుత్వానికి విన్నవించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు.

స్వచ్ఛధనం – పచ్చదనం కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

వరంగల్ జిల్లా, నేటిధాత్రి :
స్వచ్ఛతనం – పచ్చదనం ఐదు రోజుల కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద. ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా గ్రామంలోని వాటర్ ట్యాంక్ క్లీనింగ్ ప్రదేశాన్ని పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్య శారదా మాట్లాడుతూ.. మానవ మనుగడ ప్రశాంతంగా కొనసాగాలంటే పర్యావరణం ముఖ్యమని, పరిసరాల పరిశుభ్రత తో పాటు వ్యక్తిగత పరిశుభ్రత కూడా ముఖ్యమని అన్నారు. ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా గ్రామంలోని రహదారుల మీద వర్షం నీరు నిలవకుండా శుభ్రం చేయాలి, సైడ్ కాలువలు కూడా శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లాలని అధికారులకు సూచించారు. మొక్కలను నాటి పెంచడం వలన కలిగే లాభాలను పాఠశాల విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా పరిషత్ సీఈవో, ఇంచార్జ్ డిపిఓ రామ్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఈ ఈ, వర్ధన్నపేట తహసిల్దార్ విజయసాగర్, వర్ధన్నపేట ఎంపీడీవో వెంకట రమణ, ఎంపీ ఓ ధనలక్ష్మి, ఇల్లంద గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ కార్యదర్శి రామారావు, అంగన్వాడీ టీచర్లు, మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

భీమా చెక్కు అందజేత

గొల్లపల్లి, నేటిధాత్రి:
జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన చెవుల మద్ది లక్ష్మి రాజం కేడీసీసీ బ్యాంకులో పొదుపు ఖాతా తెరిచారు. అట్టి ఖాతా ద్వారా ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన ప్రీమియం చెల్లించి నామినీ గా ఆయన భార్య అయిన లక్ష్మినీ నమోదు చేశాడు. గత సంవత్సరం అనారోగ్యంతో లక్ష్మీ రాజం మృతి చెందగా లక్ష్మికి రెండు లక్షల భీమా చెక్కును కెడిసిసి బ్యాంక్ మేనేజర్ మల్లేశం, ఫీల్డ్ ఆఫీసర్ సంతోష్ అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడు తూ ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన అనేది ఏదైనా కారణం వల్ల ఖాతాదారుడు మరణిస్తే వారి కుటుంబానికి జీవిత భీమ రక్షణను అందించే పథకం, 18 నుండి 50 సంవత్సరాల వయస్సు ఉన్న వ్యక్తులందరూ ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన లో చేరడానికి అర్హులని అన్నారు. ఖాతా ఉన్న ప్రతి ఒక్క ఖాతాదారుడు ఇట్టి భీమా ను వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో మేనేజర్ మల్లేశం, ఫీల్డ్ ఆఫీసర్ సంతోష్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో ఘనంగా ఆచార్య 90వ జయంతి వేడుకలు

గణపురం, నేటిధాత్రి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రంలోని తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనే ఉచ్ఛ్వాస నిష్ణ నిచ్ఛవాసలుగా జీవిత పర్యాంతం గడిపిన తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 1952 నుండి పోరాటం మొదలు పెట్టిన యోధులు మన ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 90వ జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలవేసి గణపురం గ్రంథాల యంలో గ్రంథాల సంస్థ సిబ్బంది ఆదిముల మురళి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరి గింది ఈ కార్యక్రమంలో ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధన కోసం ఉద్యమంలో పాల్గొన్న నాయకులు రత్నం రవి గణపురం మండలం అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ రమేష్ పాల్గొన్నారు.

పడకేసిన 'పారిశుధ్యం'

ప్రత్యేక అధికారుల పాలనలో పడకేసిన పారిశుధ్యం

వేములవాడ (రూరల్), నేటిధాత్రి :
వేములవాడ రూరల్ మండల కేంద్రంలో ని బలారాజు పల్లి గ్రామంలో చెత్తాచెదారంతో మురికి కాలువలు దుర్గంధం వేద జల్లుతుంది విధుల గుండా అపారిశుధ్యం నెలకొంది. దీంతో, వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని గ్రామస్తులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. గత కొన్ని రోజులుగా కురిసిన వానల వల్ల తీవ్రమైన దుర్వాసన వస్తుంది. గ్రామా ల్లో అసలే అంతంత మాత్రంగా ఉన్న పారిశుధ్యం వర్షాలకు మరింత దిగజారింది. డ్రైనేజీలు లేవు. దీంతో వర్షపు నీరు రోడ్లపైకి వచ్చి వీధులు దుర్వాసన వెదజల్లుతున్నాయి. మిరికి కాలువలో మురుగునీరు నిలిచి మడుగులను తలపిస్తున్నాయి. మరోపక్క ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం నిండిపోయింది. వీటన్నిటి వల్ల దోమలు పెరిగిపోయి సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్నాయి. పరిస్థితి ఇలా ఉంటే సీజనల్ వ్యాధులు ఇప్పటికె పలు గ్రామాల్లో డెంగీ విజ్రంభిస్తున్న నియంత్రణకు పంచాయతీల్లో చేస్తున్న పనులు శూన్యమనే చెప్పాలి. దోమల నివారణ కోసం బ్లీచింగ్ చల్లడం, ఫాగింగ్ వంటివి కూడా చేయడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. మేజర్ పంచాయతీల్లో సైతం ఇదే పరిస్థితి ఉంది. ఇప్పటికైనా అధికారులు గ్రామీణ ప్రాంతాలపై దృష్టి సారిస్తే సీజనల్ వ్యాధులు, విష జ్వరాలను తరిమికొట్టవచ్చు ఇప్పటికైనా మురుకు కాలువలను తిపించి బ్లీచింగ్ పౌడర్ చల్లి గ్రమస్థులు రోగాల

బారిన పడకుండా చూడాలని పలువురు గ్రామస్థులు కోరుతున్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను కల్పించాల్సిందే

బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్

భూపాలపల్లి జిల్లా, నేటిధాత్రి :
కామారెడ్డి డిక్లరేషన్ లో కాంగ్రెస్ అగ్రనే త రాహుల్ గాంధీ..నాటి పీసీసీ..నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌లో భాగంగా బీసీల కులగ ణన చేపట్టి..కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన విధంగా 42 శాతం రిజర్వేషన్లను అమ లు చేసి తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాల పల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈనెల 7న అమృత్ సర్‌లో జరిగే ఓబీసీ జాతీయ మహాసభలకు బయలుదేరిన ఆయన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపు మేరకు మంగళవారం బీసీ సంక్షేమ సంఘం ముఖ్య నాయకులతో కలిసి ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా మహేందర్ గౌడ్ మాట్లాడారు. కాంగ్రెస్ అభ్యనేత రాహుల్ గాంధీ ఎన్నికలలో బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం..బీసీలంతా ఏకమై..

గంపగుత్తగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రాష్ట్రంలో అధికారంలోకి తీసుకొచ్చామని, అదేవిధంగా జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో కేంద్రంలోని బిజెపికి (మ్యాజిక్ ఫిగర్) తగిన మెజార్టీ రాకుండా చేసి గుణపాఠం చెప్పామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఎన్నికలలో మాట ఇచ్చిన ప్రకారం కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో బీసీ కులగణన చేపట్టి..త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించి..ఎన్నికలకు పోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వెంటనే చట్టసభలలో బీసీల జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లను కల్పించే బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టి..బీసీ బిల్లును ఆమోదించి.. బీసీలు విద్యా, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక రంగాలలో అభివృద్ధి చెందేలా ప్రధానమంత్రి మోడీ చొరవ చూపాలని, లేకుంటే రానున్న రోజుల్లో బీసీలమంతా ఏకమై భారతీయ జనతా పార్టీని భూస్థాపితం చేస్తామని మహేందర్ గౌడ్ హెచ్చరించారు.

ఘనంగా గద్దర్ ప్రథమ వర్ధంతి సభ

ములుగు (టౌన్), నేటిధాత్రి:
కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు గోల్కొండ బుచ్చన్న అధ్యక్షతన జరిగిన గద్దర్ మొదటి వర్ధంతి సభ జిల్లా కేంద్రంలోని డిఎల్ఆర్ గార్డెన్లో విజయవంతంగా జరిగింది. అనంతరం ప్రధాన వక్తలుగా బాదం ప్రవీణ్, ముంజల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ ప్రజా యుద్ధ నౌక గద్దర్ సాయుధ పోరాటంలో పనిచేసి తన ఒంటిలో తూటాలు ఉన్నా కూడా ప్రజాక్షేత్రంలోనే ఉండి ప్రజాస్వామ్యబద్ధంగా రాజ్యాంగం ప్రకారం ప్రజలను చైతన్య పరుస్తూ గ్రామ గ్రామాన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కాలుకు గజ్జగట్టి గోసి గొంగడేసి ప్రజలను చైతన్య పరిచి తెలంగా ణ రాష్ట్ర ఏర్పాటులో ప్రముఖ పాత్ర పోషించినారు. 1949 లో జన్మించిన విఠల్రావు అలియాస్ గద్దర్ చిన్నతనంలో హాస్టల్లోనే చదువుకొని భూస్వామ్య బూర్జువా పెట్టుబడిదా రులకు వ్యతిరేకంగా పోరాటం చేసి దున్నే వాడికి భూమి కావాలని ఉద్యమం నిర్వహించిన చరిత్ర గద్దర్ కున్నది. ప్రపంచంలోనే గుర్తింపు పొందిన కవి కళాకారుడు జననాట్యమండలిలో పనిచేసి చివరి రక్తం ప్రజల కోసం ధారబోసి వీర మరణం పొందిన మహోన్నత మైన వ్యక్తి గద్దర్ అని వారన్నారు.
సభాధ్యక్షులు గోల్కొండ బుచ్చన్న మాట్లాడుతూ గద్దర్ జీవిత చరిత్రను పాఠ్యాంశంలో చేర్పించాలని, ములుగు కేంద్రంలో మరియు హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై గద్దర్ విగ్రహం ఏర్పాటు చేయాలని, అలాగే ప్రభుత్వం అధికారికంగా గద్దర్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ సభలో అతిథుల సమక్షంలో సీనియర్ కళాకారులు డా" పోరిక సామ్యూల్ నాయక్, ములుగు గద్దర్ పోలేపాక యాకయ్య లను సన్మానించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు...ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగ. మాజీ సర్పంచ్ గుగ్గిళ్ళ సాగర్. తెలంగాణ బీసీ సంక్షేమ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గట్ల రాజయ్య. ఎమ్మార్పీ సీనియర్ నాయకులు జన్ను రవి మాదిగ. జర్నలిస్టుల సంఘం రాష్ట్ర నాయకులు సుంచు రవి. సీనియర్ కళాకారులు డాక్టర్ సామ్యల్ నాయక్. హ్యూమన్ రైట్స్ ఫోరం స్టేట్ జాయింట్ సెక్రెటరీ, టీ న్యూస్ పోలోజు రామ్మూర్తి. కళాకారుడు వెంకట్ రామ్ నాయక్. మహిళా సంఘం నాయకులు ఝాన్సీ మరియు మున్ని ఆత్మ కమిటీ చైర్మన్ దుర్గం రమణన్న. పిఎసిఎస్ డైరెక్టర్‌హా బైకని సాగర్. %వీూజ%ల ఫోరం నాయకులు పోరిక విజయ్ కుమార్. కళాకారులు రాగుల శంకర్, మోతే రమేష్, ఉపేందర్ బత్తుల, చుంచు రాజేందర్, గద్దల రాజేందర్ ఇనుముల మల్లయ్య గుండ మీద వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు

రామకృష్ణాపూర్, నేటిధాత్రి:
తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం మున్సిపాలి టీ చైర్పర్సన్ జంగం కళ అధ్యక్షతన అ త్యవసర కౌన్సిల్ సమావేశం నిర్వహిం చడం జరిగిందని మున్సిపాలిటీ కమిష నర్ మురళీకృష్ణ తెలిపారు. సమావేశం లో 13 అంశాలతో కూడిన ఎజెండాల ను, 3 టేబుల్ ఎజెండాలను ప్రవేశపెట్ట గా కౌన్సిల్ సభ్యులందరూ 16 అంశాల ను ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగి ందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడు తున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్ర మానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రత్యేక అధికారిగా పురపాలక పరిపాల

న శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీపాద రామేశ్వర్ ను రాష్ట్ర ప్రభుత్వం నియమించగా మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని ఆర్పీలు,వార్డు అధికారులు, మున్సిపాలిటీ కార్యాలయ సిబ్బంది తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయాలని, విధుల పట్ల ఎవరు అలసత్వం వహించకూడదని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఐదవ వార్డు అమరవాది ప్రభుత్వ పాఠశాల వద్ద నీటి ట్యాంకును పరిశీలించారు. వెంటనే పట్టణంలోని అన్ని నీటి ట్యాంకులను శుభ్రపరచి మంచినీటిని ప్రజలకు అందించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమాలలో వైస్ చైర్మన్ విద్యాసాగర్ రెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, కార్యాలయ సిబ్బంది, ఆర్పీలు పాల్గొన్నారు.

తులం బంగారంతో కలిపి కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేయాలి

- కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలలో భాగంగా చెప్పిన మాటే
- హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి డిమాండ్

హుజురాబాద్, నేటిధాత్రి :
హుజరాబాద్ ఎంపీడీవో కార్యాలయం లో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కు లు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పంపిణీ చేయడం జరిగింది చెక్కు ల పంపిణీ అనంతరం ఆయన మాట్లా డుతూ కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉ న్నప్పుడే పేద కుటుంబాల పెళ్లిళ్ల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ అని చాలామంది జీవితాల్లో ఆసరా అయిం దని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నిక ల హామీల్లో భాగంగా కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పేరిట లక్ష రూపాయ లతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పినప్పటికీ ప్రభుత్వం వచ్చి ఆరు నెలలు కావస్తున్న ఇప్పటివరకు అ

తులం బంగారం ఊసైన లేదని ఎద్దేవా చేశారు కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం తులం బంగారం ఎప్పుడు పంపిణీ చేస్తుందని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో హుజరాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందే రాధిక శ్రీనివాస్ మరియు పలువురు కౌన్సిలర్లు హుజురాబాద్ సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండల్రెడ్డి తాసిల్దార్ కనకయ్య ఎంపీడీవో సునీత మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య వివిధ శాఖల అధికారులు నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు

గొల్లపల్లి, నేటిధాత్రి:
తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండల కేంద్రంలో ఎంపీడీవో రామ్ రెడ్డి మండల నాయ కులతో కలిసి ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు నిర్వహించారు. మం డల పరిషత్ కార్యాలయంలో మంగళ వారం రోజున ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఎంపీడీవో రామ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్ని అంకితం చేసి రాష్ట్ర సాధనకు మార్గం సుగమం చేసిన మహనీయుడు

జయశంకర్ అని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జీవితం అందరికీ స్ఫూర్తి దాయకం అని ఆయన ఆశయాలను కొనసాగించడమే ప్రజలు ఆయనకు ఇచ్చే ఘన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామ్ రెడ్డి, సూపరిం డెంట్ రవీందర్ రావు, ఏ ఈ ప్రభాకర్, జూనియర్ అసిస్టెంట్ అనిల్, టైపిస్ట్ అనిల్ ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ సునీల్ ,గంగాధర్ కంప్యూటర్ ఆపరేటర్స్ శ్రీను, అజయ్, రాజు, అరుణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పౌష్టికంగా ఎదగాలి

నల్లబెల్లి, నేటిధాత్రి:
మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రాబిన్ హుడ్ ఆర్మీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు పండ్లు, బిస్కెట్ల పంపిణీ కార్యక్రమం సభ్యుడు అనుముల నితీష్ చేపట్టాడు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు వారానికి రెండు రోజులు పౌష్టికాహారం సంవత్సర కాలం పాటు అందించే దిశగా సంస్థ కృషి చేస్తుందని అలాగే దాతల సహకారంతో పలు పాఠశా లను అభివృద్ధి చేయడానికి తమ వంతు సాయం చేస్తామని విద్యార్థులకు కావలసిన స్టేషనరీ అందిస్తామని ఆయన అన్నారు కార్యక్రమంలో ఉడత రాజు, రమేష్, గోపి, రాజేష్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల పరిశుభ్రతకు నిధులు మంజూరు

హైదరాబాద్, నేటిధాత్రి :
తెలంగాణ ప్రభుత్వ స్కూళ్లలో పరిశుభ్రత లేక ఇబ్బంది పడుతున్న విద్యార్థులకు ప్రభుత్వం దీనికోసం నిధులు మంజూరు చేసింది. పాఠశాలల్లో పరిశుభ్రత కోసం నిధులు విడుదల చేయడంతో 30మంది లోపు విద్యార్థులున్న స్కూళ్లకు రూ.3వేలు, 31-100 .6 వేలు, 101-250 ఉంటే రూ.8వేలు, 251-500 మంది ఉ ంటే రూ.12 వేలు, 501-750 మంది ఉంటే 15 వేలు, 750 మంది కంటే ఎక్కువ ఉన్న స్కూళ్లకు రూ.20వేల చొప్పున 10 నెలల నిధులు ఒకేసారి రిలీజ్ చేసింది..

ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

- తల్లిపాలు పిల్లలకు ఇవ్వడం వలన తల్లికి కలిగే లాభాలు రొమ్ము క్యాన్సర్ నివారించవచ్చు.
- మండల ప్రత్యేక అధికారి సాయిబాబా

గొల్లపల్లి, నేటిధాత్రి :
మండలస్థాయిలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా మంగళవారం నిర్వహించిన్నా రు. జగిత్యాల జిల్లాలోని మండల పరిధి లోని ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా మండల ప్రత్యేక అధికారి సాయిబాబా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వా డీ సూపర్వేజర్ .మమత. జ్యోతి మాట్లా డుతూ. మండల స్థాయిలో అంతరాల ను తొలగించి తల్లిపాల సంస్కృతిని ప్రోత్సహించడం ఏడు నెలల నుండి తొమ్మిది నెలల గర్భిణీ స్త్రీ వరకు ముర్రు పాల ప్రాముఖ్యత గంటలోపు తల్లిపాలు పట్టించవలెనని అన్నారు.తల్లి పాలు వ్యాధినిరోధక శక్తి ఎక్కువగా ఉంటుంద ని పాలు దేవుడిచ్చిన వరమని ఆపాలు అమృతంతో సమానంఉ టాయని చెప్పారు. లాక్టోసను తీయని పదార్థము ఉంటుందని మొదట వచ్చే పాలు లేత పసుపు రంగులు చిక్కగా ఉంటాయని ఒక టీకా లాగా పని చేస్తుందని గర్భిణీ స్త్రీలకు వారి కుటుంబ సభ్యులకు తల్లి పాలు గుర్చి అవగాహన కల్పించారు.

ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వవలెనని తల్లిపాలలు నీటి శాతం ఎక్కువగా ఉ ంటుందని కాబట్టి వేరే ఆహార పదార్థాలు ఏమి ఇవ్వరాదని ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలను కొనసాగించవలెనని తల్లిపాలు ఇవ్వడం వలన బిడ్డకు శ్వాసకోశ వ్యాధులు నిమోనియా, డయేరియా శిశు మరణాలు జరగకుండా కాపాడుతాయని తల్లిపాలు ఇవ్వడం వలన తల్లికి కలిగే లాభాలు రొమ్ము క్యాన్సర్ నుండి నివారించవచ్చునని అండాశైవ క్యాన్సర్ను నివారించవచ్చునని బిడ్డకు బిడ్డకు ఎడమ ఉంటుందని ఆరు నెలల దాచిన పిల్లలకు తల్లిపాలతో పాటు అనుబంధాహారము రోజు ఆహారంలో ఆకుకూరలు కూరగాయలు ఎగ్గు పెట్టవలెనని సూచించారు. రెండు సంవత్సరాల వరకు అనుబంధాహారంతో పాటు తల్లిపాలు కొనసాగించవలెనని తల్లులకుఅవగాహన కలిగించడమైనది.ఆరునెలల దాటిన పిల్లలకు అన్న ప్రసన్న కార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సాయి బాబ డిస్ట్రిక్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ మెడికల్ ఆఫీసర్ నరేష్ అంగన్వాడి సూపర్వైజర్స్ మమత .జ్యోతి ఏఎన్ఎం రజిత అంగన్వాడి టీచర్స్ ఉమారాణి .సరోజన. అనంతల క్ష్మి. హరిప్రియ .విజయ. జమున. ఇబ్రహీంనగర్ రమాదేవి .ప్రణీత శ్యామలత .రాధ తదితరులు పాల్గొన్నారు.

పందెం కోళ్లను వేలం వేసిన పోలీసులు

పెద్దపల్లి జిల్లా, నేటిధాత్రి :
పందెం రాయుళ్లు కోడిపుంజులను పందేలకు సిద్ధం చేసి కోడి పందేలు నిర్వహిస్తున్నప్పుడు పోలీసులు దాడులు చేసి నిర్వాహకులను అరెస్టు చేశారు.. ఈ సందర్భంగా అక్కడ పందెంలో ఉంచిన రెండు కోళ్లను స్వాధీనం చేసుకు న్నారు పోలీసులు. ఈ కేసులో నిందితులను కోర్టులో హాజరు పరిచారు పోలీసులు. అయితే కేసును విచారించి నిందితులకు జరిమానా వేసిన జడ్జి పందెం కోళ్లను వేలం వేయాలని తీర్పు ఇచ్చారు. దీంతో పోలీసులు ఈరోజు వేలం వేశారు. ఇదినిజమండి బాబు.. పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ లో మంథని కోర్టు ఆదేశాల తో కోళ్లను ఠాణాకు తీసుకొచ్చిన పోలీసులు వాటి కోసం ప్రత్యేక బోను ఏర్పాటు చేశారు. నిత్యం దాణా, నీటిని అందించారు. కోర్టు ఆదేశాలతో పందెం కోళ్లను కమాన్‌పూర్ పోలీస్ స్టేషన్లో మంగళవారం వేలం పాట నిర్వహించారు పోలీసులు.. ఈ వేలంపాటలో అత్యధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. మొదటి పందెం కోడి 2 కిలోల 980 గ్రాముల బరువు ఉండగా... దాన్ని 4 వేల రూపాయలకు వేలంలో దక్కించుకున్నారు కమాన్‌పూర్‌కు చెందిన పురాణం సారయ్య. రెండో కోడి 2 కిలోల 410 గ్రాములు ఉండగా దాన్ని 2 వేల 500 రూపాయలకు కమాన్‌పూర్‌కు చెందిన బోనాల సత్తయ్య వేలంలో దక్కించుకున్నాడు. పందెం కోడి టేస్టీగా ఉంటుం దని అందుకే వేలంలో కమాన్‌పూర్ గ్రామస్తులు దక్కించుకు న్నారనుకుంటే పొరపాటే.. వేలంలో దక్కించుకున్న కోళ్లను బ్రీడ్ కోసం..తమ ఫామ్‌లో పెంచుతామంటున్నారు వేలంలో దక్కించుకున్న ఆ ఇద్దరు కమాన్‌పూర్ గ్రామస్తులు.

జయశంకర్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం

కాటారం, నేటిధాత్రి :
కాటారం మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన బాలుర గురుకుల కళాశాలలో జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ హరిగొప్పుల రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్ని అంకితం చేసి రాష్ట్ర సాధనకు మార్గం సుగమం చేసిన మహనీయుడు జయశంకర్ ని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం అని ఆయన ఆశయాలను కొనసాగించడమే ప్రజలు ఆయనకు ఇచ్చే ఘన నివాళి అని పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్

ప్రిన్సిపల్ మాధవి జూనియర్ వైస్ ప్రిన్సిపల్ వెంకటయ్య డిప్యూటి వార్డెన్ శ్రీనివాస్. మరియు అధ్యాపక ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

మహనీయుల ఆశయాలతోనే ముందుకు సాగుదాం

పరకాల తహసీల్దార్ భాస్కర్

పరకాల, నేటిధాత్రి :
మహనీయుల ఆశయాలతోనే మనమం తా ముందుకు సాగుతామని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తుది శ్వాస వరకు పోరాడిన ప్రొఫెసర్ జయశంకర్ మన అందరికీ ఆదర్శమని పరకాల తహసి ల్దార్ ఏవి భాస్కర్ అన్నారు.మంగళ వారం తాసిల్దార్ కార్యాలయంలో జయ శంకర్ జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ భాస్కరన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి ఎన్నో త్యాగాలు చేశారని కొనియాడారు.బాబా

సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ ద్వారా జయ శంకర్ తెలంగాణ రాష్ట్రం కోసం కృషి చేశాడని అన్నారు. ఈ కార్యక్ర మంలో డిప్యూటీ తాసిల్దార్ ముప్పు కృష్ణ ఎన్నికల విభాగం డిప్యూటీ తాసిల్దార్ టి సూర్యప్రకాష్ రెవిన్యూ ఇన్స్పెక్టర్లు దామోదర్ అశోక్ రెడ్డి సీనియర్ సహాయకులు రాజేందర్ ధరణి ఆపరేటర్ రఘుపతి అర్జున్ మరియు తదితరులు పాల్గొన్నారు.

పట్టా భూములను పోరంబోకులుగా మార్చారు

- 50 సంవత్సరాలుగా పట్టాదారులుగా ఉన్న ఫలితం సున్నా,,,,
- సర్వే నెంబర్ను సర్వం అహం పట్టు చేశారు,,,
- అమ్ముకుందామంటే హక్కు లేదు,,,
- ప్రభుత్వము అధికారులు చర్యలు తీసుకొని పట్టాలు ఇవ్వండి,,,,,
- రామాయంపేట పట్టాదారు రైతుల ఆవేదన,,,

రామయంపేట (మెదక్), నేటిధాత్రి:
రామాయంపేట పట్టణానికి చెందిన 15 47 సర్వేనెంబర్ 277..16ఎకరాల భూమి కలిగిన భూస్వాములకు అప్పటి ప్రభుత్వం ఇందిరా గాంధీ హాయంలో సీలింగ్ పేదలకు భూముల పంపకం కార్యక్రమంలో భాగంగా ఈ సర్వే నెంబర్ భూమి నుండి భూస్వాములు ఎకరాలు178.38 ప్రభుత్వం సీలింగ్ కింద పంపించడం జరిగింది 98 ఎకరాలు గతంలో పట్టేదారు వద్ద కొనుగోలు చేసిన ఖరీదు దారులు భూములు పట్టాలు చేసుకుని 50 పైగా సంవత్సరాలుగా అప్పటినుండి ఇప్పటివరకు కబ్జాలోను కాస్ట్ చేస్తూ ఉంటున్నారు కానీ ఆ మధ్యలో 1547/1 పట్టా భూములు బైటు ట2 లో ఉన్న భూములు సీలింగ్ భూమిలేని పేదలకు లబ్ధిదారులుగా అప్పటి ఇంద్ర రా గాంధీ ప్రభుత్వం పంపకం చేయడం జరిగింది రామాయంపేట భూములపై టీపాణి లేకపోవడం దీనిని ఆసరుగాచేసుకొని కొందరు 15 47/1 తర్వాత ఉన్న కామన్ నెంబర్లను తొలగించి భూములను ఇదే నెంబర్ పై అనేక రిజిస్టర్ పట్టాలు చేసుకున్నారని రైతులు ఆరోపిస్తున్నారు దీనికి గతంలో తహసిల్ కార్యాలయం నుండే మార్పులు చేర్పులు పేరే భూములకు ఈ నెంబరు పై పట్టాలు చేశారని రైతుల ఆరోపిస్తున్నారు. ఎందుకంటే ఇప్పుడు 30 ఎకరాల పట్టాదారులు 50 సంవత్సరాల నుండి గా పట్టాగా ఉండి ప్రస్తుతం కొన్ని సంవత్సరాలుగాఆ తమ పట్టా భూములను కాస్తు చేసుకుని కబ్జాలా ఉంటున్న కళ్ళు తెరిచి చూసే వరకు 30 ఎకరాల భూమి పోరంబోకులు మారిపోవడం పట్టాదారులు లబ్బదివ్వమంటున్నారు ఎలా పట్టాలు తమకు తెలువకుండా మార్పు చెందాయో మాకు అర్థం కావడం లేదని వారు అంటున్నారు 30 ఎకరాలు కాకుండా ఇంకా కొన్ని ఎకరాలు కూడా పట్టాదారులకు తెలిస్తే అవి కూడా బట్టబయలు అవుతాయని సుమారుగా 40 ఎకరాలకు పైగా పట్టా భూములు పరాయి భూములుగా మారిపోయాయి అన్నారు 15 47 బై వన్ కామన్ నెంబర్లను కూడా తొలగించి దానిని వేరే భూములను ఈ నెంబర్ పై పట్టా చేశారని వారు ఆరోపిస్తున్నారు. తాసిల్దార్ గారు ఆర్డీవో కలెక్టర్ గారు కూడా దీనిపై స్పందించాలన్నారు పట్టా భూములు పోరంబోకు మారడం తమ జీవితాలు మసిపోతాయి అన్నారు ప్రస్తుతం తాము తమ పట్టా భూములపై బ్యాంకులకు వెళ్లి డబ్బులు తెచ్చుకునే పరిస్థితి లేదన్నారు శుభకార్యాలు చేసుకోవడానికి ఆసుపత్రి ఖర్చులకు కావలసిన డబ్బులకు భూమి నుండి కూడా పోరంబోకుగా మారడం విచిత్రంగా మారిందన్నారు ప్రభుత్వం అధికారులు వెంటనే ఈ పోరంబోకుగా మారిన భూముల పై ఏ భూముల పట్టాలు తీసుకున్నారు ఎవరు ఎలా జరిగింది ముఖ్యంగా తమకు తన పట్టాలు ఇప్పించి పోరంబోకు భూమిలో నుంచి విముక్తి కలిగించాలని వారు ప్రభుత్వాన్ని అధికారులను కోరుతున్నారు ధరణిని తొలగిస్తామన్న ప్రభుత్వం తొలగించాలని వాళ్ళు డిమాండ్ చేస్తున్నారు ధరణి వల్ల మోసగాళ్లకు అవకాశవాదులకు భూములు మార్పిడి చేసే అవకాశం దొరికిందని రైతులు ఆరోపిస్తున్నారు.

పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలి

ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు రాజయ్య మాదిగ

భూపాలపల్లి, నేటిధాత్రి:
ఎమ్మార్పీఎస్ టిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది అనంతరం మాట్లాడుతూ రాష్ట్రం సిద్దించినప్పుడు మొదట ఏర్పడ్డ భా. రా. స ప్రభుత్వం పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేస్తామని చెప్పి మోసం చేసింది.. మరి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినంక అయిన చేస్తుందని ఆశభావం వ్యక్తం చేసారు... కరోనా సమయంలో ప్రాణ త్యాగాలకు తెగించి చెత్త చెదారం ఏరి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి ప్రజలకు ఆరోగ్యాన్ని అందించిన చరిత్ర మన కళ్ల ముందు ఉన్నది.. మరి అంతటి సబ్బండ వర్గాల కోసం వారి ఆరోగ్యాల కోసం పాటుపడుతున్న పారిశుధ్య కార్మికుల్ని కచ్చితంగా పర్మినెంట్ చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు... అంతే కాకుండా వారు మాట్లాడుతూ. ...దళితులు మరియు వెనక బడిన తరగతులకి గతంలో కేటాయించబడిన అసైన్మెంట్(భూములు)కి సంబందించి ఆంధ్రప్రదేశ్ %ూూ% యాక్ట్ 1977 ప్రకారం ఎటువంటి క్రయావిక్రయాలు చేయొద్దని చేసిన చట్టం దళితులకు సంబందించినంత వరకు ఎటువంటి మేలు చేసేలా కనిపించడం లేదని రాజయ్య మాదిగ అభిప్రాయం వ్యక్తం చేశారు....మారిన తరానికి తగ్గట్లుగా కుటుంబంలో ఏదేని అత్యవసర సమస్య ఉంటే అట్టి భూమిని అవసరాలరీత్యా అమ్మడానికి ఎటువంటి ఆస్కారం లేదని ఒకవేళ అనధికారికంగా తీవ్రమైన పరిస్థితుల దృష్ట్యా మరొక దళితులకు అమ్ముకున్న ఎటువంటి రేటు లభించక అతి తక్కువ ధరతో భూములను అమ్ముకొని మరింత పేదరికంలో మగ్గిపోతున్నారు... కావున ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అసైన్మెంట్ భూమికి సంబంధించి అన్ని పట్టా భూములవలే పూర్తి స్థాయి డాకుమెంట్స్ తో చట్ట బద్ధంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టేలా మరియు అభ్యంతరం లేని క్రయవిక్రయాలకు ఒక కొత్త చట్టాన్ని తీసుకురావాలని ఆయన ప్రభుత్వాలను డిమాండ్ చేసారు.. తద్వారా అట్టిభూములకు కూడా అధిక ధరలు వచ్చి ఆర్థికంగా దళితులకు న్యాయం జరుగుతుందని రాజయ్య మాదిగ ఆశాభావం వ్యక్తం చేశారు..మారుతున్న కాలానికి అనుగుణంగా అసైన్మెంట్ భూమికి కొత్త చట్టాన్ని రూపొందించడం వల్ల అనాదిగా పేదరికంలో మగ్గిపోతున్న దళిత ప్రజానీకానికి కొంతైనా న్యాయం చేసినట్లు అవుతుందని తెలియజేశారు... యుద్ధ ప్రాతిపదికన ఈ అంశంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమాలోచన చేసి ఒక కొత్త అసైన్మెంట్ చట్టాన్ని రూపొందించాలని రాజయ్య మాదిగ డిమాండ్ చేశారు...లేని పక్షంలో పెద్ద ఎత్తున కూడి వచ్చిన దళిత సంఘాలన్నింటినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహించి అసైన్మెంట్ భూములకు కొత్త చట్టం వచ్చేంతవరకు పోరాటాన్ని దశలవారీగా ఉధృతం చేస్తామని రాజయ్య మాదిగ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పెండెల దేవరాజ్ మాదిగ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేణుకుంట్ల మహేష్ మాదిగ జిల్లా కార్యదర్శి బచ్చల చిరంజీవి జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి శీలపాక నరేష్, ఘనపూర్ మండల అధ్యక్షులు ఈర్ల చిన్న తాటికొండ రాకేష్, చీమల ప్రవీణ్ దొమ్మటి ఓదెలు,, రేణుకుంట్ల శ్రవణ్ కుమార్ లు పాల్గొన్నారు..

మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేయుత

వీణవంక ,(కరీంనగర్ జిల్లా), నేటిధాత్రి:
వీణవంక మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఇటీవలఅనారోగ్యంతో మృతి చెందిన బొంగోని రాజయ్య కుటుంబాన్ని పరమర్శించి సానుభూతి తెలియజేసి వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వారి వెంట బిజెపి నాయకులు కారు పాకల శ్రీకాంత్, జాను అరవింద్ నాగర్జున రాపర్తి సాయి ,నరికుడు స్వామి తదితరులు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

బీఆర్ఎస్ నాయకులు చేతిరెడ్డి సందీప్ రెడ్డి

చేర్యాల నేటిధాత్రి:
వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత లేని ఎంతోమంది నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ఒక వరంలా మారిందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చేతిరెడ్డి సందీప్ రెడ్డి అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం కింద వర్తించని అనేక రోగాలకు సీఎం రిలీఫ్ ఫండ్, ఎల్ఓసి ద్వారా వైద్యం చేయించుకోవచ్చని, తెల్ల రేషన్ కార్డు లేదా ఫుడ్ సెక్యూరిటీ కార్డు ఉన్న పేదవారు సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు అన్నారు. అందులో భాగంగా చేర్యాల మున్సిపాలిటీకి చెందిన వెలగల సంపత్ కు సీఎం సహాయనిధి నుంచి రూ.52,500 మంజూరయ్యాయి. మంజూరైన చెక్కును మంగళవారం బీఆర్ఎస్ పార్టీ సినియర్ నాయకులు చేతిరెడ్డి సందీప్ రెడ్డి లబ్ధిదారునికి చెక్కును అందజేశారు. ఈ సంధర్భంగా సందీప్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎంఆర్ఎఫ్ పేదలకు వరమని పేర్కొన్నారు.అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసానిస్తోందని అన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారుడు రాష్ట్ర ప్రభుత్వానికి,సీఎం రేవంత్ రెడ్డికి, సందీప్ రెడ్డికి కృతజ్ఞతలు.

జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ కి వినతి పత్రం

నస్పూర్ (మంచిర్యాల), నేటిధాత్రి:
ఈరోజు మంచిర్యాల జిల్లా కేంద్రం లోని నస్పూర్ సింగరేణి గెస్ట్ హౌస్ లో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి,శాలివాహన పవర్ ప్లాంట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చెప్పి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, అదేవిధంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పాత మంచిర్యాలలో గల శాలివాహన పవర్ ప్లాంట్ మూసివేసి గత 20 నెలలు కావస్తున్న కార్మికులకు రావలసిన బెనిఫిట్స్ ఇవ్వకుండా యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తున్నారని మరియు పవర్ ప్లాంట్ నిర్మాణం కోసం దళితుల దగ్గర శాశ్వత ఉద్యోగాలు కల్పిస్తామని భూములు తీసుకొని ప్రస్తుతం ప్లాంట్ మూసివేసి దళిత కుటుంబాలను రోడ్డున పడేశారని ఆవేదన వ్యక్తం చేశారు, మరియు ఈ యొక్క కంపెనీలో పనిచేసిన దళిత బహుజన కార్మికులకు రావలసిన ప్లాంట్ క్లోజింగ్ బెనిఫిట్స్ ఇవ్వకుండా ఆర్థికంగా మరియు మానసికంగా చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలియజేశారు, మరియు ఆర్థిక ఇబ్బందుల వల్ల ఈ మధ్యకాలంలో ఆనారోగ్యాలకు గురై ముగ్గురు కార్మికులు మరణించడం జరిగింది అని గుర్తు చేశారు,పవర్ ప్లాంట్ యజమాని మల్కా కొమరయ్య పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి భూ నిర్వాసితులకు మరియు దళిత బహుజన కార్మికులకు న్యాయం చేయాలని కోరారు, జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు రాంచందర్ గారు వెంటనే స్పందించి తగిన న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ మజ్దూర్ సంఘం జిల్లా కార్యదర్శి మద్దూరి రాజు యాదవ్, కార్మిక సంఘం అధ్యక్షులు కుంటాల శంకర్, కార్యదర్శి నిమ్మరాజుల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు సగ్గుర్తి ఆనందరావు, గోమాస సతీష్, సిహెచ్ చందు, పెంట సత్యం, కాయితి శ్రీనివాస్, మేరుగు చందు,లు పాల్గొన్నారు

ఆంధ్ర మంత్రి టీ జీ భరత్ ని కలిసిన వైశ్యులు

వనపర్తి, నేటిధాత్రి:
ఆంధ్ర మంత్రి టీ జీ భరత్ జన్మదినోత్సవ వేడుకల సందర్భంగా ఆర్య వైశ్యులు మంత్రి ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు . మంత్రిని కలిసిన వారిలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి దాచ లక్ష్మీనారాయణ వనపర్తి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఆకుతోట దేవరాజ్ శ్రీశైలం మల్లికార్జున ఆర్యవైశ్య నిత్య అన్నదాన సత్రం చైర్మన్ మీడిదొడ్డి శ్యాంసుందర్ గుంత మల్లేష్ నాగ బందియాదగిరి తదితరులు ఉన్నారని దాచ లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు

తెలంగాణ తొలి ఉద్యమ కెరటం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

జైపూర్, నేటిధాత్రి:
మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలో ఎంపీడీవో గుర్రం సత్యనారాయణ, మండల నాయకులతో కలిసి ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం రోజున ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి అధికారులు, పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ ఒక బహుముఖ ప్రజ్ఞాశాలి అని, తెలంగాణ ఉద్యమానికి తొలి కెరటమై ఎగిసిపడ్డ వ్యక్తి అని, విద్యావేత్తగా,ఉద్యమ నేతగా, భావితరాలు బాగుపడాలని, తెలంగాణ యువతకి బంగారు భవిష్యత్తును కలిగించాలని, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం అహర్నిశలు కృషిచేసిన మహానేత అని కొనియాడారు. అలాగే కాంగ్రెస్ జిల్లా నాయకులు రిక్కుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ సాధన కోసం తొలి దశ నుండి మలిదశ ఉద్యమానికి సారథ్యం వహించి తన జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేసిన మహనీయుడు అని పేర్కొన్నారు.తెలంగాణ ఏర్పాటు వల్ల స్వయం సమృద్ధి సాధిస్తామని బలంగా నమ్మిన వ్యక్తిని తెలిపారు. మన వనరులను దోచుకు పోతున్న ఆంధ్ర పాలకుల స్వార్థాన్ని ఆ రోజుల్లో ఎండగట్టిన ఏకైక వ్యక్తని కొనియాడారు. తెలంగాణ ఏర్పడితే ప్రజాస్వామ్య సంస్కృతిని సాధించుకొని మన వనరులను మనమే అనుభవించవచ్చునని వివరించిన గొప్ప వ్యక్తిని గుర్తు చేశారు. ప్రత్యేక రాష్ట్రం కోసం మొట్టమొదటిగా ఉద్యమాన్ని మొదలుపెట్టిన వ్యక్తి ప్రపంచాన్ని గుర్తు ఉంటారని, ఆయన జీవిత కథను,పోరాట పటిమను, ఉన్నతమైన వ్యక్తిత్వాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకొని తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపేందుకు సైనికుల్లా, సారథ్యులుగా మారి ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను ఆచరణలో పెట్టి ఉజ్వల నవతెలంగాణను నిర్మించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ గౌడ్, ఎంఈఓ రాధాకృష్ణ మూర్తి, ఎంపీఓ శ్రీపతి బాపురావు, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే పాయం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నేటిధాత్రి:
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం బట్టుపల్లి రైతు వేదిక నందు ఏర్పాటుచేసిన కళ్యాణ్ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని 21 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేసిన పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని అన్నారు ఈ కార్యక్రమంలో కరకగూడెం తాసిల్దార్ నాగప్రసాద్ మండల స్పెషల్ అధికారి మైనింగ్ ఏడి రమేష్ ఇన్చార్జి ఎంపీడీవో దేవ వర ర కుమార్, డాక్టర్ కారం మధు ఏఈ నరేందర్ రెడ్డి చందా సంతోష్, కరక గూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యిద్ ఇక్బాల్ హుస్సేన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుటుంబాన్ని పరామర్శించిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

దూల్మిట్ట. నేటిధాత్రి:
దూల్మిట్ట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కోల సాయిలు గారి తండ్రి ఇటీవల మరణించిన సందర్భంగా నాడు అందుబాటులో లేని కారణంగా నేడు వారి సొంత గ్రామమైన తోర్నాల గ్రామానికి విచ్చేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, పరామర్శించారు. అనంతరం గ్రామ శాఖ అధ్యక్షులు తుషాలపురం బాలయ్య ఇంటి వద్ద కార్యకర్తల బాగోగులు,మరియు అక్కడికి వచ్చిన ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వంలో అందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని, ప్రజా పాలనలో ఎవరికి ఇబ్బంది లేకుండా చూసుకుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకటాచారి వైస్ చైర్మన్ కామెడీ జీవన్ రెడ్డి, జిల్లా నాయకులు జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి చేర్యాల పట్టణ అధ్యక్షులు మంచాల చిరంజీవి మరియు మద్దూరు మండల ప్రధాన కార్యదర్శి ఉట్ల శ్రీధర్ రెడ్డి, దూల్మిట్ట మండల ప్రధాన కార్యదర్శి గద్దల మహేందర్, బేక్కల్ దేవస్థాన కమిటీ చైర్మన్ చొప్పరి మల్లేశం, కొమురవెల్లి దేవస్థానం మాజీ డైరెక్టర్ పల్ల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు మంద శ్రీనివాస్, నాయకులు ముస్త్యాల మనోహర్, దాసరి శ్రీకాంత్, వివిధ గ్రామాల అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు భరోసానిచ్చిన ఎమ్మెల్యే రోహిత్ రావు

నిజాంపేట, నేటిదాత్రి:
ఇంటి యజమానిని కోల్పోయిన నందిగామ, కల్వకుంట గ్రామాలకు చెందిన బాధిత కుటుంబాలను మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మంగళవారం నాడు పరామర్శించారు.. ఈ మేరకు నిజాంపేట మండల పరిధిలోని నందిగామ గ్రామానికి చెందిన పాపయ్య గారి బాబు ఉపాధి కోసం కువైట్ దేశానికి వెళ్లారు. బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో గత కొన్ని నెలల క్రితం మృతి చెందిన విషయం తెలుసుకున్న రోహిత్ రావు వారి కుటుంబానికి 1,25,000/- రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించి భరోసా కల్పించారు. అలాగే గ్రామానికి చెందిన మరో రెండు బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ఎల్లవేళలా తోడు నీడలా ఉంటానన్నారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో "పచ్చదనం –స్వచ్ఛదనం" కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు గ్రామీణ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చౌదరి సుప్రభాతరావు, పంజా మహేందర్, నసీరుద్దీన్, అమర్సేనారెడ్డి, మారుతి, దేశెట్టి సిద్ధ రాములు, ఆకుల బాలయ్య,వెంకట్ గౌడ్, మహేందర్, కోమ్మట బాబు, తదితర కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

బంగ్లాదేశ్‌లో హెూటల్‌కు నిప్పు

ఢాకా, నేటిధాత్రి: బంగ్లాదేశ్‌లోని జెస్సోరిలో ఉన్న ఓ హెూటల్ పై జరిగిన దాడి భారీ అగ్నిప్రమాదానికి దారి తీసింది. దీంతో ఆ ప్రమాదంలో మృతిచెందిన వారి సంఖ్య 24కి చేరుకున్నది. జెస్సోరి ఫైర్ సర్వీస్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎంప మమున్ ఈ విషయాన్ని ధ్రుకవీరించారు. షాహిన్ చక్లదార్ అనే వ్యక్తి ఆ హెూటల్ ఓనర్. అవామీ లీగ్ పార్టీకి చెందిన జెస్సోరీ జిల్లా ప్రధాన కార్యదర్శి అతను. హెూటల్‌కు సాయంత్రం 4 గంటలకు నిప్పుపెట్టారు. దాన్ని రాత్రి 8 గంటలకు ఆర్పారు. అగ్ని ప్రమాదంలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. వారిని 20 ఏళ్ల చయ్యాన్, 19 ఏళ్ల సేజన్ హుస్సేన్‌గా గుర్తించారు. అగ్ని ప్రమాదంలో చిక్కుకుని అస్వస్థతకు గురైన సుమారు 150 మందిని జెస్సోరీ ఆస్పత్రిలో చేర్పించినట్లు రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ తెలిపారు. మాజీ ప్రధాని షేక్ హసీనా తన పదవికి రాజీనామా చేసి విదేశాలకు పారిపోయిన నేపథ్యంలో.. సోమవారం బంగ్లాదేశ్ లక్షలాది మంది వీధుల్లోకి వచ్చి సంబరాలు జరుపుకున్నారు. ఆ సమయంలో కొందరు వ్యక్తులు.. జెస్సోర్‌లోని చిత్తమోర్ ప్రాంతంలో ఉన్న జాబిర్ హెూటల్‌కు నిప్పుపెట్టారు. ఆ హెూటల్‌లో ఉన్న ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు.

ఘనంగా జయశంకర్ 90వ జయంతి వేడుకలు

గణపురం నేటిధాత్రి:
జయశంకర్ భూపాలపల్లి గణపురం మండలం చెల్పూర్ గ్రామంలో కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో సర్వీస్ బిల్డింగ లో చీఫ్ ఇంజనీర్ ముస్త్యాల సిద్ధయ్య ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 90వ జయంతి వేడుకను నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1934 ఆగస్టు 6 న వరంగల్ జిల్లా ఆత్మకూరు మండలం అక్కంపేటలో విశ్వబ్రాహ్మణ కులంలో ఆయన మహాలక్ష్మి, లక్ష్మీకాంత్‌రావు దంపతులకు జన్మించారు జయశంకర్ తల్లిదండ్రులకు రెండో సంతానం ఆయనకు ముగ్గురు అన్నదమ్ములు ముగ్గురు అక్కచెల్లెళ్లు ఉన్నారు కాగా ఆయన జీవితాన్ని పూర్తిగా తెలంగాణ ఉద్యమానికే అంకితం చేసి ఆజన్మ బ్రహ్మచారిగా మిగిలిపోయాడు తెలంగాణా ఉద్యమంలో 1969 తెలంగాణా ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు 1952 లో జయశంకర్ నాన్ ముల్కీ ఉద్యమంలో సాంబార్ ఇడ్లీ గోబ్యాక్ ఉద్యమంలో పాల్గొన్నాడు తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల విలీనాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థి నాయకుడిగా ఆయన 1954 లో ఫజల్ అలీ కమిషన్‌కు నివేదిక ఇచ్చాడు కే సీ ఆర్‌కు సలహాదారుగా మార్గదర్శిగా తోడ్పాటు అందించాడు తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై ఆయన పుస్తకాలు రాశాడు తెలంగాణలోనే కాకుండా దేశంలోని ఇతర ప్రాంతాల్లో విదేశాల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకత గురించి ప్రసంగాలు చేశాడు జయశంకర్ తన ఆస్తిని జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేశాడు మరణం రెండేళ్లపాటు గొంతు క్యాన్సర్‌తో బాధపడిన ప్రొఫెసర్ జయశంకర్ 2011 జూన్ 21 మంగళవారం ఉదయం 11.30 నిమిషాలకు తుదిశ్వాస విడిచారు ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల సూపరింటెండెంట్ ఇంజనీర్లు డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు ఇంజనీర్ అసోసియేషన్ నాయకులు ట్రేడ్ యూనియన్ నాయకులు కుల సంఘాల ప్రతినిధులు అర్టీజన్ కార్మికులు తదితరుల పాల్గొన్నారు

మహనీయులు గద్దర్, జయశంకర్ గార్లకు ఘన నివాళి

హనుమకొండ జిల్లా, నేటిధాత్రి:
హనుమకొండ జిల్లా (ఆగష్టు 6) ఈరోజు గద్దర్ ప్రథమ వర్ధంతి మరియు క్రీ.శే జయశంకర్ జయంతి సందర్భంగా హనుమకొండ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద మరియు జయశంకర్ విగ్రహానికి డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ నివాళులు అర్పించడం జరిగింది. డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ గద్దర్ తన పాటలతో పోరాటం చేసి తన మాటలతో తుటలాని పేల్చి తన స్వరాన్ని

ఉద్యమంగా మార్చి పేదలని ఆదుకోవాలని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపాలని పేదల పక్షాన నిలబడి పోరాడిన వ్యక్తి మన గద్దర్ మీరు చేసిన ఉద్యమం వృధా కాలేదని మీ ఆత్మ ఎక్కడున్నా శాంతిస్తుందనీ తప్పకుండా మీ ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని, జయశంకర్ గారి ఆశయాల ప్రకారం రాష్ట్రాన్ని మరియు ఉద్యమ కారుల ను తప్పకుండ కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుతుంది. పేదల పక్షాన నిలబడతమని కెసిఆర్ తో ప్రజలకి న్యాయం జరగలేదని అందుకే ప్రజలు రేవంతన్న నాయకత్వం లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పరచారని ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త ప్రజలకి మంచి చేస్తారని మీరు మమ్మల్ని స్వర్గం నుండి చూస్తున్నారాని మేము నమ్ముతున్నాం అని అన్నారు. అదే విధంగా గడిచిన ఈ కొద్దిరోజుల్లోనే రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాలకి మంచే జరుగుతందని మీరు ప్రజలకి మంచి జరగాలని చాలా కార్యక్రమాలు చేశారని అదే బాటలో ముఖ్యమంత్రి ముందుకు వెళ్తున్నారని ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు ఆరూరి సాంబయ్య జిల్లా నాయకులు వల్లలా జగన్ పులి రాజు కార్తీక్ అడ్వకేట్ మహేందర్ రాజు మధు ఉదయ్ జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ సార్ కు నివాళి

వరంగల్, నేటిధాత్రి:
తరాలుగా దోపిడికి గురవుతున్న తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావాన్ని సృష్టించిన ఆచార్య జయశంకర్ త్యాగాన్ని తెలంగాణ యువత గుర్తు చేసుకోవాలని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మట్టేవాడలో మంగళవారం జరిగిన ఆచార్య జయశంకర్ జయంతి వేడుకల్లో స్థానిక కార్పొరేటర్ తేజస్విని శిరీష్ అన్నారు. తెలంగాణ ప్రకృతి సంపదలని దోచుకున్న నిజాం నవాబ్ను నుంచిసీమాంధ్ర పాలకుల వరకు అందర్నీ ఎదురించి చేసిన తొలి మలి పోరాటాలలో పాల్గొని ప్రాణ త్యాగాలను చేసిన జయశంకర్ జీవితం యువతకు ఆదర్శంకావాలని ఆయన అన్నారు. సాధించిన తెలంగాణచూడకుండానే అమరులైన జయశంకర్ కు మనం నివాళులర్పించడం అంటే తెలంగాణ సామాగ్రి అభివృద్ధికి సమిష్టంగా అందరం కృషి చేయడమేనని అన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు కన్నెం అరుణమాట్లాడుతూ పాఠశాలస్థాయి నుంచే విద్యార్థులు తెలంగాణ చరిత్ర సంస్కృతులపై జ్ఞానాన్ని సంపాదించుకోవాలన్నారు. రాష్ట్ర సాధనకు జయశంకర్ ఆలోచన విధానాన్ని ఆచరణలో పెట్టి ,ప్రాణాలు త్యాగంచేసిన అమరవీరులకు జోహార్లు అర్పించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ చిత్రపటానికి శిరీష్ఉ పాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూపూలమాలవేసి నివాళులు అర్పించారు.

అక్రిడిటేషన్ల జారీలో హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం టీఎస్. జే.యూ

♦అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి

భూపాలపల్లి, నేటిధాత్రి: అన్ని పత్రికలతో సమానంగా చిన్న పత్రికలకు సైతం అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని హైకోర్టు ధర్మాసనం తీర్పు నివ్వడాన్ని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్. జే.యూ) స్వాగతించింది. ఈ మేరకు మంగళవారం నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) ఎన్ యుజె(ఐ) అనుబంధ టీ ఎస్ జెయు రాష్ట్ర నాయకు లు పావుశెట్టి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్, ప్రధాన కార్యదర్శి జల్దీ రమేష్ లు మాట్లాడుతూ టీఎస్ జెయు, టిజెఎ, టిజెజెఎసిల ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా అక్రిడిటేషన్ల జారీ కోసం ప్రభుత్వం జారీ చేసిన 239 ఉత్తర్వులలో లోపాలను ఎత్తిచూపుతూ జీవోను రద్దు చేయాలని కోరుతున్న విషయం విధితమేఅన్నారు. గత ప్రభుత్వం జారీ చేసిన ఈ ఉత్తర్వులు

జర్నలిస్టుల హక్కులను కాలరాసే విధంగా ఉందని వారు అభిప్రాయపడ్డారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం అర్హులైన జర్నలిస్టులందరికీ న్యాయం చేస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా చిన్న పత్రికలలో పనిచేసే జిల్లా, నియోజకవర్గ స్థాయి జర్నలిస్టులకు మీడియా అక్రిడిటేషన్ (ప్రభుత్వ గుర్తింపు కార్డులు) ఇవ్వకుండా దూరం పెట్టడం చెల్లదని హైకోర్టు తీర్పు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ రూల్స్ 2016 లోని షెడ్యూల్ ఈ ను హైకోర్టు కొట్టి వేయటం అభినందనీయమన్నారు. చిన్న పత్రికలను నాలుగు విభాగాలుగా విభజించడం చెల్లదని కోర్టు తీర్పు ఇచ్చిందని అన్నారు. చిన్న పత్రికల్లో పనిచేసే జర్నలిస్టులను ఏ,బి,సి,డి కేటగిరీలుగా విభజించడం సరైనది కాదని కోర్టు అభిప్రాయపడినట్లు వారు తెలిపారు. ఈ మేరకు హైకోర్టు ధర్మసనానికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

ఫామ్ ఫండ్ పైన సమాచారం హక్కు చట్టం

నేటి ధాత్రి, కథలాపూర్
ఈరోజు కథలాపూర్ మండల కేంద్రం లోని రైతు వేదికలో వ్యవసాయ అధికారి కథలాపూర్ మండలంలో" ఫామ్ ఫండ్"ద్వారా ఎంత మందికి మంజూరు అయినవి? ఎంత మందికి మంజూరు కాలేవో వారి పేర్లతో సహా పూర్తి సమాచారం ధ్రువీకరించి ఇవ్వగలరని దరఖాస్తు సమర్పించారు.

అడ్వకేట్ లీగ ల్ కన్సల్టేషన్ కార్యాలయం ప్రారంభం

▶▶ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిపిసిసి సభ్యుడు రంజిత్ రెడ్డి,

▶▶ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటా: తిరుమల్ చౌహాన్

నెక్కొండ, నేటిధాత్రి:
నెక్కొండ మండల కేంద్రంలో లీగల్ అడ్వైజ్ మరియు కన్సోటేషన్ కార్యాలయమును అడ్వకేట్ తిరుమల్ చౌహాన్ నూతనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిపిసిసి సభ్యుడు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, ప్రముఖ న్యాయవాది అంబటి శ్రీనివాస్ , ఎస్సై మహేందర్ లు పాల్గొని రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం రంజిత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు లీగల్ అడ్వైజ్ ఇవ్వడానికి అడ్వకేట్ తిరుమల్ తీసుకున్న నిర్ణయం చాలా ప్రశంసనీయ మని అన్నారు. అనంతరం అడ్వకేట్ తిరుమల్ మాట్లాడుతూ నెక్కొండ మండల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ఎలాంటి సమస్య అయినా కోర్టు ద్వారా పరిష్కరించబడే వాటికి ఉచిత న్యాయ సలహాలు

ఇస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అశోక్, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, రామాలయ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సుబ్బారెడ్డి, శ్రీపాల్ రెడ్డి, ప్రముఖ అడ్వకేట్ ఏజీపీ బండి శివకుమార్, మార్కెట్ డైరెక్టర్ మహిపాల్ రెడ్డి, పత్తిపాక మాజీ ఎంపీటీసీ వినయ్ కుమారి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ హనుమంతరావు, యువజన కాంగ్రెస్ నాయకులు సింగం ప్రశాంత్, బోడ ప్రవీణ్, సురేష్, రాము, లక్ష్మణ్, నగేష్, పలు గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎల్ ఓ సి మంజూరు చేయించిన ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

ముత్తారం, నేటిధాత్రి
తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన అనంతుల నాగభూషణం కి రూ.1,35,000 ఎల్ ఓ సి మంజూరు చేసి ఇప్పించారు ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన అనంతుల నాగభూషణంకి ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతుండగా సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే స్పందించి సీఎంఆర్ ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్త%శీ% వీరికి ఒక లక్ష 35 వేల రూపాయలు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు వారికి హైదరాబాద్ లోని క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది మంత్రి శ్రీధర్ బాబు కి కృతజ్ఞతలు తెలిపారు

మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి జరిమానా

తంగళ్ళపల్లి, నేటిధాత్రి:
తంగళ్ళపల్లి మండలంలో మద్యం సేవించి వాహనాలు నడిపిన మరియు బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించిన వారికి జరిమానా విధించడం.జరిగింది ఈ. సందర్భంగా తంగళ్ళపల్లి.ఎస్సై సుధాకర్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపిన 19 మందికి మరియు బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించిన 6 మందికి సిరిసిల్ల జిల్లా సెకండ్ క్లాసు ఉదయశ్రీ వారి అందరికీజరిమాన విధించడం జరిగింది ఇందులో మద్యం సేవించి వాహన నడిపిన 12 మందికి 1000 రూపాయల చొప్పున ఏడు మందికి 1500 చొప్పున మొత్తం 22,500 జరిమానా విధించడం జరిగింది అలాగే బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన ఆరు మందికి ఒక్కొక్కరికి 210 జరిమానా విధించినట్లు తంగళ్ళపల్లి ఎస్సై సుధాకర్ తెలిపారు తంగళ్ళపల్లి మండలంలో ఎక్కడైనా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన మద్యం సేవించి వాహనాలు నడిపిన చట్టరీత్య చర్యలు తీసుకుంటామని తెలిపారు ముఖ్యంగా యువత మద్యం మత్తులో గొడవలై కేసుల ఫాలో అవుతున్నారని అట్లాగే బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించి న. చోట హత్యలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు యువత ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపితే

బహిరంగ ప్రదేశాల్లో మద్యం తీసుకున్న చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తంగళ్ళపల్లి ఎస్సై సుధాకర్ తెలిపారు

ఇరాన్-ఇజ్రాయెల్ నడుమ యుద్ధ మేఘాలు

▶▶ఇజ్రాయెల్‌పై డ్రోన్లతో విరుచుకుపడ్డ హిజ్బుల్లా..!

డెస్క్, నేటిధాత్రి:
ఇజ్రాయిల్–ఇరాన్ దేశాల మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. హమాస్ మిలిటెంట్ గ్రూప్ పొలిటికల్ బ్యూరో చీఫ్ ఇస్మాయిల్ హనియేని తమ గడ్డపై, తమ రాజధాని టెహ్రాన్‌లో ఇజ్రాయెల్ గూఢచార సంస్థ హత్య చేయడంపై ఇరాన్ ప్రతీకారంతో రగిలిపోతోంది. ఏ క్షణానైనా ఇజ్రాయిల్‌పై దాడి చేసేందుకు సిద్ధమవుతోంది. దాంతో రెండు దేశాల మధ్య పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. ఇదిలావుంటే ఇప్పటికే ఇరాన్ మద్దతు కలిగివున్న లెబనాన్ మిలిటెంట్ సంస్థ హిజ్బుల్లా.. ఇజ్రాయిల్‌పై డ్రోన్‌లతో విరుచుకుపడుతోంది. ఇజ్రాయెల్ ఉత్తర ప్రాంతంలోని సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని డ్రోన్ దాడులు చేస్తోంది. ఇటీవల ఇజ్రాయిల్ వైమానిక దాడిలో లెబనాన్ రాజధాని బీరూట్‌లో

హిజ్బుల్లా సీనియర్ కమాండర్ ఫువాద్ షుక్ర్ మరణించాడు. దాంతో హిజ్బుల్లా ఇజ్రాయిల్‌పై దాడులు చేస్తోంది. అయితే లెబానాన్ నుంచి వస్తున్న శత్రువుల డ్రోన్లను ఇజ్రాయెల్ సమర్థంగా అడ్డుకుంది. ఉత్తర ఇజ్రాయెల్‌లోని ఎకర్ సమీపంలో రెండు మిలిటరీ సైట్‌లపై డ్రోన్ దాడులు చేశామని, మరో ప్రదేశంలో ఇజ్రాయెల్ సైనిక వాహనంపై కూడా దాడి చేశామని హిజ్బుల్లా తెలిపింది. ఇజ్రాయిల్ సైన్యం లెబనాన్ నుంచి వస్తున్న అనేక డ్రోన్లను గుర్తించి వాటిని అడ్డగించినట్లు పేర్కొంది.

ఉప్పల్ నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

కాప్రా, నేటిధాత్రి:
ఉప్పల్ నియోజకవర్గంలోని రామకృష్ణ నగర్ మరియు విద్యా మారుతి కాలనీలలో కోటి రూపాయల వ్యయంతో సిసి రోడ్ల పనులను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ,స్థానిక చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్. విద్య మారుతి కాలనీ 320 మీటర్ల రోడ్డు రామకృష్ణ నగర్ 345 మీటర్ల రోడ్డు . ఈ కార్యక్రమంలో ఏఈ కీర్తి సైట్ ఇంజనీర్ ప్రశాంత్ మరియు విద్య మారుతి కాలనీ వాసులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జయశంకర్ సార్ జయంతి వేడుకలు

చిట్యాల, నేటిధాత్రి:
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని కాకతీయ హైస్కూల్లో తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలవేసి జయంతిని ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ రాజ్ మహమ్మద్ మాట్లాడుతూ జయశంకర్ సార్1934 ఆగస్టు 6వ తేదీన ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అక్కంపేట గ్రామంలో వీరు జన్మించారు నీళ్లు నిధులు నియామకాలో తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని సీమాంధులు ఎలా దోచుకున్నారో తెలియజేసి జీవితాంతం పోరాడి తెలంగాణ రాష్ట్ర సాధనకు బాటలు వేసిన మహనీయుడు జయశంకర్ సార్ అని తెలియజేశారు విద్యార్థులు మీరు జయశంకర్ సార్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ సరస్వతి శుభోదయం స్కూల్లో ప్రొఫెసర్ జయశంకర్ జన్మదిన వేడుకలు

తంగళ్ళపల్లి, నేటిధాత్రి:
తంగళ్ళపల్లి మండలం శ్రీ సరస్వతి శుభోదయం ఇంగ్లీష్ మీడియం స్కూల్లో తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు ఆగస్టు 1934 వరంగల్ జిల్లాలోని అక్కంపేట గ్రామంలో జన్మించిన ప్రొఫెసర్ జయశంకర్ 1969లో తెలంగాణ మలి దశ ఉద్యమానికి ప్రొఫెసర్ జయశంకర్ పాల్గొంటూఆర్థిక శాస్త్రంలో ఉస్మానియా యూనివర్సిటీ నుండి పిహెచ్డి పొందారని ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం నిర్మాణం కావాలని తెలంగాణ రాష్ట్ర ప్రజల గొంతుక అనేక ఉద్యమాలు చేసి ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా

నిలిచిపోయాడని 21 జూన్ 2011లో చనిపోవడం జరిగింది అందుకే అతనిని తెలంగాణ పితామహుడిగా పిలవడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం శ్రీనివాస్ యాదవ్ ప్రిన్సిపాల్ మాధవి లత రెడ్డి ఇన్చార్జి పద్మశ్రీ సరిత స్వర్ణ కీర్తన శిరీష వాణి సందీప్ శ్రీనివాస్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

బంగ్లాదేశ్‌లో హింసాత్మక ఘటనలు

డెస్క్, నేటిదాత్రి:
ఉద్యోగాల్లో రిజర్వేషన్ల వ్యతిరేక ఆందోళనలతో పొరుగు దేశం బంగ్లాదేశ్ అట్టుడుకుతోంది. వేలాది మంది నిరసనకారులు దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతున్నారు. రాజధాని ఢాకా సహా అనేక నగరాల్లో విధ్వంసానికి పాల్పడుతున్నారు. ఆ ప్రభుత్వ వ్యతిరేక నిరసనల్లో వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. స్థానిక మీడియా కథనాల ప్రకారం.. ఇప్పటి వరకూ ఈ అల్లర్లలో మరణించిన వారి సంఖ్య 440కి చేరింది. ఉద్యోగాల్లో రిజర్వేషన్ల వ్యతిరేక ఆందోళనలతో బంగ్లాదేశ్‌లో రాజకీయ అస్థిరత ఏర్పడింది. ప్రజా ఉద్యమానికి జడసి ప్రధాని షేక్ హసీనా (%బాష్మవఱఎస్మ్ ఝంఱఱఝ%) తన పదవికి సోమవారం మధ్యాహ్నం రాజీనామా చేశారు. అనంతరం ఢాకాలోని ప్యాలెస్‌ను వీడి ప్రత్యేక ఆర్మీ హెలికాప్టర్‌లో బంగ్లా మీదుగా భారత్ చేరుకున్నారు. ఇక హసీనా రాజీనామా అనంతరం దేశంలో పెద్ద ఎత్తున హింస చెలరేగింది. ఈ హింసలో సుమారు 100 మందికిపైగా మరణించారని స్థానిక మీడియా నివేదించింది. హసీనా రాజీనామా చేసి దేశం వీడారన్న వార్త తెలియగానే వేలాది మంది నిరసనకారులు రోడ్లపైకి వచ్చి విధ్వంసం సృష్టించారు. రాజధాని ఢాకాలోని పీఎం అధికారిక నివాసంలోకి చొచ్చుకెళ్లి.. అక్కడి వస్తువులు, ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు. చేతికందినకాటికి దోచుకెళ్లారు. హసీనా అవామీ లీగ్ ప్రభుత్వంలోని మంత్రులు, పార్టీ ఎంపీల నివాసాలు, వ్యాపార సంస్థలపై కూడా నిరసన కారులు దాడులు చేశారు. ఈ దాడుల్లో సుమారు 109 మంది మరణించారని స్థానిక మీడియా పేర్కొంది. దేశవ్యాప్తంగా జులై 16 నుంచి నిన్నటి వరకూ 21 రోజుల్లో జరిగిన అల్లర్లలో మొత్తం మరణాల సంఖ్య 440కి చేరినట్లు వెల్లడించింది. సోమవారం ఉదయం 11 గంటల నుంచి రాత్రి 8 గంటల మధ్య దాదాపు 37 మృతదేహాలను ఢాకా మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తీసుకొచ్చినట్లు స్థానిక మీడియా పేర్కొంది. ఈ ఘర్షణల్లో బుల్లెట్ సహా వివిధ గాయాలతో సుమారు 500 మంది ఆసుపత్రికి వచ్చినట్లు తెలిపింది. మరోవైపు దేశంలో నెలకొన్ని ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఆర్మీ రంగంలోకి దిగింది. దేశంలో పరిస్థితుల్ని సాధారణ స్థితికి తెచ్చేందుకు ప్రయత్నిస్తోంది.

త్వరలో సైన్యం నేతృత్వంలోని కొత్త ప్రభుత్వం ఏర్పాటు

డెస్క్, నేటిధాత్రి:
పొరుగు దేశం బంగ్లాదేశ్ లో రాజకీయ సంక్షోభం తలెత్తిన విషయం తెలిసిందే. ఉద్యోగాల్లో రిజర్వేషన్ల విధానాన్ని వ్యతిరేకిస్తూ చెలరేగిన హింస తీవ్రరూపం దాల్చింది. ప్రజా ఉద్యమానికి జడసి ప్రధాని షేక్ హసీనా తన పదవికి రాజీనామా చేశారు. అనంతరం దేశం విడిచి వెళ్లిపోయారు. దీంతో బంగ్లాదేశ్‌ను సైన్యం తమ చేతుల్లోకి తీసుకుంది. త్వరలో కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆర్మీ చీఫ్ వాకర్–ఉజ్–జమాన్ సోమవారం ప్రకటించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఏర్పాటు దిశగా సైన్యం ముందడుగు వేసింది. ఇందులో భాగంగానే ప్రస్తుత పార్లమెంట్‌ను బంగ్లాదేశ్ అధ్యక్షుడు మొహమ్మద్ షాహబుద్దీన్ రద్దు చేశారు దేశంలోని రాజకీయ నేతలు, త్రివిధ దళాధిపతులు, పౌర సంఘాలతో చర్చల అనంతరం ఈ మేరకు చర్యలు తీసుకున్నారు. అధ్యక్షుడి నిర్ణయంతో త్వరలోనే దేశంలో సైన్యం తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది. కాగా, ఉ



ద్యోగాల్లో రిజర్వేషన్ల వ్యతిరేక ఆందోళనలతో బంగ్లాదేశ్‌లో రాజకీయ అస్థిరత ఏర్పడింది. ప్రజా ఉద్యమానికి జడసి ప్రధాని షేక్ హసీనా తన పదవికి రాజీనామా చేశారు. సోమవారం మధ్యాహ్నం ప్రత్యేక ఆర్మీ హెలికాప్టర్‌లో బంగ్లా మీదుగా ఢాకాలోని ప్యాలెస్‌ను వీడి భారత్ చేరుకున్నారు. అనంతరం రంగంలోకి దిగిన ఆర్మీ దేశంలో తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. ప్రస్తుతం దేశం మొత్తం ఆర్మీ చేతుల్లోకి వెళ్లిపోయింది. అయినప్పటికి హింస, అల్లర్లు ఆగడం లేదు. ఇప్పటి వరకూ ఈ అల్లర్లలో 300 మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది

మాదక ద్రవ్యాల నిర్మూలనకై పోస్టర్ ఆవిష్కరణ

గుండాల(భద్రాద్రికొత్తగూడెం జిల్లా), నేటిధాత్రి: గంజాయి డ్రగ్స్ లాంటి మాదక ద్రవ్యాల వినియోగం వలన యువశక్తి పెడదారిపడుతున్నదనీ, యువతను మత్తులో ముంచి చిత్తు చేసే గంజాయి, డ్రగ్స్ అక్రమ వినియోగానికి అడ్డుకట్ట వేయాలని గుండాల గ్రామ పంచాయితీ లో డ్రగ్స్ నిర్మూలనకై గుండాల సీఐ రవీందర్, ఎస్ఐ రాజమౌళి పోస్టర్ ఆవిష్కరణ చేశారు. వారు మాట్లాడుతూ అనర్థాలకు అరాచకాలకు హత్యలకు ప్రేరణగా నిలిచే గంజాయి డ్రగ్స్ వాడకం వంటి మత్తు వ్యసనాలను దూరం చేయడం ద్వారా సమాజం బాగుపడుతుందన్నారు .గంజాయి, డ్రగ్స్ మారు మూల గ్రామాలకు పట్టణాలకు వ్యాప్తి చెంది అరాచక శక్తులుగా మారుతున్న ఈ పరిస్థితులు మారాలనీ ,ప్రజల్లో మార్పు రావాలనీ మత్తులో తూలుతున్న యువతను ఆ మత్తు నుండి బయటకు తీసుకురావాలనీ సకల అనర్థాలకు మత్తు దీన్ని దూరం చేసేందుకు పోస్టర్ ఆవిష్కరణ చేశామన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్ జయంతి మరిచిన కాంగ్రెస్ మండల నాయకులు

(నేటిధాత్రి), కథలాపూర్ ప్రతినిధి
కథలాపూర్ మండల కేంద్రంలో తెలంగాణ సిద్ధాంత కర్త పేరుందిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు జరపకపోవడం చాలా బాధాకరమని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వర్ధినే ని నాగేశ్వరావు మాజీ మండల బి ఆర్ ఎస్ అధ్యక్షుడు కల్లెడ శంకర్ అన్నారుప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసి ఆ జన్మ బ్రహ్మచారి గా జీవించారని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకత పుస్తకాలు రచించారని కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కల్లారా చూడక ముందే మరణించారని అలాంటి మహానుభావుడు జన్మదిన వేడుకలు జరుపకపోవడం చాలా బాధాకరం అని వారు ఖండించారు

రెండు భాగాలుగా వీడీ 12

విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ఓ యాక్షన్ డ్రామా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. 'వీడీ 12' వర్కింగ్ టైటిల్‌తో రూపొందిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాది మార్చి 23న విడుదల చేయనున్నట్లు ఇటీవలే నిర్మాతలు ప్రకటించారు. ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్ అభిమానుల్లో అంచనాలను పెంచింది. తాజాగా ఈ సినిమా గురించి ఓ ఇంట్రెస్టింగ్ అప్‌డేట్‌ను అందించారు నిర్మాత నాగవంశీ. రెండు భాగాలుగా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నామని తెలిపారు. 'రెండు పార్టులకు సరిపోయే కంటెంట్ రెడీగా ఉంది. దర్శకుడు గౌతమ్ తిన్ననూరి కథను అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు. మొదటి భాగం ఫలితం ఆధారంగా రెండో భాగం నిర్మాణం గురించి ఆలోచిస్తాం. ఈ సినిమా భారీ విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది' అన్నారు. ఈ సినిమాలో విజయ్ దేవరకొండ పోలీస్ అధికారి పాత్రలో కనిపించనున్నారు.

పోలీసాఫీసర్‌గా వన్స్‌మోర్

టాలీవుడ్‌లో క్లాస్, మాస్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న యాక్టర్లలో ఒకడు విశ్వక్‌సేన్ రీసెంట్‌గా గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ క్రేజీ నటుడు ఆశించిన స్థాయిలో సక్సెస్ అందుకోలేకపోయాడు. ప్రస్తుతం రవితేజ ముళ్లపూడి దర్శకత్వంలో మెకానిక్ రాకీ సినిమాలో నటిస్తున్నాడు. మీనాక్షి చౌదరి, శ్రద్దాశ్రీనాథ్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తోన్న ఈ మూవీ అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. విశ్వక్‌సేన్ తాజాగా కొత్త సినిమా %ూ% 13 వార్తను అందరితో పంచుకున్నాడు. నానితో దసరా లాంటి బ్లాక్ బస్టర్ హిట్‌ను అందించిన శ్రీలక్ష్మి వెంకటేశ్వర సినిమాస్ 13ను తెరకెక్కిస్తోంది. విశ్వక్‌సేన్ వైట్ షర్ట్ అండ్ ఖాకీ ప్యాంట్‌లో పిస్తోల్‌తో గ్యాంగ్ వార్‌ను నియంత్రించే పోలీస్‌గా కనిపిస్తున్న హాఫ్ లుక్ ఒకటి సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. హిట్ తర్వాత మరోసారి పోలీసాఫీసర్‌గా గెటప్‌లో కనిపించబోతున్నాడు విశ్వక్‌సేన్. హై ఆక్టేన్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీకి శ్రీధర్ గంటా కథనందిస్తూ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రానికి కిశోర్ కుమార్ సినిమాటోగ్రఫర్.సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ చిత్రానికి కిశోర్ కుమార్ సినిమాటోగ్రఫర్. టైటిల్, ఫస్ట్ లుక్, హీరోయిన్, మ్యూజిక్ కంపోజర్, ఇతర నటీనటుల వివరాలపై రానున్న రోజుల్లో స్పష్టత ఇవ్వనున్నారు మేకర్స్.

స్వేచ్ఛ కోసం చేసే పోరాటం

'పా రంజిత్ నా అభిమాన దర్శకుడు. ఆయనతో సినిమా చేయాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నా. యూనివర్సల్ అప్పీల్ ఉన్న కథ ఇది. ఇందులో స్వేచ్ఛ కోసం చేసే పోరాటం ప్రధానాంశంగా ఉంటుంది' అన్నారు చియాన్ విక్రమ్. ఆయన కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం 'తంగలాన్' ఈ నెల 15న ప్రేక్షకుల ముందుకురానుంది. పా రంజిత్ దర్శకత్వంలో పీరియాడిక్ మూవీగా తెరకెక్కించారు. సోమవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో విక్రమ్ మాట్లాడుతూ 'బంగారం వేట చుట్టూ ఈ కథ నడుస్తుంది. అసమానతలకు గురైన ఓ తెగ స్వేచ్ఛ కోసం ఎలాంటి పోరాటం చేశారన్నది స్ఫూర్తివంతంగా ఉంటుంది. తంగలాన్ అన్నది ఓ తెగ పేరు. ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డాను. మేకప్ కోసం గంటల కొద్ది సమయం పట్టేది. మనకు ఇష్టమైన పని దొరికినప్పుడు ఆకలి, నిద్ర మరచిపోతాం. ఈ పాత్రను ఎంతగానో ఇష్టపడి చేశాను కాబట్టి షూటింగ్ జరిగిన ప్రతి రోజుని ఎంజాయ్ చేశాను. అవార్డులు నాకు ఇష్టమే కానీ..అంతకంటే ముఖ్యంగా ప్రేక్షకుల ప్రశంసలు ఎక్కువ సంతోషాన్నిస్తాయి' అన్నారు. ఈ సినిమాలో తాను ఆరతి అనే పాత్రలో కనిపిస్తానని, ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ఇటీవలకాలంలో రూపొందిన టఫెస్ట్ మూవీ ఇదేనని కథానాయిక మాళవిక మోహనన్ తెలిపింది. ఈ సినిమాలో దర్శకుడు పా రంజిత్ ఓ కొత్త ప్రపంచాన్ని క్రియేట్ చేశారని మరో నాయిక పార్వతీ తిరువోతు పేర్కొంది.

పతాక ఘట్టాల్లో పుష్ప-2

విడుదల ఆలస్యం అవుతున్నా.. 'పుష్ప 2' క్రేజ్ మాత్రం అంతకంతకూ పెరుగుతూనే ఉంది. టీజర్‌తోపాటు విడుదలైన రెండు పాటలకు అనూహ్యమైన స్పందన రావడంతో సినిమాపై అంచనాలు అమాంతం పెరిగాయి. దేవిశ్రీ సంగీతం, చంద్రబోస్ సాహిత్యం, బన్నీ ట్కస్టెల్, స్టెప్స్, రష్మిక అందచందాలు.. వీటన్నింటికీ అందరూ ఫిదా అయిపోతున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ ఆర్ఎఫ్‌సీలో భారీ వ్యయంతో నిర్మించిన సెట్‌లో ఈ సినిమా పతాక సన్నివేశాలను దర్శకుడు సుకుమార్ తెరకెక్కిస్తున్నారు. ఈ సీక్వెన్స్ సినిమాకే హైలైట్‌గా ఉండనుందని మేకర్స్ చెబుతున్నారు. డిసెంబర్ 6న విడుదల కానున్న ఈ చిత్రం మైత్రీ మూవీమేకర్స్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై తెరకెక్కుతున్నది. నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ ఈ చిత్రానికి నిర్మాతలు.

చుట్టమల్లె చుట్టేస్తావే తుంటరి చూపు

ఎన్టీఆర్ 'దేవర' సినిమా మ్యూజికల్ ప్రమోషన్స్‌ని మేకర్స్ వేగవంతం చేశారు. ఇప్పటికే ఈ సినిమాలోని తొలిపాట 'ఫియర్ సాంగ్' మాస్ ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకుంటున్న విషయం తెలిసిందే. సోమవారం రెండోపాట విడుదలైంది. 'చుట్టమల్లె చుట్టేస్తావే తుంటరి చూపు.. ఊరికే ఉండదు కాసేపు.. అస్తమానం నీ లోకమే నా మైమరపు.. చేతనైతే నువ్వే నన్నాపూ..' అంటూ హీరోయిన్ పాయింట్ ఆఫ్‌వ్యూలో సాగే ఈ పాటను రామజోగయ్యశాస్త్రి రాయగా, అనిరుధ్ స్వరపరిచారు. శిల్పారావు ఆలపించారు. కథానాయకుడిపై తనకున్న ప్రేమను కథానాయిక ఆవిష్కరించేలా సాహిత్యం, చిత్రీకరణ సాగింది. ఎన్టీఆర్, జాన్వీకపూర్‌లపై మోస్ట్ రొమాంటిక్‌గా దర్శకుడు కొరటాల శివ ఈ పాటను తెరకెక్కించినట్టు తెలుస్తున్నది. రత్నవేలు ఛాయాగ్రహణం విజువల్ వండర్‌గా సాగింది. ఈ పాటలో ఎన్టీఆర్ ట్కస్టెలిష్‌గా కనిపిస్తుంటే, జాన్వీ గ్లామర్ అవతార్‌లో యూత్‌ని ఆకట్టుకునేలా ఉంది. రెండు భాగాలుగా ఈ సినిమా రూపొందుతున్న విషయం తెలిసిందే. సెప్టెంబర్ 27న 'దేవర 1' విడుదల కానుంది. సైఫ్ అలీఖాన్ విలన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె నిర్మాతలు. సమర్పణ: నందమూరి కల్యాణ్‌రామ్.

ప్రభాస్‌తో జోడీగా త్రిష

చిత్రసీమలో కొన్ని కాంబినేషన్స్ ఎప్పుడూ కొత్తగానే అనిపిస్తాయి. అలాంటి వాటిలో ప్రభాస్–త్రిష జోడీ ఒకటి. వెండితెరపై హిట్‌పెయిర్‌గా గుర్తుంపుతెచ్చుకుందీ జంట. వారిద్దరు కలిసి నటించిన 'వర్షం' 'బుజ్జిగాడు' 'పౌర్ణమి' చిత్రాలు అభిమానులను ఎంతగానో అలరించాయి. ముఖ్యంగా 'వర్షం' సినిమాలో ప్రభాస్, త్రిష మధ్య పండిన కెమిస్ట్రీని ఎప్పటికీ మరచిపోలేం. తాజా సమాచారం ప్రకారం ఈ హిట్ పెయిర్ మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో ప్రభాస్ 'స్పిరిట్' చిత్రంలో నటించబోతున్న విషయం తెలిసిందే. ఇందులో ప్రభాస్ పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమాలో త్రిషను కథానాయికగా ఖరారు చేయబోతున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఈ విషయంలో ప్రాథమిక చర్చలు పూర్తయ్యాయని, త్వరలో అధికారిక ప్రకటన వెలువడుతుందని అంటున్నారు. ఈ ఏడాది చివరలో 'స్పిరిట్' సెట్స్‌మీదకు వెళ్లనుందని సమాచారం. ఇదిలావుండగా ఇటీవలే త్రిష 'బృంద' సిరీస్‌తో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఇందులో ఆమె అభినయానికి ప్రశంసలు లభిస్తున్నాయి.

క్రేజీ ప్రాజెక్ట్‌ని క్యాచ్ చేసింది

కార్తీ బ్లాక్‌బాస్టర్ 'సర్దార్' సినిమాకు సీక్వెల్‌గా 'సర్దార్ 2' తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ చెన్నై శివార్లలో నిర్మించిన భారీసెట్స్‌లో మొదలైంది. ప్రీక్వెల్ దర్శకుడు పిఎస్ మిత్రన్ 'సర్దార్ 2'కి కూడా దర్శకత్వం వహిస్తున్నారు. మాళవిక మోహనన్ కథానాయిక. ఈ సినిమాకు సంబంధించిన మరో క్రేజీ అప్‌డేట్‌ని మేకర్స్ ప్రకటించారు. 'సర్దార్ 2'లో అషికా రంగనాథ్ మరో ఫీమేల్ లీడ్‌గా కనిపించనుంది. ఆమె పుట్టిన రోజు సందర్భంగా సోమవారం ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రాజెక్ట్‌లోకి స్వాగతం పలికారు. ఎస్.జె.సూర్య పవర్‌ఫుల్ రోల్ పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: జార్జ్ సి.విలియమ్స్, సంగీతం: యువన్‌శంకర్‌రాజా, నిర్మాత: ఎస్.లక్ష్మణ్‌కుమార్, నిర్మాణం: పిన్స్ పిక్చర్స్.

ఈ పండు ఎప్పుడైనా తిన్నారా.. ఆరోగ్యానికి ఎంత మంచిదో తెలుసా..?

సాధారణంగా పండు ఏదైనా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్రకృతి సిద్ధంగా లభ్యమయ్యే పండువల్ల ప్రయోజనాలే ఎక్కువగా ఉంటాయి. అయితే ఈ ప్రయోజనాలు కొన్ని పండ్లలో ఎక్కువగా, కొన్ని పండ్లలో తక్కువగా ఉంటాయి. ఇలా ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు ఉండే పండ్లలో పంపర పనస ఒకటి. ఈ పంపర పనస పండు అచ్చం బత్తాయిని పోలి, పరిమాణంలో కొంత పెద్దగా ఉంటుంది. పండు లోపల నిమ్మ, నారింజ, బత్తాయిలాగానే తొనలు ఉంటాయి. సిట్రస్ జాతికి చెందిన ఈ పండు కలర్ ఫుల్‌గా కనిపించడమే కాకుండా మంచి ఆరోగ్య లక్షణాలను కూడా కలిగి ఉంది. పంపర పనస పండుతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం

రోగ నిరోధక శక్తి వృద్ధి

పంపర పనసలో విటమిన్–సి పుష్కలంగా ఉంటుంది. కాబట్టి ఈ పండు తినడంవల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. తరచూ ఈ పండును తింటుంటే అనారోగ్యాలు దరిచేరవు.

గుండెకు మేలు

పంపర పనసలో పొటాషియం, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సాయపడుతుంది. రక్తపోటు అదుపులో ఉంటే గుండె సంబంధ సమస్యలు సహజగానే అదుపులో ఉంటాయి. ఇక ఈ పండులోని ఫైబర్ కంటెంట్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. గుండెపోటు ప్రమాదాన్ని నియంత్రిస్తుంది.

జీర్ణశక్తి మెరుగు

జీర్ణక్రియకు సాయపడే జీర్ణ ఎంజైమ్‌లు కూడా పంపర పనసలో పుష్కలంగా ఉంటాయి. కాబట్టి ఈ పండు తరచూ తీసుకుంటే జీర్ణశక్తి మెరుగుపడుతుంది. ఈ పండులోని ఫైబర్ కంటెంట్ మలబద్ధకాన్ని నివారిస్తుంది. ప్రేగు కదలికలను ప్రోత్సహిస్తుంది. దాంతో జీర్ణవ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తుంది.

బరువు అదుపులో

పంపర పనస రుచిలో తియ్యగా ఉన్నప్పటికీ దీనిలో కేలరీలు తక్కువగా ఉంటాయి. కొవ్వు తక్కువ, ఫైబర్ ఎక్కువ ఉంటుంది. తీపి తినాలనే వారికి ఇది తృప్తిని ఇస్తుంది. అతిగా తినడాన్ని నివారిస్తుంది. బరువు తగ్గాలని అనుకునేవారు పంపర పనస తీసుకుంటే మంచి ప్రయోజనాలు ఉంటాయి.

చర్మం ఆరోగ్యం

ఈ పండులో విటమిన్ సి, ఫ్లేవనాయిడ్స్ లాంటి యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటంవల్ల చర్మాన్ని ఆరోగ్యంగా, యవ్వనంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు చర్మ కణాలను దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. ముడతలు, గీతలు లాంటి వృద్ధాప్య సంకేతాలను తగ్గించడంలో సాయపడుతాయి. ఈ పండును రెగ్యులర్‌గా తీసుకుంటే కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఫలితంగా ప్రకాశవంతమైన చర్మం సొంతమవుతుంది.

వేళకు తింటేనే భళా!

ఆహారంలో పోషకాలు ఉండటం చాలా అవసరం. తేలికపాటి అల్పాహారం ఆరోగ్యాన్ని ఇస్తుంది. మధ్యాహ్న భోజనం పప్పు, కూరలతో నిండుగా ఉండాలి. ఓ మోస్తరుగా రాత్రి డిన్నర్ ప్లాన్ చేసుకోవాలి. ఇవన్నీ మాకు తెలుసులే అంటారా! మంచిదే!! కానీ, ఈ పోషకాలు ఏ సమయంలోగా తీసుకోవాలో తెలిసినప్పుడే ఆరోగ్యానికి శ్రీరామ రక్ష అని గుర్తుంచుకోండి.

టైమ్‌కు టిఫిన్

రోజులో అల్పాహారం చాలా ముఖ్యమైన భాగం. సుదీర్ఘ సమయం తర్వాత తీసుకునే ఆహారమిది. బ్రేక్‌ఫాస్ట్ సరిగ్గా ఉంటేనే శరీరం ఆ రోజు పనికి ఉత్సాహంగా సిద్ధమవుతుంది. ఉదయం నిద్ర లేచిన తర్వాత గంటలోపు అల్పాహారం తీసుకోవడం చాలా మంచిది. సమయం ప్రకారం.. ఉదయం 7 నుంచి 8 గంటల మధ్య టిఫిన్ చేయాలి. అప్పుడే అది ఒంట బడుతుంది. ఎప్పుడైనా ఆలస్యమైతే ఓకే! ఎట్టి పరిస్థితిల్లోనూ ఉదయం పది గంటల లోపు బ్రేక్ ఫాస్ట్ ముగించాలని గుర్తుంచుకోండి. బ్రేక్‌ఫాస్ట్‌లో కాయగూరలు, పండ్లు ఉండేలా చూసుకోవాలి. ప్రొటీన్లు సమృద్ధిగా అందాలి.

లంచ్ బెల్

అల్పాహారం తీసుకున్న నాలుగు గంటల తర్వాత భోజనానికి సరైన సమయం. ఇంకా చెప్పాలంటే మధ్యాహ్నం 12 నుంచి 1.30 గంటల మధ్య భోజనం చేయాలి. ఆ సమయంలో శరీరం మంచి ఆకలి మీద ఉంటుంది. అప్పుడు తినే ప్రతి ముద్దా%% శరీరానికి శక్తినిస్తుంది. భోజనంలో కూరగాయలు, లీన్ ప్రొటీన్స్, కాంప్లెక్స్ పిండిపదార్థాలు ఉండేలా చూసుకోవాలి.

డిన్నర్ విన్నర్

రాత్రి నిద్రకు ఉపక్రమించడానికి రెండు గంటల ముందు డిన్నర్ చేసేలా చూసుకోవాలి. చీకటి పడినప్పుడు శరీర గడియారం చురుగ్గా మారుతుంది. మెలటోనిన్ స్థాయిలు పెరుగుతాయి. పాంక్రియాస్ కార్యాచరణ కూడా తగ్గుతుంది. పడుకోవడానికి పది నిమిషాల ముందు భోజనం చేస్తే%% రక్తంలో చక్కెర పెరుగుతుంది. జీవక్రియలు కూడా మందకొడిగా సాగుతాయి. ఇది అధిక బరువుకు కారణం అవుతుంది. అందుకే, రాత్రి ఏడు నుంచి ఎనిమిది గంటల మధ్య డిన్నర్ చేస్తే.. మీరే విన్నర్.

ఐదు విటమిన్లు తప్పనిసరి!

ఏ ఇంట్లో అయినా ఇల్లాలు ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం కూడా బాగుంటుంది. ఉద్యోగం చేసి సంపాదించే మహిళలు అయినా, ఇంటి పట్టున ఉంటూ కుటుంబ యోగక్షేమాలు చూసుకునే గృహిణులకు అయినా ఇదే సూత్రం వర్తిస్తుంది. అయితే, ఒక వయసు వచ్చేసరికి అందరిలోనూ అనారోగ్య సమస్యలు తలెత్తడం సహజం. హార్మోన్ల అసమతుల్యత, పోషకాహార లోపం, ఒత్తిడి తదితర సమస్యలు వారిని అనారోగ్యానికి చేరువ చేస్తుంటాయి. అయితే, శారీరకంగా బలంగా ఉన్నప్పుడే మానసికంగా దృఢంగా ఉండగలం. నడి వయసుకు వచ్చాక మహిళలు అనారోగ్యంతో సావాసం చేయొద్దంటే ఈ ఐదు విటమిన్లు రోజువారీగా అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు నిపుణులు.

విటమిన్ డి3

దీని లోపం వల్ల ప్రీ మెన్‌స్ట్రువల్ సిండ్రోమ్, పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్, ఇన్సులిన్ తగ్గడం, రుతుచక్రంలో మార్పులు, సమస్యలు వస్తాయి. ఉదయాన్నే సూర్యరశ్మి శరీరానికి తాకితే విటమిన్ డి3 పుష్కలంగా లభిస్తుంది. అంతేకాదు, సాల్మన్ చేపలు, గుడ్లు, పాలు, పాల ఉత్పత్తులకు రెగ్యులర్ డైట్‌లో చోటివ్వడం వల్ల కూడా విటమిన్ డి3 శరీరానికి అందుతుంది.

విటమిన్ సి

విటమిన్ సి లోపంతో బాధపడేవారికి ప్రొజెస్టిరాన్ ఉత్పత్తి సరిగ్గా ఉండదు. సంతానోత్పత్తి సమస్యలు కూడా వచ్చే ప్రమాదం ఉంది. నిమ్మకాయ, నారింజ, ఆరెంజ్ వంటి పుల్లటి పండ్ల నుంచి విటమిన్ సి లభిస్తుందని అందరికీ తెలిసిందే. వాటితోపాటు బ్రకోలి, టమాట, క్యాప్సికమ్ నుంచి కూడా శరీరానికి విటమిన్ సి అందుతుంది. జామకాయలు తరచూ తినడం మంచిది. ఇది చర్మ సంరక్షణకూ సహకరిస్తుంది.

విటమిన్ బి12

ప్రస్తుతం ఎక్కువమంది విటమిన్ బి12 లోపాన్ని ఎదుర్కొంటున్నారు. ఇది లోపిస్తే.. ఎర్ర రక్త కణాల ఉత్పత్తి మందగిస్తుంది. థైరాయిడ్ సమస్యలు వస్తాయి. మాంసం, చేపలు, గుడ్లు ఎక్కువగా తీసుకుంటే విటమిన్ బి12 లోపం నుంచి బయటపడవచ్చు.

విటమిన్ బి9

విటమిన్ బి9 లోపంతో గర్భధారణ, సంతానోత్పత్తిలో సమస్యలు ఎదురవుతాయి. ఆకుకూరలు, కూరగాయలు, తృణధాన్యాలు తీసుకుంటే విటమిన్ బి9 పుష్కలంగా అందుతుంది.

విటమిన్ బి6

విటమిన్ బి6 లోపం ఉన్న మహిళల్లో ప్రీ మెన్‌స్ట్రువల్ సిండ్రోమ్, ప్రీ మెన్‌స్ట్రువల్ డైస్ఫోరిక్ డిజార్డర్, అడ్రినల్ గ్రంథి సమస్యలు కనిపిస్తాయి. ఈ విటమిన్ లోపం కారణంగా నిద్రలేమి సమస్య వస్తుంది. మెదడు ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. అరటిపండ్లు, ఆలుగడ్డలు, చికెన్ తినడం వల్ల విటమిన్ బి6 లభిస్తుంది.



సత్తువ పిండి

మన పెద్దలకు సత్తుపిండి ప్రయోజనాలు బాగా తెలుసు. అందుకే వాళ్లు తరచుగా సత్తుపిండిని ఆహారంగా తీసుకునేవాళ్లు. ఇప్పటికీ తెలంగాణ సహా కొన్ని రాష్ట్రాల్లో గ్రామీణుల ఆహారంలో సత్తుపిండి ఓ భాగమే. పేదవాళ్ల ప్రొటీన్ల భాండాగారంగా భావించే సత్తుపిండి ప్రయోజనాలను ఇప్పటితరం అంతగా పట్టించుకోవడం లేదు. వీర శివాజీ మెచ్చిన ఈ సహజమైన ప్రొటీన్ పొడి అచ్చంగా భారతీయ ఆహారమే.



సత్వర శక్తి

సత్తుపిండి శరీరానికి వెంటనే శక్తిని ప్రసాదిస్తుంది. 100 గ్రాముల సత్తుపిండిలో ప్రొటీన్లు 25 నుంచి 30 గ్రాముల వరకు ఉంటాయి. అలా శాకాహారులకు నాణ్యమైన ప్రొటీన్లను ప్రసాదిస్తుంది. అంతేకాదు ఇందులో ఫైబర్ కూడా ఎక్కువే. ఇది మన కడుపును శుద్ధిచేస్తుంది. గ్యాస్, ఎసిడిటీ, మలబద్ధకంతో బాధపడుతున్న వారికి సత్తుపిండి మంచి ఆహారపదార్థం.

అందరి ఆహారం

సత్తుపిండిలో ట్యాగ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయులు తక్కువగా పెరుగుతాయి. అలా ఇది డయాబెటిస్ ఉన్నవాళ్లకూ మంచిదే. సోడియం తక్కువ ఉండటంతో అధిక రక్తపోటు ఉన్నవారు కూడా ఆరగించవచ్చు. క్యాల్షియం, ఐరన్, మాంగనీస్, మెగ్నీషియం, ఎ, సి విటమిన్లు కూడా శరీరానికి అందుతాయి. 25 గ్రాముల సత్తుపిండిలో 100 క్యాలరీలు ఉన్నప్పటికీ, దీని ప్రయోజనాలతో పోలిస్తే క్యాలరీల సమస్య పెద్దది కాదు. కండరాలకు శక్తినిస్తుంది కాబట్టి, పెరిగే పిల్లలకూ సత్తుపిండి గొప్పదే.

ఆహారంలో

బీహార్, జార?ండ్ రాష్ట్రాల్లో సత్తుపిండితో లిట్టి అనే వంటకం చేస్తారు. కూరగాయలు జోడించి పరాఠాలు, ఉప్మా చేసుకోవచ్చు. సత్తుపిండికి ఉల్లిపాయలు కలిపి పకోడీలుగా వేసుకోవచ్చు. సత్తుతో లడ్డూలు, మామిడిపండు రసంతో స్మూతీ, సత్తు కబాబ్‌లు కూడా చేస్తారు. ఇక సత్తుపిండికి కొబ్బరి తురుము, డ్రై ఫ్రూట్స్, శనగపిండి, నెయ్యి, చక్కెర, యాలకుల పొడి లాంటివి చేర్చి చేసే సత్తు పంజిరి రుచిగా ఉంటుంది. నీళ్లు కలిపిన సత్తుపిండి ముద్దకు చక్కెర లేదంటే ఊరగాయ కలుపుకొని ఉపాహారంగానూ ఆరగించవచ్చు. మళ్లీ మధ్యాహ్నం వరకు కడుపులో ఎలుకలు ఉరుకులాడవు.

పానీయంగా

శనగలను ఇసుకలో వేయించి, ఆ తర్వాత వాటిని జల్లెడపడతారు. వీటిని పిండిగా మారుస్తారు. సత్తుపిండి అంటే ఇదే. సత్తుపిండిని బెల్లంతో కలుపుకొని గానీ, ఉప్పు, వేయించిన జీలకర్ర పొడితో కలుపుకొని గానీ తాగితే ఆరోగ్యానికి మంచిది. సత్తు షర్బత్ ఎండాకాలంలో శరీరానికి చల్లదనాన్ని ఇస్తుంది. నిమ్మరసం, పుదీనా ఆకులు కూడా జోడించుకోవచ్చు. ఇది శక్తిదాయిని.

మితం తప్పొద్దు

మంచిదని చెప్పి సత్తుపిండిని ఎక్కువగా తింటే కడుపులో గ్యాస్ సమస్య తలెత్తుతుంది. కాబట్టి, గ్యాస్ట్రిక్ సమస్యలు ఉన్నవాళ్లు మితంగా తినాలి. పిత్తాశయంలో రాళ్లు ఉన్నవాళ్లు సత్తుపిండి తినకూడదు. కిడ్నీల్లో రాళ్లు ఉంటే డాక్టర్ సలహా తీసుకోవాలి. ఇక శనగలంటే అలర్జీ ఉన్నవాళ్లు, సత్తుపిండి అరిగించుకోలేని వాళ్లు కూడా సత్తుకు దూరంగా ఉంటే మంచిది.

గోధుమ పిండికి ఇవి కలిపితే టేస్టీ, హెల్థీ రోటీలు రెడీ..!

బరువు తగ్గాలనుకునే వారు రైస్ పక్కనపెట్టి రోటీలు తినడం సర్వసాధారణం. గోధుమ పిండితో చేసే రోటీలు, చపాతీలకు బదులు ఈ పిండిలో పోషకాలతో కూడిన పలు రకాల పొడులు, పిండి కలపడం ద్వారా మెరుగైన ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. గోధుమ పిండితో చేసే రెగ్యులర్ రోటీలను కొద్దిపాటి మార్పులతో రుచిగా, హెల్థీగా తయారుచేసుకోవచ్చు

గోధుమ పిండిలో పోషకాల గనిగా పేరొందిన మునగాకు పొడిని మిక్స్ చేస్తే ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కప్పు గోధుమ పిండిలో కేవలం ఒక స్పూన్ మునగాకు పొడి కలిపితే రోటీలు ఆకుపచ్చ వర్ణంలో పోషకాలతో నిండిఉంటాయి. మునగాకులో ఉండే విటమిన్ ఏ, పాలకూరలో కంటే మూడు రెట్లు అధికం. ఇందులో ఉండే అధిక ఫైబర్, యాంటీఆక్సిడెంట్ క్లోరోజెనిక్ యాసిడ్ కారణంగా బరువు నియంత్రిస్తుంది.

మునగాకు పొడితో పాటు యాంటీఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ పదార్థాలు పుష్కలంగా ఉండే పసుపును వాడటం కూడా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆటాలో ఒక కప్పు పిండికి స్పూన్ పసుపు కలిపితే రోటీలు బంగారు వర్ణంలో మెరుస్తూ అద్భుత రుచినీ అందిస్తాయి. ఆర్థరైటిస్, జీర్ణ సమస్యలు, కుంగుబాటు, అలర్జీలకూ పసుపు దివ్యౌషధంగా పనిచేస్తుంది. పప్పు, కర్రీస్‌కు కూడా పసుపు మంచి రుచిని అందిస్తుంది. ఇక రోటీలు టేస్ట్‌గా, ఆరోగ్య ప్రయోజనాలను అందించేలా ఉండాలంటే వీటిని మిక్స్ చేస్తే బెటర్..

మునగాకు పొడి ,పసుపుజి,మెంతి పొడి

వాముజి,అవిసె గింజలు

ఇద్దరిలో ఒకరు ఎందుకలా

హలో జిందగీ. కవల పిల్లలు పుట్టినప్పుడు ఒకరు బలహీనంగా మరొకరు బలంగా, ఒకరు ఆరోగ్యంగా మరొకరు సమస్యలతో పుట్టడానికి కారణం ఏమిటి? కవల పిల్లలు కడుపులో ఉన్నప్పుడు వాళ్లు చక్కటి ఆరోగ్యంతో పుట్టాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? తెలుపగలరు.

ఓ పాఠకురాలు

కవల పిల్లల్లో ఒకరు బలంగా, ఇంకొకరు బలహీనంగా ఉండటానికి రకరకాల కారణాలు ఉంటాయి. ముఖ్యంగా వాళ్లు ఒకే అండం నుంచి ఏర్పడ్డారా లేదా రెండు అండాల నుంచి ఏర్పడ్డారా అన్నది ముఖ్యం. వంశపారంపర్యం ఉన్నవాళ్లకు రెండు వేర్వేరు అండాల నుంచి పిండాలు ఏర్పడతాయి. దానివల్ల ఇద్దరు పిల్లలూ కొంత ఆరోగ్యంగా ఉండటానికి అవకాశం ఉంది. కానీ ఒకే అండం నుంచి ఏర్పడి ఒకే మాయ, ఉమ్మనీరు పంచుకుంటే మాత్రం ఎక్కువ శాతం ఒకరు బలహీనంగా ఉంటారు. ఐవీఎఫ్‌లాంటి విధానాల్లో పిండం ఏర్పడితే ఇలాంటి పరిస్థితే ఎదురవుతుంది. ముఖ్యంగా ఒకే మాయలో ఉన్నప్పుడు ఇద్దరికీ రక్త ప్రసరణ సమానంగా ఉండదు. ఒకరికి ఎక్కువ, మరొకరికి తక్కువ అందుతుంది. అలాగే ఒక బిడ్డ నుంచి మరో బిడ్డకు రక్తం వెళ్లే పరిస్థితులూ ఉంటాయి.

అలాంటప్పుడు మొదటి బిడ్డ గుండె బలహీనంగా ఉంటుంది. ఇవి మాత్రమే కాదు, బిడ్డ ఏర్పడటంలోనూ రకరకాల ఇబ్బందులు తలెత్తుతాయి. తల్లికి కూడా హైబీపీ వచ్చే అవకాశాలు ఉంటాయి. ప్రీ మెచ్యూర్ డెలివరీ అయ్యే అవకాశాలూ ఎక్కువే. అలాగే డెలివరీ సమయంలో రక్తం ఎక్కువగా పోతుంది. ఇద్దరు బిడ్డలకు సరిపడా పెద్దగా సాగిన గర్భాశయం తిరిగి సాధారణ స్థితికి రావడానికి సమయం పడుతుంది. అందుకే, కడుపులో కవలలు ఉన్నప్పుడు డాక్టర్ చెప్పిన సూచనలను జాగ్రత్తగా పాటించాలి. ముఖ్యంగా చిన్నపిల్లలకు అత్యవసరమైన ఎన్ఐసీయూ సదుపాయం ఉండే ఆసుపత్రులకు అందుబాటులో ఉండాలి. మొత్తంగా చెప్పాలంటే సాధారణ గర్భం కంటే మరింత జాగ్రత్తగా ఉండటం ద్వారా కొంతవరకూ కాంప్లికేషన్లను అధిగమించవచ్చు.

డాక్టర్ పి. బాలాంబ సీనియర్ గైనకాలజిస్ట్

పేగులు బాగుండాలంటే..

ఆయాసం, వాంతులు, మలబద్ధకం, గ్యాస్, అవాంఛితంగా బరువు పెరగడం, బరువు తగ్గడం, నిద్రలేమి, అలసట ఇవన్నీ పేగుల అనారోగ్యాన్ని సూచిస్తాయి. ఇక పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో ప్రొబయోటిక్ ఆహార పదార్థాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి. వాటికోసం ఎక్కడో వెతకాల్సిన పన్లేదు. మన వంటల్లోనే ఉన్నాయి.

రసం: పప్పు, చింతపండు, మూలికలు, సుగంధ ద్రవ్యాలు రసం తయారీకి ముడిసరుకులు. వీటిలో ఎ, సి విటమిన్లు, మెగ్నీషియం, ఇనుము, కాల్షియం సమృద్ధిగా ఉంటాయి. రసంలో పీచు పదార్థాలూ ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థకు గొప్పగా ఉపయోగపడతాయి.

కఢీ: దీన్ని శనగపిండితో చేస్తారు. ఇందులో పుష్కలంగా ఉండే మెగ్నీషియం, ఫైబర్ పేగుల ఆరోగ్యానికి అత్యవసరం. కడుపునొప్పి, మలబద్ధకం, బరువు తగ్గడానికి వంటింటి చిట్కా కఢీ.

మెంతికూర: బరువు తగ్గడం, మలబద్ధకం లాంటి పేగులకు సంబంధించిన సమస్యలలో మెంతులు ఎంతో సహాయకారి. ఈ ఆహార పదార్థాలకు అదనంగా వ్యాయామం, యోగా, తగినన్ని నీళ్లు పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తాయి.

ముగ్గురు తేజో మూర్తులు !

హైదరాబాద్,నేటిధాత్రి:
ఆగస్ట్ 6కు ఓ ప్రత్యేకత ఉంది. అనేక ప్రత్యేకతలే ఉన్నాయని చెప్పుకోవాలి. ఓ ముగ్గురు మహానుభావులను స్మరించుకునే రోజు. ముగ్గురికి తెలంగాణకు ప్రత్యేక అనుబంధం ఉంది. ఈరోజే తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశకర్ జయంతి. ఆయనకు తెలంగాణ వ్యాప్తంగా నివాళి అర్పిస్తున్నారు. అలాగే ఉద్యమకవి గద్దర్ వర్ధంతి కూడా ఆగస్ట్ 6 కావడం గుర్తు చేసుకోవాలి. కేంద్రమాజీమంత్రి సుష్మాస్వరాజ్ కూడా ఆగస్ట్ 6ననే గతించారు. ఈ ముగ్గురూ విభిన్న కోణాల్లో ప్రముఖులుగా పేరొందారు. ముగ్గురికీ తెలంగాణతో అనుబంధం ఉంది. జీవితాంతం తెలంగాణ కోసం పరితపించిన వ్యక్తి స్వర్గీయ ప్రొఫెసర్ జయశంకర్ సార్. దురదృష్టం ఏమంటే..ఆయన తెలంగాన ఏర్పాటుకు చూడకుండానే కన్నుమూశారు. ఆజన్మ బ్రహ్మచారిగా ఆయన తన జీవితాతం తెలంగాణ కోసం పరితపంచారు. అందుకోసం పోరాడారు. 1934 ఆగస్ట్ 6న ఆయన ఉమ్మడి వరంగల్ జిల్లాలో జన్మించారు. తెలంగాణను ఎపిలో విలీనం చేయడాన్ని జీర్ణించుకోలేక..తెలంగాణ ఏర్పాటు లక్ష్యంగా జీవితాంతం
పోరాడిన మహానుభావుడు. అందుకోసం పెళ్లి కూడా చేసుకోకుండా బ్రహ్మచారిగానే ఉండిపోయారు. ఆయన జీవితం నేటి తరాలకు స్ఫూర్తిదాయకం. ఇకపోతే తెలంగాణ ఏర్పాటుకు పూర్తి మద్దతు తెలిపిన బిజెపి నాయకురాలు సుష్మాస్వరాజ్. తెలంగాణ బిల్లు పార్లమెంటు ముందుకు వచ్చినప్పుడు బిజెపి పక్ష నేతగా పూర్తి స్థాయిలో మద్దతు ఇచ్చారు. బేషరతు మద్దతుతో తెలంగాణ ఆవిర్భావానికి అండగా నిలబడ్డారు. చిన్నమ్మగా తెలంగాణ ప్రజలకు సుపరిచితురాలు. ఆమె అండవల్లనే ఇవాళ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రగా అవతరించడానికి కారనమయ్యారు. 2019 ఆగస్ట్ 6న ఆమె హఠాన్మరణం చెందారు. జీవితాంతం విలువల కోసం పోరాడిన మహిళగా భారతదేశ చరిత్రలో నిలిచి పోయారు. ఇక ప్రజాయుద్ధనౌక గద్దర్ గతేడాది ఆగస్ట్ 6న ఆస్పత్రిలో కన్నుమూశారు. ఆయన తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించారు. గద్దర్ పేరు తెలియని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు. తాడిత, పీడిత జనం కోసం జీవితాంతం కాలుకు గజ్జెకట్టిన మహానుభావుడాయన. గద్దర్ నిజంగానే ఓ యుద్ధనౌక.. పీడిత ప్రజల చేతుల్లో ఆటంబాంబుగా పాటను పేల్చారు.పాటలతో..మాటలతో ప్రజల చేతిలో పాశుపతాస్త్రం గా మారారు. పాటలతో ప్రపంచంలో ఉద్యమాన్ని సృష్టించవచ్చని నిరూపించిన మహానుభావుడాయన. పాటతో తెలంగాణ ఉద్యమాన్ని ఉర్రూతలూగించి...ఎందరో ఉద్యమ కారులకు ఊపిరిలూదారు. తెలంగాణ ఏర్పాటు వల్ల నష్టం లేదని.. ఈ ప్రాంత ప్రజల బాగుపడతారని భ్రమించి..కాళ్లకు గజ్జెకట్టి ఉద్యమించిన ఉద్యమ సూరీడు గద్దర్. తెలంగాణ వస్తే జీవితాలు బాగుపడతాయని భావించి..తరవాత మోసపోయామని.. దొరతల చేతుల్లోకి తెలంగాణ జారిపోయిందని బాధపడ్డ గద్దర్ మరో పోరాటం అవసరముందని పదేపదే చెబుతూ వచ్చారు. మరోమారు పోరాటం చేయాల్సిన అసవరం ఉందని గజ్జెకడతానని అంటూ ఉండేవారు. ఈ ఎన్నికల్లో పోటీ చేస్తానని ప్రకటించారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత ఎందరో పోరాయ యోధులు కనుమరుగుయ్యారు. వారిని తెమరుగు చేశారు. వారికి గౌరవం దక్కకుండా చేశారు. అందులో గద్దర్ కూడా ఉన్నారు. ఆయనను కనీసంగా కూడా గౌరవించుకోలేక పోయాం. పోరాటంలో చివరికంటూ రాజీపడకుండా సాగి..చివరకు తనకు తెలియకుండానే పోరాటంలో అలసి పోయాడీ ఉద్యమసూరీడు. మనతో ఉంటూనే.. మనకు అందనంత దూరంలో కానరాని లోకాలకు ఇంత తొందరగా వెళ్లి పోతారని ఎవ్వరూ నమ్మడం లేదు.పోరు తెలంగాణమా అంటూ ఉద్యమాన్ని ఉరకలెత్తించినవాడు. పొదుస్తున్న

పొద్దు మీద నడుస్తున్న కాలాన్ని చూసినవాడు. ఆయన నమ్మిన సిద్ధాంతం వేరు కావొచ్చు. నడిచిన బాట విభిన్నం కావొచ్చు.కాని ఆయన మానవతావాది. కుల, మత, లింగ వివక్షతలతో మనుషుల మధ్య లేచిన అడ్డుగోడలు కూలిపోవాలని కడదాకా కలలు గన్న భావుకుడు. ఆధ్యాత్మికత, దైవం పట్ల ఆయన అభిప్రాయాలేవైనా అందరినీ ఆయన అమితంగా ప్రేమించాడు. అందరూ ఆయన్ని వెర్రిగా అభిమానించారు. విప్లకారుడే అయినా...ప్రజలంతా బాగుపడాలన్న సమవర్తి ఆయన. ఎవరిపట్లా ఆయనకు వ్యతిరేకత లేదు. ఎదుటి వారి అభిప్రాయాన్ని గౌరవించే సంస్కారం ఆయనది. ఎంతో చనువుగా, ఆప్యాయంగా తన సమయాన్ని ప్రతి ఒకరితో పంచుకునే స్వభావం ఆయనది. పేద దళిత కుటుంబంలో పుట్టి, ప్రజాగాయకుడై, గోచీ, గజ్జె కట్టుతో పాటను ఫిరంగిలా పేల్చి, పీడితజనుల కోసం నిరంతరం కొట్లాడిన ధీశాలి గద్దర్. ఆయన భౌతికంగా లేకపోయినా, ఆయన పాట జాతి గుండెల్లో స్ఫూర్తి రగిలిస్తూనే వుంటుంది. 'అమ్మా తెలంగాణమా' అంటూ ఆకలి కేకల గానమా' అంటూ సాగిన పాటల తూటా అర్ధంతరంగా గతేడాది మూగ బోయింది. దగాపడిన బతుకుల పక్షాన నిలబడ్డ ఈ యుద్ధనౌక తుదిపోరాటం చేయకుండానే ఆగిపోయింది. కష్టజీవుల కన్నీళ్ల విలువ ఏంటో తెలిసిన ఉద్యమ దీప్తి మన గద్దర్. శ్రామికుల స్వేదం లెక్కగట్టలేమని పసిగట్టి, గోచీ గొంగడి కట్టి, కర్రచేతబట్టి, కాలికి గజ్జెకట్టి నిరతంరం పోరాడిన యోధుడు ఆయన. తన ఆటాపాటలతో ప్రజల తలలో నాలుకలో..మావాడు గద్దర్ అనిపించుకుని ...మంచితనమనే మూటను పట్టుకుని పోయాడు. తూటాలను గుండెల్లో దాచుకుని కూడా గుండెనిబ్బరం కోల్పోకుండా పోరాడిన నిఖార్సయిన ఉద్యమ బిడ్డ మన గద్దర్. పాటను ప్రజల నోళ్లలో నిరంతరం నానేలా చేసిన గద్దర్ అనన్య సామాన్యుడు. అప్పటికప్పుడు ఆశువుగా పదాలల్లి, పాటలను ఈటెలుగా మార్చి విసిరిన ధీశాలి. కోట్లమంది గొంతుకై ఊరూరా ఉద్యమాన్ని ఉరక లెత్తించిన తొలితరం ప్రజా గాయకుడు గద్దర్. ప్రజల భాషను..ప్రజల మాటలను తన పాటలతో ఈటెలుగా మలచిన అరుదైన కవి గద్దర్. చిన్నిచిన్న పదాలే ఆయన పాటకు చరణాలు. అందుకే ప్రజల్లోకి పాటను చొచ్చుకుపోయేలా చేశారు. సాహిత్యంలో ఇదో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిన సందర్భం. సాహిత్య గమనాన్ని తనవైపు తిప్పుకున్న అరుదైన కవి ఆయన. తన జీవితకాలం ప్రజల కోసమే బతికిన ప్రజా గాయకుడు గద్దర్.. తన సహజసిద్ధ పాటతో తూటాలను పేల్చి ముందుకు దూకారు. నక్సల్‌బరీ ఉద్యమంలోనూ గద్దర్‌ది విడదీయలేని బంధం. పీపుల్స్ వార్ ఉద్యమం ఉధృతంగా ముందుకు సాగి..దొరల గుండెల్లో గునపాలు దింపింది. నిజాం పాలనకు వ్యతిరేకంగా వచ్చిన మా భూమి సినిమాలో గద్దర్ బండెనక బండి కట్టి పదహారు బండ్లు కట్టి.. ఏ బండ్లే పోతవు కొడుకో నైజాము సర్కరోడా' అనే పాటను గద్దర్ స్వయంగా పాడిన పాట దేశమంతా మార్మోగింది. గ్రామాల్లో జరుగుతున్న అన్యాయాలను, అక్రత్యాలను ఎదురించడంతో పాటు ప్రజలను, ప్రత్యేకించి దళితులను మేల్కొలిపేందుకు వారిని చైతన్య పరచేందుకు జననాట్యమండలి వేదికగా చేసిన కృషి ప్రజల్లో చైతన్యదీప్తిని నింపింది. ప్రజా సమస్యలపై పోరాటం చేయడమేకాకుండా.. తనదైన పాటలతో అందరిని కదిలించిన గొప్ప ప్రజా గాయకుడు గద్దర్. గద్దర్ ప్రసంగాలు, పాటలు ప్రజలలో స్ఫూర్తి నింపాయి. అట్టడుగు వర్గాలకు గొంతుకై నిలిచారు. మీ పాటనై వస్తున్నానమ్మో..' అంటూ పాటకు మరణం లేదని, పోరాటమే పాట లక్ష్యమని గద్దర్ వర్ణించారు. 'పొదుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా.. పోరు తెలంగానమా' అనే పాట ఉద్యమంలో మరింత ఊపునిచ్చింది. తన గళంతోనే సమస్యలపై పోరాటాన్ని సాగించారు. ప్రజల్లో ప్రత్యేక రాష్ట్ర కాంక్షను,పోరాట పటిమను మేల్కొలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో గద్దర్ పాటలేని కార్యక్రమం ఉండేది కాదు. అంతలా ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించారు. తెలంగాణ ఏర్పడ్డాక కూడా దగా పడ్డదని, దొరల చేతుల్లో బందీ అయ్యిందని ఆవేదన చెందుతూనే కన్నుమూశారు.

విమర్శలను పట్టించుకోని బీఆర్ఎస్

హైదరాబాద్,నేటిధాత్రి:
మొన్నటి బడ్జెట్ కేటాయింపుల తరవాత బిజెపి నేతలు అభాసు పాలయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎదురుదాడికి దిగినా అది పెద్దగా పేలలేదు. కేంద్రం నుంచి ఎలాంటి పనులు చేయించలేకపోతున్నారన్న విమర్శలను బిజెపి నేతలు ఎదుర్కొంటున్నారు. రహదారుల విస్తరణ కావచ్చు, జిఎస్టీ కావచ్చు.. నిధుల కేటాయింపు కావచ్చు..పలు అంశాలపై బిజెపి మౌనంగా ఉంటోంది. దీనిని కప్పి పుచ్చుకునేందుకు అడపాదడపా కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకు పడుతున్నారు. అయితే వాటిని కాంగ్రెస్ కూడా తిప్పికొడుతోంది. కేంద్రం నుంచి ఎలాంటి కేటాయింపులు లేకపోవడంపై అసెంబ్లీ తీర్మానం కూడా ఆమోదించింది. అయితే ఇందుకు భిన్నంగా ఇప్పుడు బిఆర్ఎస్ ఇంటాబయటా పోరాటాన్ని ఉధృతం చేస్తోంది. ఎమ్మెల్యేల చేరిక, రుణమాఫీ మొదలు ఆరు గ్యారెంటీలపై గట్టిగా పోరాటానికి
దిగుతోంది. పోరాడితే పోయేదేమీ లేదన్న భావనలో బిఆర్ఎస్ ఉంది. అనేక అవినీతి అక్రమాల కేసుల, ఫోన్ ట్యాపింగ్, విద్యుత్ కమిషన్ విచారణల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు నానా తంటాలు పడుతోంది. అందుకే బిఆర్ఎస్ ఎదురుదాడిని ఎంచుకుంది. అసెంబ్లీలో అయినా బయట అయినా తెలంగాణలో అధికార పార్టీపై విరుచుకుపడుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం, పార్లమెంట్ ఎన్నికల్లో ఘోర పరాజయం, సగం స్థానాల్లో డిపాజిట్లు కోల్పోవడం, కేసీఆర్ ఫీల్డ్‌లోకి వచ్చేందుకు తటపటాయించడం, ఎమ్మెల్యేలు వరుసగా పార్టీ మారడం వంటి ఎన్ని ఎదురు దెబ్బలు తగిలినా బీఆర్ఎస్ .. కాంగ్రెస్ పై పోరాటంలో వెనక్కి తగ్గడంలేదు. బీఆర్ఎస్ పని అయిపోయిందని ఎంత మంది చెబుతున్నా.. ఆ పార్టీ మాత్రం.. పూర్వ వైభవం సాధిస్తామన్న నమ్మకంతోనే ఉంది. క్యాడర్ కు ధైర్యం కల్పిస్తున్నారు. భవిష్యత్ తమదేనని బీఆర్ఎస్ పని అయిపోలేదని చాటేలా చేస్తున్నారు. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై రకరకాల కారణాలతో బీఆర్ఎస్ విరుచుకుపడుతోంది. ఆరు గ్యారంటీల అమలు దగ్గర నుంచి రుణమాఫీ వరకూ... శాంతి భద్రతల నుంచి పెట్టుబడుల వరకూ ప్రతి విషయంలోనూ సందు దొరికితే ప్రభుత్వాన్ని ఇరుకున పెడుతున్నారు. కానీ తామే ప్రధాన ప్రతిపక్షమని..దానికి పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన ఓట్లు, సీట్లే సాక్ష్యమని వాదిస్తున్నారు. రోడ్డు ఎక్కి పోరాడిన సందర్భాలు కల్పించుకుంటున్నారు. పోరాటాల విషయంలో బీజేపీ వెనుకబడిపోవడం ఆ పార్టీ క్యాడర్ కూడా ఆశ్చర్యపోతోంది. ఆరిపోయే దీపానికి వెలుగు ఎక్కువ అని బీఆర్ఎస్ గురించి వమర్శలు మాత్రం చేస్తున్నారు. అయితే బీజేపీలో అంతర్గత పోరాటాల వల్ల.. పార్టీ ముఖ్య నేతల మధ్య సఖ్యత లేకపోవడం వల్లనే పార్టీ నిస్తేజంగా మారిందని అనే వారు ఎక్కువగా ఉన్నారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు కేంద్ర మంత్రులుగా ఉన్నారు. వీకెండ్స్ లో తప్ప పార్టీ కార్యక్రమాలను పట్టించుకునే పరిస్థితుల్లో లేరు. ఈటల రాజేందర్ చొరవ తీసుకుని బాధ్యత తీసుకుంటే చాలా మంది సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. మరో వైపు బీజేపీలో బీఆర్ఎస్ పార్టీ విలీనం లేదా, పొత్తులు ఖాయమన్న ప్రచారం కొంత కాలంగా జరుగుతోంది. అందులో ఎంత నిజముందో ఆ రెండు పార్టీల ముఖ్య నేతలకే తెలియాలి. కానీ ఆ ప్రచారం మాత్రం గట్టిగా సాగాలని వారు కోరుకుంటున్నారు. అందుకే విలీనం, పొత్తుల వార్తల్ని ఖండించడం లేదు. అసలు స్పందించడం లేదు. ఇలా ప్రచారం జరగడంతో బీజేపీ క్యాడర్ లో గంద రగోళం ఏర్పడుతోంది. అలాంటి పరిస్థితే వస్తే.. ఎవరు ఎవరి మీద స్వారీ చేస్తారోనని కంగారు పడుతున్నారు.

గోదాముల సంఖ్య పెరిగినా సమస్యలే

పెరిగిన పంటల దిగుబడితో స్థల సమస్య

హైదరాబాద్,నేటిధాత్రి:
తెలంగాణ ఏర్పడ్డ తరవాత ప్రభుత్వం ఆయా జిల్లాల్లో పెద్ద ఎత్తున గోదాముల నిర్మాణాన్ని చేపట్టింది. గోదాముల సంఖ్యను భారీగా పెంచింది.అయినా పంట ఉత్పత్తులు పెరగడంతో గోదాములు మాత్రం ధాన్యంకు తగ్గట్లుగా సరిపోవడం లేదని తేలింది. ఇటీవల మిల్లర్లు కూడా ఇదే విషయంచెప్పారు. మిల్లుల్లో ధాన్యం మొలకెత్తుతున్న విషయాలను చూస్తున్నాం. ఇంతకాలం మభ్య పెడుతూ వచ్చిన పాలకుల తీరు తెలంగాణ ఏర్పడ్డ తరవాత తెలిసి పోయింది. గతేడాది, మొన్నీమధ్య ధాన్యం కొనుగోళ్లను గ్రామాల వారీగా చేపట్టిన తరవాత ఇంకా గోదాముల కొరత ఏర్పడుతోంది. పలు జిల్లాలో గోదాముల సౌకర్యం లేకపోవడం కారణంగా కందుల కొనుగోళ్లపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ సమస్యను పక్కన పెట్టి చూపడంతో ప్రైవేట్ వ్యాపారులు ఇదే అదనుగా రైతుల నుంచి తక్కువ ధరలకు కందులు కొనుగోళ్లు చేస్తున్నారు. జిల్లాలో పండే కంది పంటను దృష్టిలో ఉంచుకుని ముందస్తుగా కనీస జాగ్రత్తలు పాటించినట్లైతే ఇప్పుడు ఇటువంటి ఇబ్బందులు ఉండేవి కావని రైతు నాయకులు అంటున్నారు. అయితే గోదాముల సంఖ్య పెంచినా లెక్కకు మిక్కిలి పంటలు వస్తున్నాయని మార్క్‌ఫెడ్ అధికారులు అంటున్నారు. అయినా రైతులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకున్నారు. ఇక్కడి గోదాములు నిండిపోవడంతో రవాణా చేయడానికి అనుమతి ఇవ్వాలని మిల్లర్లు కోరుతున్నారు. గోదాములు నిండిపోవడంతో ఆరుబయటనే నిల్వ చేసుకోవాల్సి వచ్చింది. గోదాముల్లో నిల్వ చేయడంతో ఇక్కడ కొనుగోలు చేసిన పంటల నిల్వకు చోటు కరవైంది. కొనుగోలు చేసిన కందులను నిల్వ చేసుకునే విషయంలో అధికారులకు.. పాలకులకు ముందు చూపులేకుండా పోయింది. రవాణ ఖర్చులను దృష్టిలో పెట్టుకుని స్థానికంగా అందుబాటులో ఉన్న సీడబ్ల్యూసీ, ఎన్‌డబ్ల్యూసీ గోదాముల్లో నిల్వ చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం చెబుతుంది.

జయశంకర్ సార్‌కు బీఆర్ఎస్ నివాళి

హైదరాబాద్,నేటిధాత్రి:
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ సార్ తన జీవితాన్ని ధారబోసారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమ భావజాల వ్యక్తికి సార్ చేసిన కృషి అనిర్వచనీయమని చెప్పారు. స్వరాష్ట్ర సాధనలో దిక్సూచిగా నిలిచిన వారి కీర్తి అజరామరమని, స్ఫూర్తి మరచిపోలేనిదని తెలిపారు. తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆయనకు కేటీఆర్ ఘనంగా నివాళులర్పించారు. పుట్టుక మీది.. చావు మీది.. బతుకంతా తెలంగాణది అని కీర్తించారు. సార్ అడుగుజాడల్లోనే తెలంగాణ రాష్ట్ర పోరాటం సాగిందని, రాష్ట్ర ప్రగతి ప్రస్థానం కొనసాగుతున్నదని చెప్పారు. పుట్టుక మీది.. చావు మీది.. బ్రతుకంతా తెలంగాణది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని ధారబోసిన తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా మా ఘన నివాళులు. తెలంగాణ ఉద్యమ భావజాల వ్యాప్తికి జయశంకర్ సార్ చేసిన కృషి అనిర్వచనీయం. స్వరాష్ట్ర సాధనలో ఒక దిక్సూచిగా నిలిచిన వారి కీర్తి అజరామరమైనది.. వారి స్ఫూర్తి మరిచిపోలేనిది. సార్ అడుగుజాడల్లోనే తెలంగాణ రాష్ట్ర పోరాటం.. తెలంగాణ ప్రగతి ప్రస్థానం. జోహార్ జయశంకర్ సార్! జై తెలంగాణ అని కేటీఆర్ ట్వీట్ చేశారు.
ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ స్వరాష్ట్ర స్వాప్నికుడు, సిద్ధాంతకర్త, ఉద్యమ భావజాల వ్యాప్తికి
జీవితాంతం కృషి చేసిన మహనీయులని చెప్పారు. ఆయన చూపిన మార్గంలో, కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం సాకారమైందన్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో జయశంకర్ సార్‌ది ప్రత్యేక స్థానమని వెల్లడించారు. జయహో జయశంకర్ సర్.. పిడికిలెత్తి పలుకుతోంది తెలంగాణ జోహార్ అంటూ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇక జయశంకర్ సార్ జయంతిని హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి మండలిలో బీఆర్ఎస్ ఎల్పీ నేత మధుసూదనా చారి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, పార్టీ నేతలు దేవీ ప్రసాద్, వాసుదేవ రెడ్డి తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు.

ఢిల్లీ లిక్కర్ పాలసీ సీబీఐ కేసులో కీలక పరిణామం.

ఢిల్లీ,నేటిధాత్రి:
దేశ వ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ పాలసీ సీబీఐ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. రౌస్ అవెన్యూ కోర్టులో డిఫాల్ట్ బెయిల్ పిటిషన్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఉపసంహరించుకున్నారు. నిన్న రౌస్ అవెన్యూ కోర్టులో కవిత డిఫాల్ట్ బెయిల్ కేసు విచారణ వాయిదా పడింది. కవిత తరపు న్యాయవాదులు విచారణకు హాజరుకాకపోవడంతో జడ్జి కావేరి బవేజా అసహనం వ్యక్తం చేశారు. వాదనలకు రాకపోతే పిటిషన్ ఉపసంహరించుకోవాలని జడ్జి కావేరి బవేజా పేర్కొన్నారు. రేపటికి కేసును వాయిదా వేస్తూ కోర్టు తుది విచారణ జరుపుతామని తెలిపింది. రేపు విచారణ జరగనున్న నేపథ్యంలో ఈ రోజే కేసును కవిత న్యాయవాదులు ఉపసంహరించుకున్నారు.
సీబీఐ చార్జ్ షీట్‌లో తప్పులు ఉన్నాయని కవిత డిఫాల్ట్ బెయిల్‌కు అర్హురాలని జూలై 6న కవిత న్యాయవాదులు డిఫాల్ట్ బెయిల్ పిటిషన్ వేశారు. చార్జ్ షీట్లో తప్పులేవి లేవని సీబీఐ తెలిపింది. ఇప్పటికే సీబీఐ చార్జ్ షీట్‌ను జూలై 22న కోర్టు పరిగణనలోకి తీసుకుంది. ఆగస్టు 9న చార్జ్ షీట్‌పై రౌస్ అవెన్యూ కోర్టు విచారణ జరపనుంది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇప్పట్లో తీహార్ జైలు నుంచి బయటికి వచ్చే మార్గాలు ఏ మాత్రం కనిపించట్లేదు. ఇప్పటికే బెయిల్ పిటిషన్‌ను పలుమార్లు పక్కనెట్టిన రౌస్ అవెన్యూ కోర్టు.. సోమవారం నాడు డీఫాల్ట్ బెయిల్ పిటిషన్ విచారణను వాయిదా వేసింది. ఇవాళైనా విచారణకు వస్తుందనుకుంటే.. రౌస్ అవెన్యూ కోర్టులో డిఫాల్ట్ బెయిల్ పిటిషన్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఉపసంహరించుకున్నారు.

రేషన్ బియ్యం అక్రమాలకు చెక్

ఆదార్ అనుసంధానంతో ప్రయోజనం

హైదరాబాద్,నేటిధాత్రి:
రేషన్ సరుకులు పక్కదారి పట్టకుండా పకర్బందీగా ఏర్పాట్లను ప్రభుత్వం రూపొందించింది. సబ్సిడీ బియ్యం పక్కదారి పట్టకుండా ఆధార్ అనుసంధానంతో పాటు సీసీ కెమెరాలను, బయోమెట్రిక్ విధానం అములు చేస్తున్నారు. కొందరు అధికారులు, రేషన్‌డీలర్లు పేదల బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నట్లు ప్రభుత్వ సర్వేల్లో తేలింది. మొత్తం సరుకులను డీలర్లు మిగులు చూపకుండా బ్లాక్ మార్కెట్‌కు తరలించి సొమ్ము చేసుకుంటున్నారని ప్రభుత్వం దృష్టికి వచ్చింది. వాస్తవానికి ప్రతి రెవెన్యూ అధికారులు రేషన్ దుఖానాలను సందర్శించి మిగిలిన సరుకులు నిలువ ఉన్నాయో లేదో వాటిని పరిశీలించి మిగిలిన సరుకులు వచ్చే నెలకు కేటాయింపు చేయాల్సి ఉంటుంది. కానీ అధికారుల పర్యవేక్షణ లోపించడంతో సబ్సిడీ బియ్యం పక్కదారి పడుతోంది. రూపాయి కిలో బియ్యం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి కోట్లాది నిధులను ఖర్చు చేస్తోంది. జిల్లాలో రేషన్ దుకాణాల్లో

బయోమెట్రిక్ విధానంతో పాటు స్టాక్ పాయింట్ల వద్ద సీసీ కెమెరాలను, ఆధార్ అనుసంధానం విధానాన్ని అమలు చేస్తే 30 శాతం వరకు రేషన్ సరుకులు ఆదా అయ్యే అవకాశముంటుందని సంబంధిత అధికారులు చెబుతున్నారు. బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయడంతో రేషన్‌కార్డులు గల లబ్ధిదారులకు ఎవరో ఒక్కరు వచ్చి వేలుముద్రలువేసి సరుకులను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. గడువులోపు ఎంతమంది వినియోగదారులు దుకాణాలకు వచ్చి సరుకులను తీసుకొని వెళ్లారో రికార్డవుతుంది.

రుణమాఫీ అందని వారు ఫిర్యాదు చేయొచ్చు

హైదరాబాద్,నేటిధాత్రి:
గతంలో రుణమాఫీ సరిగా జరగలేదన్న భావన రైతుల్లో
ఉందని తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఓఆర్ఆర్‌ను రూ.7 వేల కోట్లకు అమ్మి రుణమాఫీ చేయాలని గత ప్రభుత్వం ఆలోచించిందని విమర్శించారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పాలకులు సరైన పద్ధతిలో రుణమాఫీ చేయకపోయినప్పటికీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మాత్రం విమర్శిస్తున్నారని మండిపడ్డారు. రైతుల ద్వారా రాజకీయ లబ్ది పొందలేరని వ్యాఖ్యానించారు. వరంగల్ డిక్లరేషన్‌లో ప్రకటించిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తోంది. ఎన్ని కష్టాలున్నా ఈ అంశంలో ముందుకెళ్తున్నాం. ప్రతిపక్ష నేతలు అనవసర ఆరోపణలు చేస్తున్నారు. గత ఐదేళ్లలో రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేస్తున్నాం. మూడు విడతల్లో ఈ పక్రియ కొనసాగుతోంది. పాస్‌బుక్ లేకపోయినా.. తెల్లకార్డు ద్వారా రుణమాఫీ చేస్తున్నాం. రుణాలు మాఫీ కాకపోయినా రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. సాంకేతిక కారణాల వల్ల 30 వేల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదు. పొరపాట్లు సరిచేసి అర్హులందర్నీ రుణ విముక్తుల్ని చేస్తాం. ఆగస్టు 15న రూ.2 లక్షల వరకు రుణమాఫీ కార్యక్రమాన్ని వైరాలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారు. రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ కొనసాగుతోందని తుమ్మల వెల్లడించారు. రుణమాఫీ రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు. ఆగస్టు 14న లక్షన్నర నుంచి 2 లక్షల వరకు ఉన్న రుణాలు మాఫీ చేస్తామని చెప్పారు. 2 లక్షల రుణమాఫీకి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇంత వరకు ఏ రాష్ట్రం పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయలేదన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని మండిపడ్డారు. రుణమాఫీ కానీ రైతులు అధికారులకు ఫిర్యాదు చేయొచ్చని చెప్పారు. రుణమాఫీ కానీ రైతులు వివరాలు ఇవ్వాలని సూచించారు. రుణమాఫీలో టెక్నికల్ ఇష్యూ ఉంటే క్లియర్ చేస్తామని చెప్పారు.కేంద్రప్రభుత్వం కూడా రైతుల్నిపట్టించు కోలేదన్నారు తుమ్మల. రైతు చట్టాలతో కేంద్రం ఇబ్బంది పెట్టిందన్నారు. కేంద్ర బ్జడెట్ లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందన్నారు. రైతుల పేరు మీద బీఆర్ఎస్ పొలిటికల్ డ్రామాలు ఆడుతోందని విమర్శించారు తుమ్మల. రుణమాఫీపై కూడా కొందరు రాజకీయం చేస్తున్నారని అన్నారు. అన్ని వ్యవస్థలను బీఆర్ఎస్ సర్వనాశనం చేసిందన్నారు. 2022లో ఎన్నికల ముందు భూములు అమ్మి రుణమాపీ చేశారని చెప్పారు. గత సర్కార్ రుణమాఫీ పేరుతో రైతుల్ని ముంచిందన్నారు తుమ్మల. రైతు బీమా స్కీంను కంటిన్యూ చేస్తామని చెప్పారు. బీఆర్ఎస్ పనికి మాలిన రాజకీయాలు బంద్ చేసుకోవాలని సూచించారు తుమ్మల.

ఇదెక్కడి ఇందిరమ్మ రాజ్యం..?

హైదరాబాద్,నేటిధాత్రి:
షాద్‌నగర్‌లో దళిత మహిళతో పోలీసులు వ్యవహరించిన తీరుపై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మండిపడ్డారు. దళిత మహిళలో పోలీసులు వ్యవహరించిన తీరు అత్యంత నీచమైందని ధ్వజమెత్తారు. నేరం ఒప్పుకోవాలంటూ మహిళ అని చూడకుండా థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తారా? ఇదెక్కడి ఇందిరమ్మ రాజ్యం..? అంటూ ప్రశ్నించారు. క్రమశిక్షణ నేర్పించే పోలీసులు క్రమశిక్షణ తప్పుతుంటే రేవంత్‌రెడ్డి సర్కారు చోద్యం చూస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో దళిత మహిళపై ఇంత చూపా ? అంటూ నిలదీశారు. దళితులు మనుషులు కాదా..? అని ప్రశ్నించారు. సమాజం తలదించుకునే సంఘటన ఇదని.. ఈ కాంగ్రెస్ పాలనలో రక్షించాల్సిన పోలీసులతోనే రక్షణ లేని పరిస్థితి ఎదురైందని